సూర్య
17వ వసంతంలోకి...
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

# సూర్య

నేటి దినపత్రిక
www.suryaa.com

ఆదివారం | 10 మార్చి 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 136
| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, మాఘ మాసం బహుళ అమావాస్య మ.3.34, పూర్వాభాద్ర రా.3.48 వరకు వర్జ్యం మ.11.26 నుంచి 12.55 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు, దుర్ముహూర్తం సా.4.31 నుంచి 5.19 వరకు

## మళ్లీ వచ్చేది
# ఎన్డీఏ ప్రభుత్వమే

- దేశ ప్రజలు, అభివృద్ధి కోసం పనిచేస్తాం
- ఈటానగర్‌లో పర్యటించిన ప్రధాని మోడీ
- ఏనుగుపై ప్రధాని మోడీ సఫారీ
- అసోంలోని కజిరంగా నేషనల్ పార్క్‌ను సందర్శించిన ప్రధాని
- ఏనుగుపై సఫారీ చేస్తూ పార్క్ విశిష్టతలు తెలుసుకున్న మోడీ
- రూ.18,000 కోట్ల విలువైన పలు ప్రాజెక్టుల ప్రారంభం, శంకుస్థాపనల కోసం అసోంలో 2 రోజుల పర్యటన


6లో

ప్రధాని నరేంద్రమోదీ నేడు అరుణాచల్ ప్రదేశ్ ఈటానగర్ లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. అతిపొడవైన సేలా టన్నెల్ ను ప్రారంభించి జాతికి అంకితమిచ్చారు. సేలా పాస్ మీదుగా తవాంగ్ కు సేలా టన్నెల్ కనెక్ట్ చేస్తుంది. రూ.825 కోట్ల వ్యయంతో ఈ టన్నెల్ ను నిర్మించారు. 2019లో ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు.


# పొత్తు పొడిచింది

- ఎన్డీఏలోకి టీడీపీని ఆహ్వానించిన హోమ్ మంత్రి అమిత్ షా
- రాష్ట్ర, దేశ ప్రయోజనాల కోసం కలిసి పని చేయాలని నిర్ణయం
- 50 నిమిషాల పాటు జరిపిన సమావేశంలో సీట్ల సర్దుబాటుపై స్పష్టత
- పోటీ చేసే సీట్లపై కుదిరిన ఒప్పందం!!





నేషనల్ డెమొక్రటిక్ అలయెన్స్ లోకి టీడీపీ చేరిక ప్రకటన ఏ క్షణమైనా రానుంది. భారతీయ జనతా పార్టీతో తెలుగుదేశం పార్టీ , జనసేన పార్టీ సీట్ల లెక్క తేలింది. బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో చంద్రబాబు నాయుడు , పవన్ కల్యాణ్ శనివారం నాడు చర్చలు జరిపారు. 50 నిమిషాల పాటు జరిపిన సమావేశంలో సీట్ల సర్దుబాటుపై స్పష్టత వచ్చినట్టు విశ్వసనీయ సమాచారం.


6లో

## భారత ప్రజలారా క్షమించండి


7లో

- భారత హెలికాప్టర్, సిబ్బందిపై పూర్తి నియంత్రణ మాదే
- భారత్‌తో వివాదం తమపై ఎంతో ప్రభావం చూపింది
- మరీ ముఖ్యంగా పర్యాటక రంగాన్ని దెబ్బతీసింది
- దౌత్య వివాదంపై మాజీ అధ్యక్షుడు మహమ్మద్ నషీద్

## కేంద్ర ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయల్ రాజీనామా


7లో

- రాజీనామాను ఆమోదించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- మరో మూడేళ్లు ఉండగానే... సార్వత్రిక ఎన్నికలకు ముందు రాజీనామా
- గోయల్ 1985 బ్యాచ్ ఐఏఎస్ అధికారి


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## సోనియా గాంధీ
# కల నెరవేరదు

**ఆమె ఏకైక లక్ష్యం రాహుల్‌ని ప్రధాని చేయాలనే**

- అదే దారిలో తేజస్విని సిఎం చేయాలని లాలూ ప్రయత్నం
- పేదల భూములు ఆక్రమించిన నేతల భరతం పడతాం
- ఇందుకోసం త్వరలోనే ప్రభుత్వ కమిటీని ఏర్పాటు చేస్తాం
- బీజేపీ ఓసీసీ మోర్చా పబ్లిక్ మీటింగ్‌లో అమిత్‌షా


2లో

## చంద్రబాబు, పవన్ నిర్ణయాన్ని
# స్వాగతిస్తున్నా

- ఢిల్లీలో బీజేపీ నాయకత్వంతో చంద్రబాబు, పవన్ చర్చలు
- ఎన్డీయే కూటమిలో టీడీపీ, జనసేన చేరికకు మార్గం సుగమం
- మూడు పార్టీలు కలిసి మోడీ నాయకత్వంలో ముందుకెళతాయన్న నడ్డా

ఎన్డీఏలో చేరాలన్న తెదేపా, జనసేన పార్టీల నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఎక్స్(ట్విటర్) వేదికగా వెల్లడించారు. తెదేపా అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు.


7లో

## 15న విశాఖలో కాంగ్రెస్
# బహిరంగ సభ

- హాజరుకానున్న తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి
- పాల్గొననున్న జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే
- రైల్వే గ్రౌండ్‌లో భారీ ఏర్పాట్లు చేస్తున్న నేతలు
- కేడర్‌ను ఎన్నికలకు సన్నద్ధం చేసేందుకు సన్నాహాలు

రాష్ట్రంలో ఎన్నికల సమయం దగ్గరపడుతున్న కొద్దీ ప్రధాన పార్టీ తమ కార్యాకలాపాలను విస్తృతం చేస్తున్నాయి. ఇప్పటికే అధికార వైసీపీ సిద్ధం పేరుతో సభలు నిర్వహిస్తుండగా, ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం పార్టీ కూడా సభలు, సమావేశాలతో దూకుడు పెంచింది.


2లో

## అంతా ఇంతే!




బీఎస్‌పీకి ప్రచారం చేస్తున్నట్టు అనుకుంటున్నారు సార్

## నేడు ఉమ్మడి అనంతపురం జిల్లాలో
# లోకేశ్ 'శంఖారావం'

- రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో నారా లోకేశ్ శంఖారావం
- యువగళం పాదయాత్రలో కవర్ చేయని ప్రాంతాల్లో శంఖారావం యాత్ర
- పార్టీ శ్రేణులతో సమావేశాలు, ముఖాముఖి కార్యక్రమాలు
- రాష్ట్ర చరిత్రలో ఈ పొత్తు మేలి మలుపు అన్న నారా లోకేశ్


2లో

## కబ్జాదారులకు అండగా ఉండటం
# దురదృష్టకరం

- ప్రస్తుతం భూముల ఆక్రమణలు పెరిగిపోయాయి
- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఆందోళన

కాకినాడ: ప్రస్తుతం భూముల ఆక్రమణలు, కబ్జాలు పెరిగిపోయాయని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. కబ్జాదారులకు నేతలు అండగా ఉండటం దురదృష్టకరమన్నారు. కాకినాడలో నిర్వహించిన అఖిల భారత తెలుగు సాహితీ సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఉపరాష్ట్రపతిగా పదవీ విరమణ చేశా.. పెదవి విరమణ చేయలేదు. తెలుగు భాష, సాహిత్యం వ్యాప్తి చేసేందుకు కృషి చేస్తా. భాష భావ వ్యక్తీకరణకు దోహదం చేస్తుంది. ప్రస్తుత ప్రభుత్వాలు భాషను ప్రోత్సహించట్లేదు. సినిమాలు దోహదం చేస్తాయి. రాజకీయాల్లో కుతంత్రాలు ఎదుర్కోవాలంటే పంచతంత్రాలు నేర్చుకోవాలి అని ఆయన అన్నారు.



# ఈసారి ఎన్నికలు క్యాస్ట్ వార్ కాదు... క్లాస్ వార్ : విజయసాయిరెడ్డి




ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఏపీ రాజకీయ నేతలు మాటలకు పదును పెడుతున్నారు. ఏపీలో ఈసారి జరగబోయే ఎన్నికలు కులాల మధ్య పోరు కాదని, వర్గాల మధ్య పోరు అని వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి అన్నారు. రాష్ట్రంలో అధికారం అంతా ఒక్కచోటే కేంద్రీకృతమై ఉండాలని కోరుకుంటున్న సంపన్నులకు, అభివృద్ధి వికేంద్రీకరణ కోరుకుంటున్న సీఎం జగన్ వంటి వారికి మధ్య జరిగే యుద్ధం ఈ ఎన్నికలు అని అభివర్ణించారు. అధికారం కోసం అర్రులు చాస్తున్న పెత్తందార్లకు... రాష్ట్ర సమగ్రాభివృద్దే లక్ష్యంగా, పేదలు వారి కలలను సాకారం చేసుకునేంతవరకు వారి చేయి విడువరాదని భావించే సీఎం జగన్ కు మధ్య జరుగుతున్న యుద్ధం అని విజయసాయిరెడ్డి వివరించారు. విజయసాయి ఈసారి నెల్లూరు పార్లమెంటు స్థానం నుంచి ఎన్నికల్లో పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. నెల్లూరు లోక్ సభ స్థానం పరిధిలో నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్, ఉదయగిరి, కోవూరు, ఆత్మకూరు, కావలి, కందుకూరు నియోజకవర్గాలు ఉన్నాయి.

ఆయా నియోజకవర్గాల సిట్టింగ్ ఎమ్మెల్యేలను కలుస్తూ విజయసాయి ఎన్నికల సన్నాహాలు ముమ్మరం చేశారు. అయితే, నెల్లూరు బరిలో విజయసాయిరెడ్డి 3 లక్షల ఓట్ల తేడాతో ఓడిపోవడం ఖాయమని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వంటి టీడీపీ నేతలు అంటున్నారు.

# మళ్లీ వచ్చేది ఎన్డీఏ ప్రభుత్వమే

## ● దేశ ప్రజలు, అభివృద్ధి కోసం పనిచేస్తాం ● ఈటానగర్‌లో పర్యటించిన ప్రధాని మోడీ



ఈటానగర్ : ప్రధాని నరేంద్రమోదీ నేడు అరుణాచల్ ప్రదేశ్ ఈటానగర్ లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. అతిపొడవైన సేలా టన్నెల్ ను ప్రారంభించి జాతికి అంకితమిచ్చారు. సేలా పాస్ మీదుగా తవాంగ్ కు సేలా టన్నెల్ కనెక్ట్ చేస్తుంది. రూ.825 కోట్ల వ్యయంతో ఈ టన్నెల్ ను నిర్మించారు. 2019లో ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు.

అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. దేశ ప్రజలే తన కుటుంబ సభ్యులని తెలిపారు. ఎన్నికల్లో విజయం కోసం కాదు.. దేశ ప్రజల కోసం, దేశ అభివృద్ధి కోసం పనిచేస్తానని పేర్కొన్నారు ప్రధాని మోదీ. యూపీఏ పాలనలో అభివృద్ధి కుంటుపడిందన్న ఆయన.. మరోసారి వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలకు వాళ్ల కుటుంబ రాజకీయ భవిష్యత్తే ముఖ్యమని, ప్రజల గురించి ఆలోచించరని విమర్శించారు. తాను మాత్రం వికసిత్ భారత్ కోసమే పనిచేస్తున్నానని తెలిపారు.

కాగా.. ఉదయం అస్సాంలో పర్యటించిన ప్రధాని మోదీ కజిరంగా నేషనల్ పార్క్ లో సఫారీ రైడ్ ను ఎంజాయ్ చేశారు. టైగర్ రిజర్వ్ ను పరిశీలించారు. పార్క్ లోపల ఏనుగుపై సవారీ చేశారు. అక్కడ పర్యటనలో భాగంగా 18 వేల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించారు. ప్రధాని మోదీకి సాహసాలు చేయడం అంటే ఎంతో ఇష్టం. ఈ విషయం మనం ఆయన చేసే పనులు బట్టి తెలుసుకోవచ్చు. ఈ మధ్య కాలంలో మోదీ చేసిన పనులు చూస్తుంటే ఇదే అనిపిస్తుంది. ఆ తర్వాత మోదీ సముద్రంలో మునిగిన ద్వారకను సందర్శించి అక్కడ పూజలు చేయడం.. ఇలా రకరకాల సాహసాలు చేస్తూ దేశ ప్రజలను అబ్బురపరుస్తారు. అయితే తాజాగా ప్రధాని మోదీ అస్సాంలో పర్యటిస్తున్నారు. ఈ సంధర్భంగా యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తింపు పొందిన కజిరంగ జాతీయ పార్క్ లో జంగిల్ సఫారీ రైడ్ ను ఎంజాయ్ చేశారు. 1957 తర్వాత ఈ పార్క్ ను సందర్శించిన తొలి ప్రధాని ఈయనే కావడం విశేషం.





రెండు రోజుల పర్యటన నిమిత్తం శుక్రవారం సాయంత్రం మోదీ అస్సాంలోని తేజ్ పుర్ ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. మార్చి 8 సాయంత్రం జాతీయ పార్క్ లో ప్రధాని బస చేశారు. ఈ తెల్లవారుజామున అభయారణ్యంలోని సంట్రల్ కొహోరా రేంజ్ ను సందర్శించారు. ఆ తర్వాత జీపులో కొంతసేపు, ఏనుగుపై స్వారీ చేస్తూ కజిరంగా నేషనల్ పార్క్ ను సందర్శించారు. ఆ అరణ్యంలోని ప్రకృతి అందాలను, జంతువులను చిత్రాలను కెమరాలో బంధించారు.

మోదీ వెంట పార్క్ డైరక్టర్ సొనాలి ముఖేష్, అటవీశాఖ సీనియర్ అధికారులు ఉన్నారు. సఫారీ అనంతరం మోదీ ఏనుగులకు చెరుకు గడలను తినిపించారు. ఈ సంధర్భంగా మహిళా ఫారెస్ట్ గార్డ్ లతో ప్రధాని ముచ్చటించారు. కజిరంగా నేషనల్ పార్క్ ను సందర్శించి , అక్కడ ప్రకృతి దృశ్యాలను, అసమానమైన అందాలను, తప్పకుండా చూడాలని నేను మీ అందరిని కోరుతున్నాను. అని ప్రధాని మోదీ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

పర్యటనలో భాగంగా అస్సాంలోని జోర్ హట్ లో కమాండర్ లచిత్ బర్ఫూకాన్ విగ్రహాన్ని ప్రధాని ఆవిష్కరించనున్నారు. ఇక 18 కోట్ల కంటే ఎక్కువ విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు మోదీ అస్సాంలో ప్రారంభోత్సవం చేయనున్నారు. శౌర్యానికి ప్రతీకగా ఈ విగ్రహాన్ని ఏర్పాటుచేశారు.

మధ్యాహ్నం నుంచి జోర్హాట్ లో వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపనలు చేసారు. హోలోంగా పథర్ లో 84 అడుగుల ఎత్తయిన అహోంయోధుడు లచిత్ బోర్ఫుకాన్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. ఆ తర్వాత మెలెంట్ మెటెలి పోతార్ లో జరిగే బహిరంగ సభలో ప్రసంగించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద నిర్మించిన 5 లక్షల 50 వేలకు పైగా ఇళ్లకు గృహప్రవేశ వేడుకను నిర్వహించారు..రూ.55,600 కోట్ల అభివృద్ధి ప్రాజెక్టుల ఆవిష్కరణ తరువాత ఆయన ఇటానగర్‌లో మాట్లాడుతూ.. ఇవాళ ప్రారంభించిన ప్రాజెక్టులతో ఈశాన్య భారతం వాణిజ్యం, పర్యాటక రంగాల్లో దూసుకుపోనుంది. దక్షిణ, తూర్పు ఆసియాలతో ఈ ప్రాంతానికి సంబంధాలు బలపడనున్నాయి. కాంగ్రెస్ నేతలు ఇక్కడ పర్యటించి మేం చేసిన అభివృద్ధి చూడాలి. నేను హామీ ఇచ్చాక అమలు చేయడానికి ఎంత దూరం వెళ్తానో ప్రజలకు తెలుసు. ఓ వైపు దేశాభివృద్ధి కోసం రేయింబవళ్లు కష్టపడుతుంటే విపక్ష ఇండియా కూటమి నేతలు నాపై ఎదురుదాడి చేస్తున్నారు అని మోదీ అన్నారు.

నేడు ఆదివారం ప్రధాని ఉత్తరప్రదేశ్ లో పర్యటిస్తారు. అజాంగఢ్ లో పలు ప్రాజెక్టులను ప్రారంభించి.. జాతికి అంకితం చేస్తారు. 11న ఢిల్లీలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. ద్వారకా ఎక్స్ ప్రెస్ వే లోని హరియాణా సెక్షన్ ను ప్రారంభిస్తారు. 11న సాయంత్రం డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ ఆర్గనైజేషన్ కార్యక్రమంలో పాల్గొంటారు. మార్చి 12న గుజరాత్ లోని సబర్మతి, రాజస్థాన్ లోని పోఖ్రాన్ లలో పలు కార్యక్రమాల్లో ప్రధాని పాల్గొంటారు. మార్చి 13న గుజరాత్, అసోంలో 3 ముఖ్యమైన సెమీకండక్టర్ల ప్రాజెక్టులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శంకుస్థాపన చేస్తారు.

# పొత్తు పొడిచింది




## ● ఎన్డీఏలోకి టీడీపీని ఆహ్వానించిన హోమ్ మంత్రి అమిత్ షా ● రాష్ట్ర, దేశ ప్రయోజనాల కోసం కలిసి పని చేయాలని నిర్ణయం ● 50 నిమిషాల పాటు జరిపిన సమావేశంలో సీట్ల సర్దుబాటుపై స్పష్టత ● పోటీ చేసే సీట్లపై కుదిరిన ఒప్పందం!!

ఢిల్లీ: నేషనల్ డెమొక్రటిక్ అలయెన్స్ లోకి టీడీపీ చేరిక ప్రకటన ఏ క్షణమైనా రానుంది. భారతీయ జనతా పార్టీతో తెలుగుదేశం పార్టీ , జనసేన పార్టీ సీట్ల లెక్క తేలింది. బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో చంద్రబాబు నాయుడు , పవన్ కల్యాణ్ శనివారం నాడు చర్చలు జరిపారు. 50 నిమిషాల పాటు జరిపిన సమావేశంలో సీట్ల సర్దుబాటుపై స్పష్టత వచ్చినట్టు విశ్వసనీయ సమాచారం. రాష్ట్ర, దేశ ప్రయోజనాల కోసం కలిసి పని చేయాలని ముగ్గురు నేతలు నిర్ణయం తీసుకున్నారు. నేషనల్ డెమోక్రటిడ్ అలయెన్స్ (ఎన్డీఏ) కూటమిలో చేరాలని చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్‌ను అమిత్ షా ఆహ్వానించారు. అందుకు ఇద్దరు నేతలు అంగీకరించారని తెలుస్తోంది. ఈ నెల 14వ తేదిన జ్రిగే ఎన్డీఎ స్మావేశానికి చంద్ర్బాబును హాజ్రుకావాల్సిందిగా అమిత్ షో కోరారు ఈ భేటీకి తెలుగుదేశం పార్టీ హాజరయ్యే అవకాశం ఉంది. రెండు విడతలుగా ఢిల్లీలో జరిగిన చర్చల్లో ఈ అంశంపై స్పష్టత వచ్చింది. టీడీపీ పదిహేడు పార్లమెంట్ స్థానాల్లో , బీజేపీ ఆరు స్థానాల్లో, జనసేన రెండు లోక్ సభ స్థానాల్లో పోటీ చేయనున్నారు. జనసేన రెండు స్థానాలు కాకినాడ, మచిలీపట్నంగా ఖరారయ్యాయి.

రాజంపేట, ఏలూరు, అనకాపల్లి, రాజమండ్ర, అరకు, హిందూపురం నియోజకవర్గాల్లో భారతీయ జనతా పార్టీ పోటీ చేయనుంది. మిగిలిన నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ తరవున అభ్యర్థులు బరిలో ఉంటారు. ఇక అసెంబ్లీ స్థానాల్లోనూ లెక్క కుదిరింది. బీజేపీ, జనసేనకు కలిసి 30 నియోజ కవర్గాలు కేటాయించారు. ఇందులో ఇరవై నాలుగు జనసేన, ఆరు బీజేపీ స్థానాల్లో పోటీ చేస్తుంది. ఆ ఆరు నియోజకవర్గాలు ఏమి టేమిటి అన్నదానిపై రాష్ట్ర స్థాయిలో చర్చించి ఖరారు చేసుకు ంటారు. తనకు రాష్ట్రాభివృద్ధి తప్ప మరేమీ ముఖ్యం కాదని, అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా అభివృద్ధి చేయడం, నదుల అనుసంధానానికి వీలుగా పోలవరం వంటి బృహత్తర ప్రాజెక్టులను పూర్తి చేయడం, కేంద్రం సహకారంతో రాష్ట్రాన్ని పారిశ్రామికంగా, సాంకేతికంగా అభివృద్ధి చేయడం తనకు ప్రధానమని చంద్రబాబు బీజేపీ నేతలకు చెప్పినట్లు తెలుస్తోంది. ప్రధాని నరేంద్రమోదీ ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల సందర్భంగా కనీసం మూడు, నాలుగు సార్లు పర్యటించాలనుకున్నారని... ఈ సందర్భంగా రాష్ట్రాభివృద్దికి అవసరమైన హామీలు ఇస్తారని కూడా బీజేపీ నేతలు హామీ ఇచ్చారు. .







### తేలిన సీట్ల లెక్క..?

ఆంధ్రప్రదేశ్‌లో 175 అసెంబ్లీ, 25 లోక్ సభ స్థానాలు ఉన్నాయి. లోక్ సభ ఎన్నికలపై బీజేపీ () దృష్టిసారించింది. ఎక్కువ సీట్లు అడగడంతో చర్చలు సుదీర్ఘంగా కొనసాగాయి. బీజేపీ, జనసేనకు 30 సీట్లు ఇచ్చేందుకు తెలుగుదేశం పార్టీ అంగీకరించినట్టు వార్తలు వస్తున్నాయి. 145 అసెంబ్లీ నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేయనుంది. 25 లోక్ సభ స్థానాల్లో 8 సీట్లను బీజేపీ, జనసేనలకు ఇచ్చేందుకు టీడీపీ ప్రాథమికంగా అంగీకరించింది. 8 సీట్లలో బీజేపీ ఆరు చోట్ల బరిలోకి దిగే అవకాశం ఉంది. అసెంబ్లీ గురించి బీజేపీ అంతగా పట్టించుకోవడం లేదు. లోక్ సభ సీట్లపై మాత్రం దృష్టిసారించింది. ఎంపీ టికెట్లు ఎక్కువ కావాలని అమిత్ షా కోరారని వార్తలు వచ్చాయి.

# 15న విశాఖలో కాంగ్రెస్ బహిరంగ సభ

## ● హాజరుకానున్న తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి ● పాల్గొననున్న జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ● రైల్వే గ్రౌండ్‌లో భారీ ఏర్పాట్లు చేస్తున్న నేతలు ● కేడర్‌ను ఎన్నికలకు సన్నద్ధం చేసేందుకు సన్నాహాలు ● ప్రత్యేక హెూదా.. స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ అంశాలపైనే హామీలకు చాన్స్

విశాఖపట్నం... రాష్ట్రంలో ఎన్నికల సమయం దగ్గరపడుతున్న కొద్ది ప్రధాన పార్టీ తమ కార్యాకలాపాలను విస్తృతం చేస్తున్నాయి. ఇప్పటికే అధికార వైసీపీ సిద్ధం పేరుతో సభలు నిర్వహిస్తుండగా, ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం పార్టీ కూడా సభలు, సమావేశాలతో దూకుడు పెంచింది. ఈ క్రమంలోనే మూడో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగేందుకు యత్నిస్తున్న కాంగ్రెస్ పార్టీ కూడా జోరు పెంచింది. ఇప్పటికే పీసీసీ అధ్యక్షురాలు షర్మిల అనేక ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహిస్తూ కేడర్‌ను ఎన్నికలకు సన్నద్ధం చేస్తున్నారు. ఈ క్రమంలోనే మరో భారీ సభ నిర్వహణకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతోంది. విశాఖ వేదికగా రైల్వే గ్రౌండ్‌లో ఈ నెల 15న సభను కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తోంది. ఈ సభకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితోపాటు పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, పీసీసీ అధ్యక్షురాలు షర్మిలతోపాటు ముఖ్యమైన నేతలు హాజరుకానున్నారు.





విశాఖ రైల్వే గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న సభను ప్రధానంగా విభజన సందర్భంగా పేర్కొన్న హామీల ప్రాతిపదికగా నిర్వహించబోతున్నారు. ప్రత్యేక హోదాతోపాటు రైల్వే జోన్‌ను అంశాన్ని కేంద్రంగా చేసుకుని ఈ సభ నిర్వహణకు కాంగ్రెస్ సిద్ధమవుతోంది. అదే సమయంలో తెలుగు ప్రజల పోరాట ఫలితంగా ఏర్పాటైన స్టీల్‌ప్లాంట్‌ను కేంద్రం ప్రైవేటీకరించేందుకు సిద్ధమవుతోంది. దీన్ని వ్యతిరేకిస్తూ 1100రోజులకుపైగా కార్మికులు, ఉద్యోగ సంఘాలు నిరసనలు తెలియజేస్తున్నాయి. ఈ నేపథ్యంలో స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను నిరసిస్తూ ఇక్కడ కాంగ్రెస్ పార్టీ గళం విప్పే అవకాశముందని చెబుతున్నారు. ప్రధానంగా సభకు హాజరయ్యే ముఖ్య నేతల ప్రసంగాలు స్టీల్‌ప్లాంట్ అంశంపైనే ఉంటాయని చెబుతున్నారు. సభకు కూడా సేవ్ విశాఖ.. సేవ్ స్టీల్‌ప్లాంట్ పేరును ఖరారు చేసినట్టు చెబుతున్నారు. ఇందుకు సంబంధించి పార్టీ శ్రేణులు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు.

రైల్వే మైదానంలో జరగనున్న సభకు సుమారు 50 వేల మంది ప్రజలను సమీకరించాలని కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేష్‌రెడ్డి ఉమ్మడి ఉత్తరాంధ్ర పార్టీకి సంబంధించిన ముఖ్య నేతలతో సమావేశాన్ని నిర్వహించారు. ప్రతి నియోజకవర్గం నుంచి కనీసం రెండు వేల మంది కార్యకర్తలను తీసుకువచ్చేలా ఏర్పాట్లు చేయాలంటూ నేతలకు సూచించారు. ఇప్పటికే మైదానంలో ఏర్పాట్లను ఆ పార్టీ నాయకులు జోరుగా సాగిస్తున్నారు. ఈ నెల 15న సాయంత్రం కాంగ్రెస్ పార్టీ సభ ఉంటుందని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే రేవంత్ రెడ్డి పర్యటనకు సంబంధించిన షెడ్యూల్‌ను ఖరారు చేసినట్టు చెబుతున్నారు. ఈ మేరకు విశాఖ జిల్లా పార్టీ నేతలతో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు మాట్లాడి ఏర్పాట్లకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకున్నట్టు చెబుతున్నారు. శనివారం మధ్యాహ్నం కూడా ఆ పార్టీ ముఖ్య నేతలు సభ జరగనున్న మైదానానికి వెళ్లి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సభతో కాంగ్రెస్ పార్టీ కేడర్‌లో ఎన్నికల ఉత్సాహం వస్తుందని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు. రానున్న రోజుల్లోనూ రేవంత్‌రెడ్డితో మరిన్ని సభలు నిర్వహించేందుకు ఆ పార్టీ నాయకులు భావిస్తున్నారు. తొలిసారి సీఎం హోదాలో ఒక బహిరంగ సభలో పాల్గొనేందుకు రేవంత్‌రెడ్డి ఏపీకి వస్తున్న నేపథ్యంలో ఆయన ప్రసంగం ఎలా ఉంటుందన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఏపీ సీఎం జగన్మోహన్‌రెడ్డిపై ఆయన ఎటువంటి విమర్శలు చేస్తారన్న దానిపైనా ఉత్కంఠ నెలకొంది.



# మా మధ్య పొత్తు ఖరారు



న్యూఢిల్లీ: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం, జనసేన, భాజపా కలిసి పోటీ చేస్తాయని తెదేపా నేత కనకమేడల రవీంద్ర కుమార్ తెలిపారు. భాజపా అగ్రనేత, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాతో తెదేపా అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ శనివారం మరోసారి భేటీ అయ్యారు. అమిత్‌షా నివాసంలో సుమారు 50 నిమిషాలపాటు జరిగిన ఈ సమావేశంలో.. ఏపీ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటుపై చర్చించారు. సమావేశ వివరాలను తెదేపా నేత కనకమేడల మీడియాకు వెల్లడించారు. రాష్ట్ర, దేశ ప్రయోజనాల కోసం కలిసి పనిచేయాలని తెదేపా, భాజపా, జనసేన నిర్ణయించాయని తెలిపారు.

# సోనియా కల నెరవేరదు



పాట్నా.. కాంగ్రెస్ రాష్ట్రీయ జనతా దళ్ ( సహా విపక్ష పార్టీలపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా మరోసారి విమర్శలు గుప్పించారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడం సోనియాగాంధీ ఏకైక లక్ష్యమని, తేజస్వి యాదవ్‌ను బీహార్ ముఖ్యమంత్రిగా చేయడం లాలూ ప్రసాద్ యాదవ్ లక్ష్యమని అన్నారు. శనివారంనాడిక్కడ బీజేపీ ఓసీసీ మోర్చా పబ్లిక్ మీటింగ్‌లో అమిత్‌షా తాజా వ్యాఖ్యలు చేశారు. పేద ప్రజల భూములను ఆక్రమించిన నేతల భరతం పట్టేందుకు త్వరలోనే ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు.

### *కైలాస్ మిశ్రా విగ్రహావిష్కరణ*

దీనికి ముందు, పాట్నా సమీపంలో ఏర్పాటు చేసిన వెటరన్ లీడర్ కైలాష్ మిశ్రా మెమోరియల్‌ను అమిత్‌షా ప్రారంభించారు. జన్‌సంఘ్ సీనియర్ నేత అయిన మిశ్రా గతంలో కర్పూర్ ఠాకూర్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. బీహార్ బీజేపీ తొలి అధ్యక్షుడిగా కూడా ఉన్నారు. రాజస్థాన్, గుజరాత్ గవర్నర్‌గా సేవలందించారు. మిశ్రా పేరుతో ఏర్పాటు చేసిన పార్కు, ఆయన విగ్రహాన్ని అమిత్‌షా ఆవిష్కరించారు. అగ్నికల్చరల్ అప్లికేషన్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఏటీఏఆర్ఐ) డొనేట్ చేసిన 2 ఎకరాల స్థలంలో పార్కును అభివృద్ధి చేశారు. ఈ కార్యక్రమంలో అమిత్‌షాతో పాటు గవర్నర్ రాజేంద్ర వి ఆర్లేకర్, ఉపముఖ్యమంత్రులు సమ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా, కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్, పలువురు బీజేపీ నేతలు పాల్గొన్నారు


# జగన్ నిద్రలేని రాత్రులు గడుపుతున్నాడు



ఏపీ ముఖ్యమంత్రి జగన్ పై టీడీపీ నేత అచ్చెన్నాయుడు విమర్శలు గుప్పించారు. బాబాయ్ వివేకా బాత్రూమ్ మర్డర్ కేసు వీడుతుందనే భయంతోనే దస్తగిరి కుటుంబంపై జగన్ రౌడీలు దాడులు చేస్తున్నారని, బెదిరింపులకు దిగుతున్నారని చెప్పారు. వివేకా హత్య కేసులో అప్రూవర్ గా మారిన దస్తగిరి తండ్రి షేక్ హాజీవలిపై వైసీపీ రౌడీల దాడి దుర్మార్గమని అన్నారు. ఓవైపు చెల్లెలు సునీత, మరోవైపు దస్తగిరి వాస్తవాలను బహిర్గతం చేస్తారనే భయంతో జగన్ నిద్రలేని రాతలను గడువుతున్నారని చెప్పారు. జగన్ అకృత్యాలకు, అరాచకాలకు పులివెందులలో కాలం చెల్లిందని అన్నారు. దాడులు, దౌర్జన్యాలతో ప్రజల అభిప్రాయాలను జగన్ మార్చలేరని చెప్పారు.

పులివెందులను వైఎస్ కుటుంబం శతాబ్దాలుగా శాసించిందని... ఇప్పుడు వివేకా హత్య కేసులో జగన్ ముసుగు తొలగిపోవడంతో... ఆయనపై ప్రజలే తిరుగుబాటుకు రెడీ అయ్యారని అచ్చెన్న అన్నారు. వివేకాను హత్య చేయడానికి గొడ్డలి అందించిన చేయి ఎవరిదో రెండు రోజుల క్రితం దస్తగిరి బయటపెట్టారని తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో జగన్ ఫ్యాక్షనిజం, నియంతృత్వ పోకడలు చెల్లవని చెప్పారు. దస్తగరి తండ్రి హాజీవలిపై దాడి చేయడంతో పులివెందులలో జగన్ ఓటమి ఖరారయిందని అన్నారు. ఆయనపై దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని... దస్తగిరి కుటుంబానికి కేంద్ర బలగాలతో భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

# సీఎం జగన్‌కు దేవినేని ఉమ సవాల్




వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అన్ని విధాలా నాశనం అయిందని టీడీపీ నేత దేవినేని ఉమ విమర్శించారు. వైసీపీ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమంపై తమ యువనేత లోకేశ్ తో చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. సజ్జలనో, విజయసాయినో చర్చకు పంపుతామంటే కుదరదని... జగనే చర్చకు రావాలని అన్నారు. టీడీపీ హయాంలో అభివృద్ధి, సంక్షేమం రెండు చక్రాల్లా పరుగులు పెట్టాయని దేవినేని ఉమ చెప్పారు. సీఎం జగన్ చిన్నగా ఉన్నప్పుడే అభివృద్ధిని చంద్రబాబు పరిచయం చేశారని తెలిపారు. టీడీపీ హయాంలో ఏర్పాటు చేసిన పరిశ్రమలను వెళ్లగొట్టి, రాష్ట్ర భవిష్యత్తును వైసీపీ ప్రభుత్వం నాశనం చేసిందని దుయ్యబట్టారు. చెత్తపై కూడా పన్ను వేసిన జగన్ ను ప్రజలు తరిమి కొడతారని అన్నారు.

# ఇవే నా చివరి ఎన్నికలు..

## మంత్రి పదవి కూడా వద్దు : కొడాలి నాని



వైసీపీ గుడివాడ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కొడాలి నాని చేసిన వ్యాఖ్యలు ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఇప్పుడు జరగనున్న ఎన్నికలే తనకు చివరివని... 2029 ఎన్నికల్లో తాను పోటీ చేయబోనని ఆయన సంచలన ప్రకటన చేశారు. తనకు వయసు అయిపోతోందని... ఇప్పుడు తన వయసు 52 ఏళ్లని, 2029 ఎన్నికల సమయానికి తనకు రిటైర్మెంట్ వయసు వస్తుందని ఆయన చెప్పారు. తన కూతుళ్లకు రాజకీయాలపై ఎలాంటి ఆసక్తి లేదని అన్నారు. వైసీపీ ప్రభుత్వం మరోసారి వస్తే తనకు మంత్రి పదవి అవసరం లేదని కొడాలి నాని చెప్పారు. తన నియోజకవర్గంలో రోడ్లకు పర్మినెంట్ గా స్ట్రక్చర్ వేయాలని... రోడ్లు, కాలువలు, వాల్స్ కు సీఎం జగన్ డబ్బులిస్తే చాలని అన్నారు. రూ. 500 నుంచి రూ. 600 కోట్ల వరకు ఖర్చయ్యే పనులు ఉన్నాయని చెప్పారు. ఈ పనులు పూర్తయిన తర్వాత తాను ఎన్నికల్లో పోటీ చేయబోనని... టికెట్ ఎవరికి ఇచ్చుకున్నా తనకు అనవసరమని చెప్పారు. తన తమ్ముడి కొడుకు రాజకీయాల్లోకి వస్తాడేమో అని అన్నారు.



# తెలంగాణలో ఒక సీటు సీపీఐకి ఇవ్వాలి : కూనంనేని

తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వయనాడ్ నుంచి పోటీ చేయటం సరైంది కాదని సీపీఐ రాష్ట్రకార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. వయనాడు లోకసభ స్థానం సీపీఐది అని.. రాహుల్ గాంధీ మిత్రధర్మం పాటించాలని సూచించారు. పొత్తులో భాగంగా తెలంగాణలో సీపీఐకు ఒక లోకసభ స్థానం ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మిత్రధర్మం పాటిస్తోందని భావిస్తున్నామని చెప్పుకొచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని విమర్శించారు. ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి బీఆర్ఎస్ నేతలు కుట్రలు పన్నుతున్నారన్నారు. నిపుణుల కమిటీ నివేదికను నెల రోజుల్లో ఇవ్వాలన్నారు. ఎన్నికల ముందు రాష్ట్రానికి వచ్చి హడావుడి చేయటం ప్రధాని మోదీ స్ట్రాటజీ అంటూ వ్యాఖ్యలు చేశారు. నరేంద్రమోదీ కనికరంలేని రాజకీయ నాయకుడని మండిపడ్డారు. ప్రధాని అధికారిక కార్యక్రమాలకు వస్తున్నారా? లేక రాజకీయ సభల్లో పాల్గొనేందుకు వస్తున్నారా? అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రధానిని పెద్దన్న కొనియాడితే.. మోదీ మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారన్నారు. పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా ఇస్తారా లేదా ఎన్నికల ముందే చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నీటి ఎద్దడి పరిష్కారం కోసం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. బీఎస్ఎస్‌లో మొన్నటికి, ఇవాల్టికి ఏమార్పు వచ్చిందో ప్రవీణ్ కుమార్ చెప్పాలని కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు.

# ఉపాధి రంగానికి పెద్దపీట

- అధునాతన నైపుణ్య కేంద్రాలుగా ఐటీఐలు
- కొత్తగా 9 లాంగ్ టర్మ్, 23 షార్ట్ టర్మ్ కోర్సులు
- రూ.2700 కోట్ల ఖర్చుతో వర్క్‌షాపుల నిర్మాణం
- టాటా టెక్నాలజీస్‌తో ఎంవోయూ చేసుకున్న ప్రభుత్వం
- టాటా ప్రతినిధులతో సమావేశమైన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: రాష్ట్రంలోని ఐటీఐ కాలేజీలను అధునాతన సాంకేతిక నైపుణ్య శిక్షణ కేంద్రాలుగా (స్కిల్లింగ్ సెంటర్లు) తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అడుగు ముందుకేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 65 ప్రభుత్వ ఐటీఐ కాలేజీల్లో స్కిల్లింగ్ సెంటర్ల ఏర్పాటుకు టాటా టెక్నాలజీస్ తో ఎంవోయూ కుదుర్చుకుంది. శనివారం సచివాలయంలో టాటా టెక్నాలజీస్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. సీఎంతో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్బాబు సమక్షంలో అధికారులు ఎంవోయూ పత్రాలపై సంతకాలు చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉపాధి శిక్షణ శాఖ స్పెషల్ సీఎస్ రాణి కుముదిని, టాటా టెక్నాలజీస్ ప్రెసిడెంట్ పవన్ బగేరియాతో పాటు ఇతర ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వివిధ రంగాల్లో విస్తరిస్తున్న పరిశ్రమల అవసరాలకు, ఇప్పుడున్న కోర్సులకు మధ్య భారీ అంతరముందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

ఈ అంతరాన్ని తగ్గించి యువతకు ఉపాధి అవకాశాలను అందించే కోర్సులు అందుబాటులోకి తీసుకువచ్చే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.2700 కోట్ల ఖర్చుతో ఐటీఐలలో ఈ ప్రాజెక్టును అమలు చేస్తోంది. అవసరమైన వర్క్‌షాప్ ల నిర్మాణంతో పాటు యంత్రపరికరాల సామగ్రితో పాటు శిక్షణను అందించే ట్యూటర్ల నియామకాన్ని టాటా టెక్నాలజీస్ చేపడుతుంది. ప్రాజెక్టులో భాగంగా ఐటీఐలలో కొత్తగా 9 లాంగ్ టర్మ్, 23 షార్ట్ టర్మ్ కోర్సులు ప్రవేశపెడుతారు. అన్ని రంగాల్లో యువత ఉపాధి అవకాశాలందించే నైపుణ్య అభివృద్ధి కోర్సులను ఎంపిక చేశారు. ప్రతి ఏడాది వీటితో 9000 మందికి అడ్మిషన్లు కల్పిస్తారు. దాదాపు లక్ష మందికి షార్ట్ టర్మ్ కోర్సుల ద్వారా శిక్షణను అందిస్తారు. ఈ విద్యా సంవత్సరం (2024-25) నుంచే ఈ ప్రాజెక్టు అమలుకు సన్నాహాలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అక్టోబర్ నుంచి మొదలయ్యే అకడమిక్ సెషన్ కు వరా ప్లను అందుబాటులో ఉంచాలని, సరిపడేంత మంది ట్యూటర్లను నియమించాలని ముఖ్యమంత్రి టాటా టెక్నాలజీ ప్రతినిధులకు సూచించారు. కేవలం శిక్షణనివ్వటమే కాకుండా యువతకు ఉపాధి కల్పించేందుకు క్యాంపస్ ప్లేస్ మెంట్లపై దృష్టి పెట్టాలని, అందుకు సహకరించాలని కోరారు. ప్రత్యేక ప్లేస్ మెంట్ సెల్ ఏర్పాటుకు సహకరించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు హైదరాబాద్ ను స్కిల్ డెవెలప్మెంట్ హబ్ గా తయారు చేసేందుకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని చెప్పారు. డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్థులకు తగిన నైపుణ్యాలను అందించేందుకు త్వరలోనే రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ నెలకొల్పేందుకు ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. అన్ని అవకాశాలను వినియోగించుకొని యువత అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటాలనే ఆకాంక్షను వ్యక్తపరిచారు.



# ఎమ్మెల్సీ అభ్యర్థికి బీఫామ్ అందజేత

- గెలిచి రావాలంటూ ఆశీర్వదించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్
- కృతజ్ఞతలు తెలిపిన నవీన్ కుమార్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ శనివారం బి ఫారం అందజేశారు. ఎన్నికలో విజయం సాధించి రావాలని ఆశీర్వదించారు. తనను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేసినందుకు నవీన్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోవడం అభినందనీయం

**శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను ఆదుకోవడం అభినందనీయమని రాష్ట్ర శాసనసభ వ్యవహారాలు ఐటి శాఖ మంత్రి తుదిల శ్రీధర్ బాబు అన్నారు. కూకట్ పల్లి వివేకానంద సేవ సమితి చైర్మన్ సి హెచ్ హన్మంతరావు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో, తెలంగాణలో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను ఆదుకోవడానికి వారికీ ఆర్థిక సహాయం అందించడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శనివారం కూకట్ పల్ల వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో సిహెచ్ హనుమంతరావు నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఐ టీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిల్లా శ్రీధర్ బాబు, శాంతా బయోటెక్నిక్స్ చైర్మన్ కె వి వరప్రసాద రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ రైతు లేనిదే రాజ్యం లేదని, ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలను ఆదుకోవడానికి వివేకానంద సేవ సమితి ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ సంస్థను నెలకొల్పిన కూకట్ పల్లి మున్సిపల్ చైర్మన్ సిహెచ్ హనుమంతరావు తన రాజకీయ జీవితంలో ఎలాంటి అవినీతికి పాల్పడకుండా రాజకీయాలకు దూరంగా ఉన్నప్పటికీ సమాజానికి అన్నం పెట్టే రైతన్న కుటుంబాలు నాది కూడా ముందుకు రావడం ఇతర రాజకీయ నేతలకు ఆదర్శనీయమన్నారు. కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ రైతు కుటుంబాలను ఆదుకోవడానికి ముందుకు వచ్చిన వివేకానంద సేవ సమితి చెర్మన్ హన్మంతరావు ను అభినందిస్తూ ఇలాంటి కార్యక్రమం మున్ముందు రాకూడదని, ఎందుకంటే రైతులు ఇకముందు ఆత్మహత్యలు చేసుకోకూడదు అని, వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలలో నాలుగు గ్యారంటీలు అమలు చేయడం జరిగిందని చెప్పారు. మరియు వచ్చే పార్లమెంట్ ఎలక్షన్స్ లో ప్రజలందరూ సహకరించాలని కోరారు. మరింత ప్రజలకు సేవ చేయాలనే సదుద్దేశంతో అనేక సంక్షేమ పథకం తీసుకొస్తామని ఈ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకురాలు సత్యవాణి, కిసాన్ మోర్చా నాయకులు సుగుణాకర్ రావు, బిజెపి నాయకులు అద్వానీ సూర్యారావు, సిహెచ్ అనిల్, సిహెచ్ రాజేశ్వరరావు, సృజన ప్రభ, వెంకట్ రెడ్డి, వెంకట్ రావు తదితరులు పాల్గొన్నారు.



# రైతుబంధుపై మెట్టు దిగిన సర్కారు

- ప్రభుత్వం కీలక నిర్ణయం
- గుట్టలు, కొండలు, రోడ్లు, వెంచర్ వేసిన భూములకు రైతుబంధు నో
- పాత వివరాల ప్రకారమే యాసంగి రైతుబంధు
- రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసినట్టుగా కాకుండా, రైతుబంధు కు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుంది. కొన్ని పరిమితులు విధించడం జరిగింది. భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతు బంధుకు సంబంధించి అనేక విమర్శలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం రైతుబంధుకు సంబంధించి ఆచితూచి అడుగులు వేశారు. ఎట్టకేలకు తుది నిర్ణయం తీసుకున్నారు.

ఈ పరిణామాల నేపథ్యంలో రైతు బంధుపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శనివారం కీలక ప్రకటన చేశారు. గత ప్రభుత్వం ఇచ్చినట్లు గుట్టలు, కొండలు, రోడ్లు, వెంచర్ వేసిన భూములకు రైతు బంధు ఇవ్వకూడదని నిర్ణయించినట్టు ప్రటించారు. యాసంగి రైతు బంధు గతంలో ఉన్న వివరాల ప్రకారమే ఇస్తున్నామని తెలిపారు. అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధు సాయం నాలుగు నెలలలోపు కంటే తక్కువ సమయంలో ఎప్పుడూ ఇవ్వలేదని చెప్పారు. ఒక్కోసారి రైతు బంధు ఐదు నెలల పాటు పంపిణీ చేశారని గుర్తు చేశారు. రైతు బంధు రాని వారికి నెలఖారులోగా డబ్బులు జమ చేస్తామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. త్వరలోనే రైతు భరోసా తీసుకొచ్చి అర్హులకు మాత్రమే లబ్ధి చేరుకురేలా చేస్తామన్నారు. అలాగా తెలంగాణలోని ప్రతి మహిళను మహాలక్ష్మిగా చూసుకుంటామన్నారు. మార్చి 12న మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తామని ప్రకటించారు. మహిళలు చిన్న వ్యాపారాలు, పరిశ్రమలు పెట్టుకోవడానికి ప్రభుత్వం తరఫున మహిళ సంఘాలకు అండగా ఉంటామని చెప్పారు. స్వయం సహాయక బృందాలను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని భట్టి ఆరోపించారు. ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు ఇస్తే బీఆర్ఎస్ నేతలు విరమర్శస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగులకు ఎప్పుడు ఒకటో తేదీన జీతాలు ఇవ్వలేదన్నారు. మార్చి 11న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తీసుకొస్తామన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3 వేల 500 ఇళ్లను శాంక్షన్ చేస్తామని చెప్పారు. కాగా రైతు బంధు సంబంధించి చెల్లింపులు కొనసాగుతోన్నాయి. అయితే గత కొన్నేళ్లుగా రైతు బంధు నిధులు అనర్హులకు అందాయి. దీంతో ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టం వాటిల్లింది. ముఖ్యంగా సినీ, రాజకీయ, వ్యాపారవేత్తలకు కూడా రైతు బంధు ఇచ్చారు. కానీ కౌలుకు తీసుకుని కష్టపడే రైతులకు మాత్రం రైతు బంధు ఇవ్వలేదు.

# కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ కార్పొరేటర్లు!


**రంగంలోకి దిగిన హరీష్‌రావు**



తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: పెద్ద ఎత్తున నేతలు బీఆర్ఎస్‌ను వీడటం ఆ పార్టీలో తీవ్ర కలవరాన్ని రేవుతోంది. ఇప్పటికే పలువురు నేతలు కాంగ్రెస్‌లోకి జంప్ అవగా.. తాజాగా ఆరుగురు బీఆర్ఎస్ జీడబ్ల్యూఎంసీ కార్పొరేటర్లు పార్టీకి గుడ్‌బై చెప్పే యోచనలో ఉన్నట్లు ప్రచారం జోరుగా వినిపిస్తోంది. ఈ ఆరుగురు కార్పొరేటర్లు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లోకి వెళ్తున్నారనే వార్త హల్‌చల్ చేస్తోంది. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును ఈ ఆరుగురు కార్పొరేటర్లు కలిసినట్లు తెలుస్తోంది. విషయం తెలిసిన అధిష్టానం చర్యలకు దిగింది. కార్పొరేటర్లు కాంగ్రెస్‌కు వెళ్లకుండా మాజీ మంత్రి హరీష్‌రావు రంగంలోకి దిగారు. కార్పొరేటర్లకు ఫోన్ చేసి మాట్లాడి బుజ్జగించినట్లు తెలుస్తోంది. భవిష్యత్తు మనదే, కలిసి పనిచేద్దామని మాజీ మంత్రి కోరినట్లు తెలుస్తోంది. అయితే హరీష్‌రావు బుజ్జగించినప్పటికీ ఒకరిద్దరు మినహా మిగిలిన బీఆర్ఎస్ కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమైనట్లు సమాచారం.

# కవితకు కాంగ్రెస్‌ను ప్రశ్నించే హక్కు లేదు

**మాజీ మంత్రి పుష్పలీల**



తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: 10 సంవత్సరాలు ప్రజల గురించి పట్టించుకోని కవిత .. స్త్రీ సమానత్వం గురించి మాట్లాడే నైతిక అర్హత మాజీ మంత్రి పుష్ప లీల అన్నారు. శనివారం గాంధీ భవన్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. రేవంత్ నీ ప్రశించటానికి ఉద్యమం చేస్తున్నట్టు లిక్కర్ రాణి ఫీల్ అవుతుంది. కవిత దిక్కుమాలిన సలహాలు తీసుకొనే కర్మ కాంగ్రెస్ కి పట్టలేదు. ట్రైబల్, అసైన్మెంట్ చటం లో స్త్రీ కి గౌరవం ఇచ్చింది ఇందిరా గాంధీ. కేసిఆర్ లాంటి ద్రోహి బిడ్డవి నువ్వు .. కేటీఆర్ నీ మించిపొయ్యావ్ అని విమర్శించారు. కొంగ దొంగ జపం లాగా .. మహాశివ రాత్రి రోజు నీ అబద్ధాల ధర్నా ఉంది. జీవో నో3 పై కోర్టు లో వేసాను అంటాడు కేసిఆర్. సోనియా గాంధీ బిక్ష వల్ల మీకు ఫ్యామిలీ కి రాజకీయ జీవితం వచ్చింది. బీజేపీ ఒక్కటే అనటానికి .. రైతులకి లేని అవకాశం ధర్నా చేయటానికి కవితకి ఒక్క రోజులో ఎలా దొరికింది అని ప్రశ్నించారు.

# ప్రగతి పథంలో రాష్ట్రం

- అన్ని రంగాలలో అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
- ఈ ప్రాంత ప్రజలు నన్ను ఆదరించారు
- వారి రుణం తీర్చుకోలేనిది
- బైరామల్ గూడ ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి తమ ప్రభుత్వం కటుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఎప్పుడు ఎల్బీ నగర్ కు వచ్చినా గుండె వేగం పెరుగుతుందని అన్నారు. తనకు అండగా ఉండే వారంతా ఈ ప్రాంతంలో ఉన్నారన్నారు. మీ అభిమానం ఎప్పటికీ మరిచిపోలేనిదని, దేశానికే ఆదర్శంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. బైరామల్ గూడ ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నగరాన్ని అభివృద్ధి చేస్తాం అన్నారు. ఉప్పల్, నాగోల్, ఎల్బీ నగర్, హయత్ నగర్, ఓవైసీ హాస్పిటల్, చాంద్రాయణగుట్ట, మైలార్ దేవర్ పల్లి మీదుగా మెట్రో రైలు నిర్మించాల్సిన బాధ్యత మాపై ఉందన్నారు. మురికి కూపంగా మారిన మూసీ పరివాహక ప్రాంతాన్ని రూ.40 నుంచి 50 వేల కోట్లతో అభివృద్ధి చేయబోతున్నాం. లండన్ థేమ్స్ నదీపరివాహక ప్రాంతంలా మూసీ నదీ పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం. వైబ్రాంట్ తెలంగాణ 2050లో భాగంగా త్వరలోనే 55 కి.మీ మేర మూసీ పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న నగరాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నాం.

354 కి.మీ ల రీజనల్ రింగ్ రోడ్డు పరిధిలోపల సబర్బన్ హైదరాబాద్ కింద రేడియల్ రోడ్లు నిర్మించి అభివృద్ధి చేస్తాం. అందరి సలహాలు, సూచనలతో వైబ్రాంట్ తెలంగాణ 2050 మెగా మాస్టర్ ప్లాన్ తీసుకురాబోతున్నాం. హైదరాబాద్ లో మెట్రో విస్తరణ అడ్డుకోవాలని చూసేవారిని ఈ వేదికగా హెచ్చరిస్తున్నా. హైదరాబాద్ నగర అభివృద్ధికి మీరు అడ్డు పడొద్దు. హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకోవాలని చూసే వారికి నగర బహిష్కరణ శిక్ష విధించాలి అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. స్థానిక సమస్యలపై ప్రజలు తమ దృష్టికి తేవాలని కోరారు. ఎల్బీనగర్ అసెంబ్లీ నియోజకవర్గం తనకు ఎంతో కీలకమైనదని కూడా ఆయన చెప్పారు.

# పిల్లి తీర్థయాత్రలకు వెళ్లినట్లుగా ఉంది

- బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లు కవిత ఉంటే బాగుండేదని వ్యాఖ్య
- కేసీఆర్ కేబినెట్‌లో గతంలో మహిళలు లేరు
- కాంగ్రెస్ కేబినెట్‌లో మంత్రులకు ప్రాధాన్యత ఉందని వెల్లడి
- గతంలో తనకు ఇల్లే లేదన్న కవితకు ఇప్పుడు దుబాయ్‌లో ఇల్లు ఎలా ఉంది



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జీవో నెంబర్ 3 గురించి మాట్లాడుతుంటే వెయ్యి ఎలుకల్ని తిన్న పిల్లి తీర్థయాత్రలకు పోయినట్లుగా అనిపించిందని పాలకుర్తి ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకురాలు యశస్విని రెడ్డి ఎద్దేవా చేశారు. జీవో నెంబర్ 3 గురించి ఆమె మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లు కూడా కవిత ఇలాగే మాట్లాడి ఉంటే బాగుండేదన్నారు. కానీ కవితకు ఇన్నాళ్లు గుర్తుకు రాకుండా కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అన్నీ గుర్తుకు వస్తున్నట్లుగా ఉందన్నారు. బీఆర్ఎస్ హయాంలో ప్రారంభంలో కనీసం మహిళా మంత్రులు కూడా లేరని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో మహిళలకు కేబినెట్లో ప్రాధాన్యత దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తూ వస్తోందన్నారు.

# మోడీది అవినీతి రహిత ప్రభుత్వం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి భారత ప్రధాని నరేంద్ర మోడీ అవినీతిరహత పాలన కొనసాగిస్తున్నారని ఈటల రాజేందర్ అన్నారు. షామీర్ పేట నివాసంలో మల్కాజిగిరి నియోజకవర్గం సోషల్ మీడియా భాద్యులతో బిజెపి ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ మల్కాజ్ గిరి బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రధాని మోదీ స్కామ్ లేకుండా పాలిస్తున్నారు అని కేసీఆర్ నే గొప్పగా కీర్తించారు. ఆయనే సమాజమే చీదరించునేలా మాట్లాడారన్నారు. ఈ సీఎం రేవంత్ మోదీ పెద్దన్న అని మాట్లాడారు. కాంగ్రెస్ కేంద్రంలో మళ్ళీ అధికారంలోకి రాదనీ, యుపిఎ సర్కార్ అతుకల బొంత సంసారం ఉండే. ఇండియా కూటమి కూడా విచ్చుకుపోయిందనీ, మోదీ ముందు ఎవరు నిలబడలేరు. ఆయనపనితీరే దీనికి కారణం అని అన్నారు. బీజేపీకి ఓటు వేస్తే రెండింతల అభివృద్ధి చేసి రుణం తీర్చుకింట అని మోదీ ప్రామిస్ చేసారు. మోదీకి 140 కోట్ల ప్రజలే కుటుంబం అని,కరోనా కష్టకాలంలో ప్రజలను కాపాడిన వారు మోదీ అని స్పష్టం చేశారు. భారత ఆత్మగౌరవం ప్రపంచదేశాల్లో నిలబెట్టిన వారు నరేంద్ర మోడీ ది అన్నారు. డబ్బుకు ధర్మానికి మధ్య యుద్ధం జరగబోతుంది. ధర్మాన్ని నిలబెట్టి పనిచేసే భాగ్యం కలిపించాలని కోరుతున్నట్లు తెలిపారు.

# అభ్యర్థుల ఎంపికపై చర్చ...

**కిషన్ రెడ్డికి అధిష్ఠానం నుంచి పిలుపు**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డికి అధిష్ఠానం నుంచి పిలుపు వచ్చింది. లోక్ సభ ఎన్నికలకు షెడ్యూల్ కొన్ని రోజుల్లో రానుంది. ఈ క్రమంలో అన్ని పార్టీలు అభ్యర్థులపై కసరత్తు చేస్తున్నాయి. బీజేపీ ఇప్పటికే 195 లోక్ సభ అభ్యర్థులతో తొలి జాబితాను విడుదల చేసింది. ఇందులో తెలంగాణ నుంచి 9 మంది అభ్యర్థులను ప్రకటించింది. 17 లోక్ సభ స్థానాలకు గాను మరో ఎనిమిది చోట్ల అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో అభ్యర్థుల ఎంపికపై చర్చించేందుకు అధిష్ఠానం కిషన్ రెడ్డిని ఢిల్లీకి రావాలని పిలిచింది. దీంతో ఈ రోజు ఆయన ఢిల్లీకి బయలుదేరనున్నారు. ఇదే సమయంలో పార్టీలో చేరికలపై కూడా చర్చించనున్నారు. రేపు బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశం కానుంది.

సూర్య
విజయవాడ
ఆదివారం
10 మార్చి 2024



# సంపాదకీయం

editpage@suryaa.com

ప్రపంచ వ్యాప్తంగా పుగాకు ఉత్పత్తుల్కైన బీడీలు, సిగరెట్లు చుట్టల ధూమపానం వల్ల సంభవిస్తున్న మరణాల సంఖ్య ప్రమాద స్థాయికి చేరుకుంది. ఒకప్పుడు సాంప్రదాయ బద్ధంగా మెలిగిన సమాజంలో ఎక్కడో తప్ప యువత వీటి జోలికి వెళ్ళేది కాదు. కానీ నేడు టీనేజీ నుండే సిగరెట్లు, బీడిలు, గంజాయి లాంటి దుర్వ్యసనాలకు బానిసలవుతున్నారు. సిగరెట్లలో వేల సంఖ్యలో హానికరమ్కైన రసాయన క్రిములు ఉంటాయి. ముఖ్యంగా కాన్సర్ కారకమ్కైన రసాయనాలు ఎక్కువగా ఉంటాయి. చుట్టలు, బీడిలు, సిగరెట్లు వినియోగంతో క్యాన్సర్, గుండె జబ్బులు, కాకుండా నాన్-కమ్యూనికెబుల్ (ఎన్సిడిలు) లాంటి దీర్ఘకాలిక వ్యాధులకు గురి అవుతారు. ఒకప్పుడు దేశవ్యాప్తంగా 30 శాతంలో ఉన్న ఈ వాడకం నేటి తరంలో యాభ్కై శాతానికి విస్తరించింది. టీనేజి యువత పెరుగుదలకు తోడ్పడే జున్యువులను ఈ ధూమపానం నాశనం చేస్తుంది. యువతను నిర్వీర్యం చేస్తుంది. మెదడు యొక్క చురుకుదనాన్ని పోగొడుతుంది. యువతలో కొంత మంది స్త్రీలకు కూడా ఈ ధూమపానం అలవాటు ఉంది. వీటివల్ల గుండె, గొంతుక, మూత్రపిండాలు, లివర్, పొత్తికడుపు, గర్భాశయము, మలద్వారము, బ్లడ్ క్యాన్సర్లకు, క్షయవ్యాధికి గుర్కై మరణానికి చేరువవుతున్నారు. స్త్రీలకు పీరియడ్స్ సరిగా రాకపోవడం, గర్భవతులకు రక్త స్రావమ్కై పిండం ఎదుగుదల లేక అబార్షన్లకు దారితీయడం జరుగవచ్చు.

## ఆరోగ్యాన్ని అంపశయ్యకు చేరుస్తున్న ధూమపానం

సిగరెట్లలో, బీడి ఆకుల్లో అందంగా కూర్చబడుతున్న వేస్టు పుగాకు పొడివల్ల జీర్ణ వ్యవస్థలు సమూలంగా నాశనమవుతున్నాయి. గ్రామీణ ప్రాంతాలో పనిచేసుకునేవారు చాలామంది చుట్ట కాల్చడమే కాకుండా అదే చుట్టను నిప్పువ్కైపు తిప్పి నోట్లో పెట్టుకుని ఆనందిస్తారు. తమలపాకుతో పుగాకు ఉండచుట్టి గంటలతరబడి నోట్లో ఉంచి రోడ్డుమీద ఉమ్ముతుంటారు. రోడ్డుమీద ఉమ్ములు, టీస్టాల్స్ వద్ద, స్కూల్స్, దేవాలయాలవద్ద, పిల్లలు, పెద్దవాళ్ళ వద్ద ధూమపానం చేయడంతో వారితోపాటు అలవాటులేని వారుకూడా పాసివ్ స్మోకింగ్‌తో ఇన్‌పెక్షన్ల బారిన పడుతున్నారు.. అందమ్కైన ఆకర్షణీయమ్కైన డిజ్కైన్లతో సిగరెట్ ప్యాకెట్లపైన క్యాన్సర్ హెచ్చరికలు చేస్తున్నా , పుగాకు ఉత్పత్తుల విభాగాలలో పనిచేస్తున్న అనేక మంది కార్మికులు జీవనోపాధి కోల్పోతారనే కారణాలు చెబుతున్న ప్రభుత్వాలు వాటి ఆదాయం కోసం కూడా పుగాకు ఉత్పత్తుల నియంత్రణపై దృష్టి పెట్టడంలేదు. ప్రకటనలకే ప్రజల్లో మార్పువస్తే రకరకాల వ్కైరస్‌లు సమాజంలో ఇంతగా ఉద్భవించి మరణాలు సంభవించేవి కావు. ప్రభుత్వాలు చిత్తశుద్ధితో ఈ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించి, ఉత్పత్తిదారులకు మరో మార్గం చూపించి వీటిని పూర్తి నిషేధం దిశగా అడుగులు వేయవచ్చు. కరోనా వ్కైరస్ ప్రబలిన సమయంలో కూడా రోడ్లపైన విచ్చల విడిగా చేసిన ధూమపానం వల్ల అది వ్యాప్తిచెంది అమాయకుల్కైన అనేకమంది రోగాలకు గురయ్యారు. వీటి నిషేధానికి ప్రభుత్వాలు ఎప్పటికీ పూనుకోవనే ధ్కైర్యంతో ఉత్పత్తిదారుల ప్రతి సంవత్సరం కొత్త కొత్త ఉత్పత్తులను ఆకర్షణీయమ్కైన ప్యాకెట్లలో తయారు చేస్తూ వ్యసనపరులను ప్రసార మాధ్యమాల ద్వారా ఆకట్టుకుంటూ, వినియోగదారులను చేజారిపోకుండా చూసుకుంటూ ధనార్జనలో పోటీపడుతున్నారు. ఈ కారణంగా నియంత్రణ లేని ఈ వ్యవస్థలను నమ్ముకోకుండా ఎవరికి వారే స్వీయ నియంత్రణ పాటించి, "పట్టు పట్టి ఒక దమ్ములాగితే స్వర్గానికి ఇది తొలిమెట్టు" అని పాత సినిమా పాటలో చేసిన సున్నితమ్కైన హెచ్చరికను గుర్తుచేసుకుని ఆరోగ్యంపై పూర్తి అవగాహన కలిగి, ధూమపానం వల్ల తన ఆరోగ్యంతోపాటు ఇతరులకు హాని కలగకూడదనే భావనకు వస్తే ఈ కాలుష్య కారకాలకు కొంత కళ్ళెం పడి ఆరోగ్యకరమ్కైన సమాజాన్ని ఆశించవచ్చు!

# వీడ్కోలు వేళ విజన్ అంటూ విన్యాసాలు!

నీరుకొండ ప్రసాద్
9849625610

- రూ 1.05 లక్షల కోట్లు ఖర్చుపెట్టి విశాఖ అభివృద్ధికి నిర్ణయాలు
- 90 శాతం పాత ప్రాజెక్టులనే కొత్తవిగా ప్రకటించిన వైనం
- అత్యధికం కేంద్ర ప్రభుత్వానికి చెందినవి కావటం గమనార్హం
- ఎన్నికల వేళ ప్రజలను మరోమారు మాయ చేసేందుకు వ్యూహాలు
- విశాఖ ఉక్కు ప్రవేటీకరణ సమస్యను పక్కదారి పట్టించే తెలివి తేటలు

మరో 50 రోజుల్లో ప్రజలు జగన్ కి వీడ్కోలు పలకబోతున్న వేళ్ళ విజన్ విశాఖపేరుతొ సియం జగన్ మోహన్ రెడ్డి 28 పేజీల డాక్యుమెంట్‌ను ఆవిష్కరించి విశాఖలో విన్యాసం చేశారు. విశాఖకు ఏదో చేశామని, చేస్తామని ఎన్నికల ముందు చెప్పుకోవడానికే విజన్ విశాఖ సదస్సు ఏర్పాటు చేసి ఉత్తరాంధ్ర ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేశారు.జగన్ ఒక జగత్ కిలాడి. తన విజన్ ద్వారా రాబోయే పదేళ్ళలో హైదరాబాద్, బెంగుళూరు, చెన్నైలకు ధీటుగా విశాఖ అభివృద్ధి చెందుతుందని, రాష్ట్రానికే విశాఖ గ్రోత్ ఇంజన్‌గా మారుతుందని, రాష్ట్రం ఆర్థికంగా సమగ్రాభివృద్ధి జరగాలంటే విశాఖ పరిపాలనా రాజధాని కావాల్సిన అవసరం ఎంతో ఉందని,వచ్చే ఎన్నికల్లో గెలిచి విశాఖలోనే ప్రమాణ స్వీకారం చేస్తానని ప్రకటించారు. రూ 1.05 లక్షల కోట్లు ఖర్చుపెట్టి విశాఖను అభివృద్ధి చేస్తామని జగన్ ఘనంగా ప్రకటించినా అందులో 90 శాతం పాత ప్రాజెక్టులే. అందులోనూ అత్యధికం కేంద్ర ప్రభుత్వానికి చెందినవి అవి. విశాఖపట్నం-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ పనులు గత దశాబ్దకాలంగా జరుగుతున్నాయి. వాటిని కూడా సీఎం తన విజన్‌లో వేసుకొన్నారు. జాతీయ రహదారి, విమాన, సముద్ర తీర ప్రాంత కనెక్టివిటీ అభివృద్ధికి 61 శాతం పెట్టుబడులు కల్పించబడతాయని, బీచ్ కారిడార్‌కు రూ. 6287 కోట్లు, విశాఖ మెట్రో రైలు రూ,14309 కోట్లు, భోగాపురం ఎయిర్‌పోర్టుకు రూ.4724 కోట్లు పెట్టుబడులు రానున్నాయని వెల్లడించారు.ఫార్మా, పెట్రో,కెమికెల్ 30 పరిశ్రమలు, మధ్యతరహా పరిశ్రమల నుండి రూ.33 వేల కోట్లు పెట్టుబడులు వస్తాయని నమ్మబలికారు. ప్రధాని ఇటీవల ప్రకటించిన ఎన్‌టిపిసి హైడ్రోజన్ పార్క్‌తో రూ.20,225 కోట్లు వస్తాయని, బీచ్ పొడవునా స్టార్ హొటళ్లు, రిసార్టులు, కాటేజ్‌లు, ఫుడ్‌కోర్టులు, పార్క్‌లు, కన్వెన్షన్ సెంటర్లు, ఇండోర్ స్టేడియమ్‌లు,ఇలా సుమారు రూ.3500 కోట్ల పెట్టుబడులు వస్తాయని ప్రకటించారు. విశాఖ రాజధాని అయితే మౌలిక వసతులు అన్నీ ఉన్నాయంటూ గతంలో చెప్పిన విషయాలనే మరోసారి వల్లే వేశారు. ఒక పక్కన రాష్ట్ర వ్యాప్తంగా జగన్ పాలనపై రగులుతున్న జనాగ్రహం మరో 40 రోజుల్లో జగన్ రెడ్డి భ్రష్ట పాలనకు తెరదించి జగన్ కు జనం వీడ్కోలు పలకబోతుంటే విజన్ విశాఖ పేరుతొ 28 పేజీల డాక్యుమెంట్‌ను ఆవిష్కరించి ఉత్తరాంధ్రాను ఉద్ధరిస్తాను అని చెప్పడం అంటే ఎన్నికల వేళ ప్రజలను మరోమారు మాయ చేసేందుకు తప్ప మరొకటి కాదు.

విశాఖ ఎగ్జిక్యూటివ్ రాజధాని అయితే ముఖ్యమంత్రి విశాఖ నుండి పరిపాలన చేస్తే విశాఖ రూపురేఖలన్నీ మారిపోతాయని ఉత్తరాంధ్రా ప్రజలను ఆకర్షించేందుకు ఆరాట పడ్డారు జగన్ . కానీ ఏడాదికి రూ.25 వేల కోట్ల టర్నోవర్ కలిగిన విశాఖ స్టీల్‌ప్లాంట్ గురించి కనీసం నోరు మెదపలేదు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రభుత్వ రంగంలో కొనసాగితేనే విశాఖ అన్ని రకాలుగా అభివృద్ధి అవుతుందనే వాస్తవాన్ని ఉద్దేశ్య పూర్వకంగానే దాచిపెట్టారు. అందుకే విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను అమ్మకం నుండి కాపాడుకుంటామని విజన్ విశాఖ డాక్యుమెంట్ లో ప్రకటించలేదు .విశాఖ ఉక్కు కర్మాగారం ప్రవేటీకరణ సమస్యను పక్కదారి పట్టించేందుకు విశాఖను



రాజధానిగా ప్రకటించి ఉత్తరాంధ్ర ప్రజలను మభ్యపెట్టే కుట్రకు పూనుకొన్నారు. అంతే కాకుండా విజన్ విశాఖ ద్వారా విశాఖ దోపిడీని మరింత తీవ్ర రూపం దాల్చే ప్రమాదం వుంది. ప్రజల ఆస్తులు, సహజ వనరులు, భూములు, ప్రభుత్వ రంగ సంస్థలను, ప్రజల సదుపాయాలు దోపిడీకి గురిఅవుతాయి.సముద్రం తీరం మెుత్తం కార్పొరేట్ల గుప్పెట్లోకి వెళ్తుంది. సంపద మరింత కేంద్రీకృతమవుతుంది.విజన్ విశాఖ సదస్సు లో సీఎం జగన్ రెడ్డి మళ్ళీ మూడు రాజధానుల అస్త్రాన్ని సంధించారు.అమరావతికి వ్యతిరేకం కాదంటూనే దానిపై విషం కక్కారు. అమరావతి శాసన రాజధానిగా కొనసాగుతోందని,కర్నూలును న్యాయ రాజధాని గా అభివృద్ధి చేస్తామని ,అమరావతిలో మౌలిక సదుపాయాల కల్పనకు లక్ష కోట్లు కావాలని,విశాఖ నగరాన్ని అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేస్తున్నామని.పరిపాలనా రాజధానికి కావాల్సిన అన్ని హంగులు విశాఖకు ఉన్నాయని జగన్ ఉత్తరాంధ్ర ప్రజల సానుభూతి పొందే ప్రయత్నం చేశారు. ఎన్నికలు వస్తున్నాయని మూడు రాజధానుల అంశాన్ని బ్రమ్మాస్త్రంగా జగన్ రెడ్డి మరోసారి ప్రయోగించారు.ఎన్నికల తర్వాత విశాఖ లో ఉంటానని,విశాఖలో ప్రమాణ స్వీకారం చేస్తానని మరో జగన్నాటకానికి తెర తీశారు .ప్రపంచాన్ని ఆకర్షించే ఐకానిక్ సచివాలయం కన్వెన్షన్ సెంటర్,స్టేడియం నిర్మిస్తానని ఉత్తరాంధ్ర ప్రజలను ఉత్తిత్తి మాటలతో మభ్యపెట్టారు. అయిదేళ్లుగా విశాఖలో జరిగింది భూములు,సహజ వనరుల దోపిడీ తప్పితే జగన్ చేసింది సున్నా.ప్రశాంతతకు నిలయమైన విశాఖను అరాచకాలకు అడ్డాగా మార్చారు. గత ప్రభుత్వం తెచ్చిన పేరున్న ఐటీ కంపెనీలను తరిమేశారు.అయిదేళ్ల లో చేసింది ఏమిటో చెప్పలేక విశాఖ అభివృద్ధికి పదేళ్ల ప్రణాళిక సిద్ధం చేశామంటూ ఊదర గొడుతున్నారు.ప్రజలు నమ్మి మరో సారి అవకాశం ఇచ్చారో విశాఖను ఊడ్చేయ్యడం ఖాయమని అర్థం చేసుకోవాలి.


ఉత్తరాంధ్రను ఉద్ధరించడానికే విశాఖను కార్యనిర్వాహక రాజధానిగా ప్రకటించామని ఊదర గొడుతున్న జగన్ రుషికొండనే కాదు విశాఖను కూడా విధ్వంసం చేసి ఉత్తరాంధ్రా అభివృద్ధి గురించి మాట్లాడుతుంటే గురివిందలు కూడా సిగ్గుపడుతున్నాయి. విజన్ విశాఖ పేరుతొ ఉత్తరాంధ్ర ప్రజలను మభ్య పెట్టేందుకు కొత్త నాటకానికి తెర తీసి ఉత్తరాంధ్ర జనాన్ని వెర్రి వాళ్ళను చేద్దామనుకొంటున్నారు. ఇప్పటికే ఉత్తరాంధ్రను సగం దోపిడి చేశారు.అయిదేళ్ల జగన్ పాలనలో ఉత్తరాంధ్ర మరింత వెనుకబాటులోకే నెట్టబడింది. పాలనలో విఫల మై ఎన్నికలు వస్తున్నాయని ప్రాంతాల మధ్య విషం పోసి ప్రజల్లో ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టే పనిలో పడ్డారు. .ఉత్తరాధ్ర వెనుకబాటుకు ప్రధాన కారణం నిరక్షరాస్యతతో పాటు, గ్రామీణ పేదరికం, ఉపాధి లేమి. వ్యవసాయం లాభసాటిగా మారేలా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, ఉపాధి కల్పించే పారిశ్రామికీకరణ అభివృద్ధికి జగన్ ప్రభుత్వం అయిదేళ్లుగా చేసింది ఏమిటి? ఉత్తరాంధ్రకు జీవనాడిగా నిలిచే ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రకటనలకే పరిమితమైంది. ఉత్తరాంధ్ర లోనే అతి పెద్ద నదిగా ఉన్న వంశధారపై రెండవ దశ నిర్మాణం, మహేంద్ర తనయపై ఆఫ్ షోర్ ప్రాజెక్టు ప్రభుత్వ ప్రాధాన్యతల లిస్టులో ఉన్నా పని మాత్రం ఆ దిశ గా ఒక్క అడుగు పడలేదు. వాస్తవంగా ఈ రెండవ దశ నిర్మాణానికి కేంద్ర ట్రిబ్యునల్ గ్రీన్ సిగల్ ఇచ్చేసింది. అయినా జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదు. ఉత్తరాంధ్రలో పారిశ్రామికీకరణ ఏమీ జరగక పోగా ఉన్న పరిశ్రమలే మూత పడ్డాయి. ఆర్భాటంగా విశాఖపట్నంలో సదస్సులు నిర్వహించినా, కొత్తగా వచ్చిన పరిశ్రమలు ఏమి లేవు. విద్య, వైద్యం, ఉపాధి వంటి అన్ని రంగాలలోనూ మరింత వెనుకబాటులోకే నెట్టబడింది. నాడు-నేడుతో విద్యాభివృద్ధి అంటూ గొప్పలు చెబుతున్నా, జగన్ అసంబద్ధ అనాలోచిత వెర్రి ప్రయోగాలతో అనేక పాఠశాలలు మూతబడ్డాయి. పాఠశాలల మూసివేతతో విద్యార్థులకు పాఠశాలలు దూరమై, వారు చదువు నుండి డ్రాపవుట్ అయ్యారు.దీనివల్ల నిరక్షరాస్యత మరింత పెరిగింది. అక్షరాస్యత పెంచడానికి ఏజెన్సీ ప్రాంతంలో మరిన్ని పాఠశాలలను ఏర్పాటు చేయవలసింది పోయి ఉన్నవాటినే మూసివేసి విద్యావ్యవస్థతో ఫుట్ బాల్ ఆడుకున్నారు. ఇక వైద్య రంగం పరిస్థితి అంతే విషమంగా ఉంది. మొత్తం ఉత్తరాంధ్రలోని ఒక్క ప్రభుత్వ ఆసుపత్రిలోనూ పూర్తి స్థాయి సిబ్బంది లేరు. ఇక ఏజెన్సీ ప్రాంతాల్లోని పాడేరు, అరకు ఆసుపత్రులలో సిబ్బంది తో సహా కనీస సదుపాయాలు కూడా లేవు. శ్రీకాకుళం రిమ్స్, విజయనగరం జనరల్ హాస్పిటల్, టెక్కలి జిల్లా ఆసుపత్రులతో సహా ఏ ఒక్క వైద్య సంస్థలోనూ, ఆస్పత్రులలోనూ కనీసమైన సిబ్బంది కూడా లేరు.ఎవరు ఏమన్నా విజన్ అనే పదం వినగానే గుర్తుకు వచ్చేది మాజీ సియం చంద్రబాబు కాగా,విధ్వంసం అనే పదం వినగానే గుర్తుకు వచ్చేది ప్రస్తుత సియం జగన్ రెడ్డి అని ప్రజలే అంటున్నారు. అమరావతి పై కాలకూట విషయాన్ని విరజిమ్ముతున్న జగన్మోసకారి మాయోపాయాలను ముక్తకంఠంతో ఖండించాలి.

# ఎన్నికలలో పోటీకి డబ్బు, కులమే అర్హతలు!

మన్నవ సుబ్బారావు
99497 77727

- ఎన్నికల సమీపించే కొద్దీ మారుతున్న రాజకీయ సమీకరణాలు
- గాలి ఎటు వీస్తోందనిపిస్తే అటు దూకుతున్న నాయకులు
- నాయకుల పార్టీలు ఫిరాయింపులను కళ్లప్పగించి చూస్తున్న ప్రజలు
- ఫిరాయింపులను ప్రోత్సహించడంలో ముందు వరుసలో ఉన్న జాతీయ పార్టీలు
- పోటీచేయాలనుకునే సామాన్యులక ఉత్సాహాన్ని నీరుగార్చే పరిస్థితులు

ఎన్నికల సమీపించే కొద్దీ రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. గాలి ఎటు వీస్తే అటు నాయకులు దూకుతున్నారు. రాజకీయాలు గాలివాటంగా మారిన నేపథ్యంలో సిద్ధాంతాలకు, విలువలకు స్థానం లేకుండా పోయింది. ఏదో ఒక పార్టీ తరపున టికెట్ దక్కించుకుని పోటీచేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం అవకాశవాదాన్నే అస్త్రంగా చేసుకుని అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. అన్ని పార్టీలు ఫిరాయింపులను యథేచ్ఛగా, నిస్సిగ్గుగా ప్రోత్సహిస్తూనే ఉన్నాయి. ఇందుకు ఎవరూ అతీతులు కాదు. ఎంతో కష్టపడి, మరెంతో ఇష్టంతో గెలిపించిన తమ నాయకులు పార్టీలు ఫిరాయిస్తుంటే ప్రజలు కళ్లప్పగించి చూస్తున్నారు. అధికారమే ధ్యేయంగా ఫిరాయింపులను ప్రోత్సహించడంతో రాజకీయ స్వరూప, స్వభావాలే మారిపోతున్నాయి. వీటిని ప్రోత్సహించడంలో జాతీయ పార్టీలే ముందు వరుసలో ఉన్నాయి. ఇందులో బీజేపీ బాగా ఆరితేరింది. అభ్యర్థులఅవసరాలు, బలహీనతలే ఫిరాయింపులకు మూలం. ఎన్నికల బరిలో ప్రతిభకు, సమర్థతకు స్థానం లేకుండా పోయింది. ఎన్నికల్లో పోటీచేయాలనుకునే సామాన్యులు, స్వతంత్ర అభ్యర్థుల ఉత్సాహాన్ని ప్రస్తుత పరిస్థితులు నీరుగారుస్తున్నాయి. మన రాజ్యాంగంలో రాజకీయ అసమానతలు లేవు కానీ.. కులం, డబ్బే కొలమానాలై ప్రజాస్వామ్యాన్ని వెక్కిరిస్తున్నాయి. ఎన్నికలు చాలా ఖరీదైపోయాయి. పోటీచేసే ఔత్సాహికులు ఆర్థిక అంశాల్లో వెనుకడుగు వేస్తున్నారు. తగినంత ఆర్థిక స్తోమత లేకపోతే ఏ పార్టీ తరపున కనీసం టికెట్ కూడా వచ్చే పరిస్థితి లేదు. సగటున ఒక్కో నియోజక వర్గానికి రూ.50 కోట్ల పైమాటే. రిజర్వ్ నియోజకవర్గాలకు ఇందుకు మినహాయింపేమీ లేదు. పార్లమెంట్ అభ్యర్థుల సంగతి సరేసరి. కనీసం రూ.150 కోట్లు పైమాటే. కొంతమంది అభ్యర్థులు టికెట్ తెచ్చుకునేందుకు అన్ని కోట్లు ఖర్చుపెడతాం, ఇన్ని కోట్లు ఖర్చుపెడతామంటూ పార్టీలను నమ్మించి తీరా చేతులెత్తేస్తున్నారు. దీంతో పార్టీలు కూడా అప్రమత్తమై ఏకంగా వారితో డిపాజిట్లు చేయిస్తున్నారు. వారంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాబోతోంది. దీంతో రాజకీయం వాతావరణం వేడెక్కి జెండాలు, కండువాలు మారుస్తూ గోడలు దూకేస్తున్నారు. ఫిరాయించే వారికి, చేర్చుకునేవారికి ఇద్దరికీ నీతి, నియమాలు లేకుండా పోయాయి. గతంలో ఒకరిపై ఒకరు తీవ్రమైన విమర్శలు, ప్రతివిమర్శలు, ఆరోపణలు చేసు కున్నప్పటికీ తమ పార్టీలో చేరగానే వారు పునీతులు అవుతున్నారు. వారిని పరమ పవిత్రంగా చూస్తున్నారు. పాత తరం నాయకులు ఉన్నతమైన




భావాలతో, సైద్ధాంతిక నిబద్ధతతో రాజకీయాల్లో కొనసాగారు. ఇప్పుడు ఆ పరిస్థితులు మచ్చుకైనా కనిపించడం లేదు. 1967లో హర్యానాలో స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికైన గయాలాల్.. కొన్ని గంటల్లోనే పార్టీ ఫిరాయించి కాంగ్రెస్ లో చేరారు. ఆ తర్వాత కొద్ది సేపటికే యునైటెడ్ ఫ్రంట్ కూటమిలో చేరారు. తిరిగి సాయంత్రానికి కాంగ్రెస్ లో చేరారు. 9 గంటల్లో గయాలాల్ మూడుసార్లు పార్టీ మారారు. గతంలో పార్టీ ఫిరాయించే వారిని సమాజం చులకనగా చూసేది. కానీ ఇప్పుడు అవేమీ పట్టించుకోవడం లేదు.

సంక్షేమ పథకాలు ఓటర్లు తమ హక్కుగా భావిస్తున్నారు. ఎవరు గెలిచినా సంక్షేమ పథకాలకు ఢోకా ఉండదనే ధీమాలో ఓటర్లు ఉన్నారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా పథకాల పేర్లు మారతాయే తప్ప వాటిని కొనసాగిస్తారని భావిస్తున్నారు. అన్ని రాజకీయపక్షాలు కూడా అభివృద్ధిని గాలికి వదిలేసి కేవలం ఉచిత పథకాలపైనే మొగ్గ చూపుతున్నాయి. అభివృద్ధిని, సంక్షేమాన్ని సమదృష్టితో చూసే ముఖ్యమంత్రి ఎన్నికైతే బాగుంటుందని చైతన్యవంతమైన ఓటరు ఆలోచిస్తున్నారు. అందుకు భిన్నంగా ఓటరు బలహీనతలపై మాత్రమే రాజకీయపక్షాలు దృష్టి పెడుతున్నాయి. రాష్ట్ర ప్రయోజనాలను అటు పార్టీలు, ఇటు ప్రజలు పట్టించుకోవడం ఎప్పుడో మానేశారు.

ఎన్నికల ప్రచారం, ఓటరు స్లిప్పుల పంపిణీ, పోలింగ్, కౌంటింగ్ ఏజెంట్ల వరకు రోజువారీ కూలీలతోనే నడిపిస్తున్నారు. కార్పోరేట్ ఎన్నికల సంస్కృతిలో భాగంగా ఓటర్లకు అలవాటు చేసినట్లే ఆయా పార్టీల కార్యకర్తలకు కూడా అన్ని అవలక్షణాలను అలవాటు చేశారు. గతంలో ఆయా పార్టీ కార్యకర్తలే అన్ని బాధ్యతలు చూసుకుంటూ తమతమ పార్టీ అభ్యర్థుల విజయానికి చిత్తశుద్ధితో పనిచేసేవారు. అలా పనిచేసేవారు క్రమేణా అన్ని పార్టీల్లో కూడా దూరం అవుతున్నారు. ప్రతి పనికి విలువ కట్టి కొనుక్కుంటున్నారు. పని సంస్కృతికి, శ్రమకు గుర్తింపు లేకుండా పోయింది. దీంతో నాయకులు, కార్యకర్తలు అభద్రతాభావానికి లోనవుతున్నారు. ప్రజల ఇష్టాఇష్టాలతో సంబంధం లేకుండా డబ్బు, కులమే ప్రామాణికంగా అభ్యర్థులను ఎంపిక చేసి వారి నెత్తిన రుద్దుతున్నారు.

ఎన్నికల వ్యాపారంలోకి పారిశ్రామికవేత్తలు ప్రవేశించి కోట్లు పెట్టుబడులుగా పెట్టి, అధికారాన్ని హస్తగతం చేసుకుని లాభాలు ఆర్జిస్తున్నారు. దీంతో రాజకీయాలు ఫక్తు వ్యాపారంగా మారిపోయాయి. గతంలో ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాల గురించి ఆలోచించేవారు. కానీ ఇప్పుడు ఓడిన, గెలిచిన పార్టీలు రెండూ నిత్యం ఎన్నికల కోణంలోనే పనిచేస్తున్నాయి. ఎంతసేపు ఓటర్లను ఎలా ప్రలోభపెట్టాలి, వారి బలహీనతలను ఎలా సొమ్ము చేసుకోవాలని ఆలోచిస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో పాలకపక్షం ముందుచూపుతో ఇసుక, మద్యాన్ని కేంద్రీకృతం చేసి నిధులు పోగుచేసుకుంది. డబ్బు, కులం, అధికారం, దొంగ ఓట్లనే నమ్ముకుని ఎన్నికల బరిలో దిగబోతున్నారు. దీనికితోడు నవరత్నాలు కూడా ఎటూ ఉన్నాయి... దీంతో అధికారం తమదేనన్న ధీమాతో వైసీపీ ఉంది. చేతిలో అధికార అంగ, అర్థబలంతో పాటు రిగ్గింగులు, దౌర్జన్యాలు, అరాచకత్వంతో 175కి 175 గెలుస్తామని జగన్ రెడ్డి ప్రగల్బాలు పలుకుతున్నారు.

ఇటీవల కాలంలో పాలకులకు, ప్రజలకు మధ్య ఉన్న సున్నితమైన బంధం తెగిపోయింది. కార్పోరేట్ సంస్కృతి రాజకీయ రంగంలోకి రావడంతో ఎన్నికైన ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో లేకుండా పోయారు. ముఖ్యమంత్రిని ఒక సామాన్యుడు నేరుగా కలవడం అంటే అసాధ్యం. సామాన్యుల సంగతి దేవుడికెరుక. కనీసం ఎమ్మెల్యేలు, మంత్రులకు కూడా కలిసే అవకాశం లేదు. పరదాల మాటున జనంలోకి వచ్చి, ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చి..తిరిగి తాడేపల్లి ప్యాలెస్‌కు వెళుతున్నారు. మేం ప్రజలకు అన్ని పథకాలు ఇస్తూ, అన్నీ చేస్తున్నాం కదా! ఇక ప్రజలను ఎందుకు కలవాలి అని ఆయన భావిస్తున్నారు. నిజానికి జనం ఏం ఆశిస్తున్నారో.. వారికి ఏం కావాలో కూడా పాలకపక్షానికి పట్టడం లేదు. తమ పథకాలే గెలిపిస్తాయని అతి విశ్వాసంతో ఉన్నారు.

ఎన్నికలు ప్రతి ఐదేళ్లకు ఒకసారి జరిగే పండుగలాగా ఓటర్లు చూస్తున్నారు. ఆ సమయంలో అందే తాత్కాలిక తాయిలాల కోసం ఎదురు చూస్తున్నారే తప్ప.. తమ భవిష్యత్ ను మార్చే ఎన్నికలుగా వాటిని చూడటం లేదు. దీంతో ఓటు అమ్మకపు వస్తువుగా మారిపోయింది. దీనికితోడు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎలాంటి ఒత్తిడులకు లోనుకాకుండా ఓటు హక్కును వినియోగించుకునే పరిస్థితులు లేవు. అధికార, ధనబలంఉన్నవారే ఎన్నికలను శాసిస్తున్నారు.స్వయం ప్రతిపత్తి కలిగిన ఎన్నికల సంఘాన్ని రాజ్యాంగం మనకు అందించింది. కానీ క్రమేణా అది తన స్వయంప్రతిపత్తిని కోల్పోయింది.

గతంలో ఎన్నికల సమయంలో బూతుల్లో ఓట్ల రిగ్గింగులు జరిగేవి. ఇప్పుడు ఏకంగా ఓటర్ల లిస్టులనే రిగ్గింగ్ చేస్తున్నారు. కులం, మతం, ప్రాంతం, డబ్బు అన్నింటిని ప్రయోగించడంతో ఎన్నికల వాతావరణం పూర్తిగా కలుషితమై పోయింది. ప్రజాసేవే లక్ష్యంగా రాజకీయ రంగప్రవేశం చేసేవారి సంఖ్య బాగా తగ్గిపోయింది. దీంతో స్వచ్ఛందంగా పనిచేసే నాయకులు, కార్యకర్తలు దాదాపు అన్ని రాజకీయ పార్టీల్లో కనుమరుగై పోయారు. ఉన్నతమైన భావాలు, పారదర్శకత, జవాబుదారీతనంతో ఉండే నాయకత్వం రావాలి. తద్వారా రాజకీయాలు కార్పోరేట్ కబంధ హస్తాల్లో నుంచి బయటపడతాయి. రాష్ట్రంలో బీటలువారిన ప్రజాస్వామ్యసౌధం కుప్పకూలకుండా మరమ్మతులు చేసి ప్రజలే పునర్ నిర్మించాలి. ప్రతి ఎన్నికల్లో ప్రజాస్వామ్యం, ప్రజలే గెలవాలి. అందుకు ఓటర్లు విజ్ఞతను ప్రదర్శించాలి. ఓటరు చైతన్యవంతమైతే ఫిరాయింపులకు అడ్డుకట్టి పడి మంచి అభ్యర్థులను ఎన్నుకునే అవకాశం ఉంటుంది. ఎన్నికలు కూడా సజావుగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో జరుగుతాయి. మార్పు కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు.

# కల్కి ఆశ్రమం పిటిషన్ కొట్టేసిన హైకోర్టు

చిత్తూరుజిల్లా వరదయ్య పాలెం వద్ద అసైన్డభూమూలు , ప్రభుత్వభూములు, అటవీశాఖభూములు ఆక్రమించి, షుమారు 500 కోట్లరూపాయలతో నిర్మించిన కల్కి అశ్రమం గోల్డన్ టెంపుల్ ఆక్రమణ భూములకు సంబంధించిన పిటిషన ను జనవరి నెల 10 తేదీనాడు AP హైకోర్టు కొట్టేసి , ఆశ్రమ యాజమాన్యాన్ని ప్రాసిక్యూట్ చెయ్యాలని హైకోర్టు ఆదేశించటం , ప్రభుత్వభూములు ఆక్రమించి ఆశ్రమాలు నడుపుతున్న దొంగబాబాలకు గుణపాఠం కావాలి. ఈరొజు ఏరకమైన చదువుసంధ్యలు , పెట్టుబడి లేకపోయినా , రాష్ట్రపతులను సయితం బురిడీకొట్టించగల కంత్రీబాబాలు వూరుకోకరుగా పుట్టుకొస్తున్నారు. వారికి మాటలు రాకపోయినా పరవాలేదు. మౌనబాబాగా చలామణి కాగలడు. బట్టలు లేకపోయినా పరవాలేదు . దిగంబర బాబాగా చలామణి అయిపోతాడు. పిచ్చివాడైనా పరవాలేదు పాగల్ బాబా గా పేరుపొందుతాడు . అందుకే ఏబాబాచరిత్ర చూసినా ఏముంది అన్నట్లుగా బాబాల ఆశ్రమాలన్నీ నేరసామ్రాజ్యాలుగా మారిపోయాయి. ఒక్కబాబాది ఒక్కోరకమైన చరిత్ర. ఒకడు ప్రభుత్వభూములు ఆక్రమిస్తాడు. ఒకడు హత్యలు చేయించటంలో ప్రసిద్ధి. ఇంకొకడు మాదక ద్రవ్యాలు అమ్ముతాడు. ఇంకొకడు అందమైన మహిళాభక్తులను ప్రేమిస్తే , మరొకడు గట్టిగాఉన్న యువకులను ప్రేమిస్తాడు. ఇంకొకడు చెక్ బౌన్స్ కేసులలో ప్రసిద్ధి. ఎవడికెవడూ సాటిరాడు. వీరంతా మేము సన్యాసులం అంటారు. కామక్రోద మదమాత్సర్యాలను వదిలామంటారు. ఇట్లా అన్నవాళ్ళు ఈమధ్య ముఖ్యమంత్రులకు ముద్దులుకూడా పెడుతున్నారు . ఇంకొంతమంది ప్రస్తుతం రాజకీయాల్లోకి వచ్చి ఎంపీలుగా నిలబడతామంటున్నారు. నిజమైన సన్యాసి కటికనేలమీద పడుకోవాలి.ఆకలివే స్తే భిక్షామ్ థేహి అని అడుక్కోవాలి. ఇలాంటిసన్యాసులకు వందలాది ఎకరాల భూములు ఎందుకు ? వెలకోట్ల రూపాయలు ఎందుకూ? రాజమందిరాలను మరపించె ఆశ్రమాలెందుకు? ఎంతదూరమైనా నడచివెళ్లాల్సిన సన్యాసులకు కారులు , విమానాలు ఎందుకూ? వీళ్లంతా దొంగసన్యాసులేనని తెలిసిపోయిందిగదా! ఇలాంటిదొంగసన్యాసుల వేషాలు వేసుకున్నవారిదగ్గరకు మంత్రులు గవర్నర్లు, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు వెళ్ళి వారికాళ్లకు సాష్టాంగపడు తున్నందున సామాన్యుడు ఆలోచించలేకపోతున్నాడు. ఇలాంటివారిలో కల్కి అనేవాడొకడు. అసలుపేరు విజయకుమార్. ఒకప్పుడు స్కూలు పెట్టుకుని, అదిచాలక ఇన్సురెన్స్ ఏజెంట్ గానూ, ఆతరవాత తను కల్కి భగవాన్‌గానూ, తనభర్య పద్మావతి అమ్మ భగవాన్ గానూ తమకుతాము దేవుళ్ళగాప్రకటించుకొని వరదయ్యపాలెం వద్ద ఆశ్రమము నిర్మించుకున్నారు. వీరిఆశ్రమంలోకి ప్రవేశించాలంటె ఐదువేలు గేట్‌లో చెల్లించాలి.కల్కిని చూడాలంటే పాతికవేలు , కాళ్లుపట్టుకోవాలంటె (ఆయన కాళ్లు) 50 వేలనుండి లక్షరూపాయాలు . కొన్నిసం వత్సరాల క్రింతం ఆశ్రమములో భక్తులకు సేవలుఅందించే దాసాజీలు , మత్తుపదార్ధలు తీసుకుని చేసిన వికృతచేష్టలు టీవి లలో చూశాము . ఆదృశ్యాలుచూసిన మహిళలు తాము ఎంతమోసపోయినది టీవి వారితో చెప్పుకున్నారు. బాబాలందరు దొంగలే . పుట్టపర్తి సాయిబాబా తనవద్ద మహాత్యలున్నాయని ప్రచారంగావించుకున్నాడు. డాక్టరు కోవూర్ తనముందు నీమహిమలు చుపించమనగా తోకముడిచాడు.సుందరచైతన్యస్వామి వెంకటగిరిలో ఆడవారిచేత తన్నులు తిని , ధవళేశ్వరం పారిపోగా , అక్కడకుడా ప్రజలు తిరుగబడగా హైదరబాద్ పారిపోయాడు. రామదూత అనిఒక దొంగబాబా గుడ్లూరు మండలంలొ ప్రభుత్వభూములాక్రమించి ఆశ్రమం పేరుతోమోసం చేస్తున్నాడు. ఒకప్పుడు ఒక వెలుగువెలిగిన చంద్రస్వామి ఆతరవాత విదేశీమారక ద్రవ్యకేసులో అరెస్టు కాబడ్డాడు. నిత్యానందస్వామి దేశంవదలి పారిపొయాడు. డేరాబాబా, ఆశారాం బాపు, రాం పాల్ బాబాలు బైలుకూడా లేకుండా జైళ్ళలో చిప్పకూడు తింటున్నారు . మరికొంతమంది బాబాలపై కూడా ఎన్నికేసులున్నాయి .ఇపుడు ఈకల్కిబాబా వరదయ్యపాలెంవద్ద ఆక్రమించిన ప్రభుత్వ భూములకు సంబందించి 2008లో తానాక్రమించిన భూములు తనకే చెందాలని కోర్టుకి వెళ్ళాడు. కేసు నంబరు WP .MP no 16430 of 2008 in WP no 12734/2008. ఈకేసుకీ సంబందించి ఈ 16 సంవత్సరాలుగా అక్రమణభూమిని స్వాధీనంచేసుకొవాలని కలెక్టరుకి, వరదయ్యపాలెం తహశీల్దారుకి ఎన్నోసార్లు పిర్యాదుచేసినా, అధికారులు దున్నపోతు మీద వర్షం పడిన చందంగా ఉండిపోయారు . చివరికి హైకోర్టు వారు జనవరి పదిన ఒక అద్భుతమయిన తీర్పుఇచ్చారు . ఈతీర్పు బాబాల భావ కాలుష్యానికి ఒక గొడ్డలి పెట్టు కాగలదు . తక్షణమె సంబధిత అదికారులు కల్కి అశ్రమంవారు ఆక్రమించిన భూమిని స్వాదీనం చూసుకోవాలి.

నార్నెవెంకటసుబ్బయ్య 9290617819

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaaeditpage@gmail.com
SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO 258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## టయోటా కిర్లోస్కర్ గ్రేట్ 44 ఎక్స్‌పెడిషన్ ఐదవ డ్రైవ్ ఫ్లాగ్

టయోటా కిర్లోస్కర్ మోటార్ గౌహతిలో నిర్వహించిన 'గ్రేట్ 44 ఎక్స్పెడిషన్ బై టొయోటా' ఫ్లాగ్-ఆఫ్ను ప్రకటించింది, ఇది భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో నిర్వహించిన సాహసోపేతమైన ఆఫ్-రోడింగ్ సిరీస్లో ఐదవ ఉత్తేజకరమైన డ్రైవ్. ప్రత్యేకమైన మరియు అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఈశాన్య ప్రాంతంలో ఈ ఆకర్షణీయమైన ఈవెంట్ ఒక మరపురాని అనుభూతిని అందిస్తుంది, పిఆర్పి వ్యాలీ యొక్క సుందరమైన ప్రకృతి దృశ్యంలో ఉద్వేగభరితమైన ఆఫ్-రోడర్లను ఏకం చేస్తుంది మరియు మేఘాలయ ప్రాంతంలోని కొన్ని సుందరమైన ప్రదేశాలను 2024 మార్చి 8 నుండి 10 మార్చి వరకు అన్వేషించండి. ముందుగా మేలో 2023, టయోటా కిర్లోస్కర్ మోటార్ దేశవ్యాప్తంగా ఉన్న మోటరింగ్ ఔత్సాహికుల కోసం 44 అనుభవపూర్వక డ్రైవ్ల యొక్క మొట్టమొదటి చొరవను ప్రకటించింది, ఇది నాలుగు జోన్లలో (ప్రాంతీయ స్థాయి - ఉత్తర, దక్షిణ, తూర్పు మరియు పశ్చిమం) నిర్వహించబడింది, 44 సోదరులలో చాలా ప్రజాదరణ మరియు ఆసక్తిని పొందింది. . ఈ డ్రైవ్లు దేశవ్యాప్తంగా 44 ఎస్యువి కమ్యూనిటీతో నిమగ్నమయ్యేలా రూపొందించబడ్డాయి, ఇది సంతోషకరమైన అనుభవపూర్వక డ్రైవ్ను అందిస్తోంది.



## సిఎన్జి ధరలు తగ్గించిన ఎజిపి ప్రథమ్

ఆంధ్రప్రదేశ్లో సహజవాయువు ఇంధనాన్ని ఎక్కువగా ఎంచుకునే వాహన యజమానులకు ప్రతిఫలమివ్వాలనే నిబద్ధతతో, దేశంలోని ప్రముఖ సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ ప్లేయర్లలో ఒకటైన ఎజిపిప్రథమ్ సగర్వంగా తన సిఎన్జిధరలో గణనీయమైన తగ్గింపును ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కిలో రూ. 2.50.



మార్చి 7వ తేదీ నుండి, సవరించిన సిఎన్జి రేటు వారు నిర్వహించే నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, అనంతపురం మరియు కడప జిల్లాలలో సిఎన్జి వాహనాల స్థిరమైన వృద్ధిని పెంపొందించడం ద్వారా వాహన యజమానులకు మెరుగైన పొదుపును అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఎజిపి ప్రథమ్వైస్ ప్రసిడెంట్ (మార్కెటింగ్,) తివహర్ బెతునే, వివరిస్తూ, ఎజిపి ప్రథమ్ప్రథమ్ వద్ద మేము సిఎన్జి కస్టమర్ల ప్రయోజనం కోసం ఆంధ్రప్రదేశ్లోని మా ఆపరేటింగ్ జిల్లాలలో ససిఎన్జి ధర తగ్గింపును ప్రకటించడం సంతోషంగా ఉంది. 3 వాట్ఆటోలు, సిఎన్జి ఇంధనాన్ని ఉపయోగించే కార్లు, చిన్న వాణిజ్య వాహనాలు, ట్రక్కులు మరియు బస్సు యజమానులు ఇప్పుడు డీజిల్ మరియు పెట్రోల్తో పోల్చితే వరుసగా 35% మరియు 50% వరకు ఆదా చేసుకోవచ్చు. సహజ వాయువును ఇంధన వనరుగా దాని భద్రత, సౌలభ్యం గురించి నొక్కిచెప్పేందుకు మా కంపెనీ తన అచంచలమైన నిబద్ధతను కొనసాగిస్తోంది. మరియు సాంప్రదాయ ఇంధనాలపై ఆర్థిక ప్రయోజనాలు. ఈ ధర తగ్గింపు చర్య ద్రవ్యోల్బణ ఒత్తిళ్ల మధ్య వినియోగదారులకు అధిక పొదుపును అందించడం ద్వారా వాహన యజమానులలో ప్రాధాన్యత కలిగిన ఇంధనంగా సిఎన్జి స్థితిని మరింత పెంచడం మరియు వాహన యజమానులను సిఎన్జికి మారేలా ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది.

## నైపుణ్యాభివృద్ధి కేంద్రాలుగా టాటా టెక్నాలజీస్
# పారిశ్రామిక శిక్షణా సంస్థలు

హైదరాబాద్, : గ్లోబల్ ఇంజనీరింగ్ మరియు ప్రొడక్ట్ డెవలప్మెంట్ డిజిటల్ సర్వీసెస్ కంపెనీ అయిన టాటా టెక్నాలజీస్, మొత్తం ప్రాజెక్టో రాష్ట్రవ్యాప్తంగా 65 ప్రభుత్వ యాజమాన్యంలోని ఐటిఐలను ఆధునీకరించడానికి తెలంగాణ ప్రభుత్వంతో 5 సంవత్సరాల మెమోరాండం ఆఫ్ అగ్రిమెంట్ పై సంతకం చేసింది. ఖర్చురూ 2324 కోట్లు. ఈ సహకారం అధిక సామాజిక ప్రభావంతో కూడిన ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వడానికి మరియు నైపుణ్యం కలిగిన ప్రతిభావంతుల లభ్యతను పెంపొందించడానికి మరియు తెలంగాణలో తయారీ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలనుకునే పరిశ్రమల నుండి పెట్టుబడులను ఆకర్షించడానికి తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను పూర్తి చేయడానికి టాటా టెక్నాలజీస్ చేస్తున్న ప్రయత్నాలకు పొడిగింపు. అప్గ్రేడెడ్ ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్లు (లు) స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లుగా పనిచేస్తాయి, విద్యార్థుల సాంకేతిక నైపుణ్యం మరియు ఉపాధిని బలోపేతం చేస్తాయి. పరిశ్రమ 4.0 సాధనాలు సాంకేతికతలలో అత్యంత నైపుణ్యం కలిగిన



శ్రామికశక్తికి శిక్షణ ఇవ్వడం ద్వారా, తక్షణ పరిశ్రమ విస్తరణకు కూడా ఈ కేంద్రాలు రాష్ట్ర ఆర్థిక పురోగతిని మరియు సమగ్ర అభివృద్ధిని ప్రేరేపిస్తాయి. ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం మరియు టాటా టెక్నాలజీస్ నాయకత్వ బృందంతో పాటు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. తెలంగాణ లేబర్ అండ్ ఎంప్లాయ్మెంట్ డిపార్ట్మెంట్ ప్రముఖులకు సహకార కార్యక్రమం మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించింది. ఈ కార్యక్రమంలో, తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఐటిఐలను నైపుణ్యాభివృద్ధి కేంద్రాలుగా మార్చడానికి టాటా టెక్నాలజీస్తో కలిసి పనిచేయడం మాకు చాలా ఆనందంగా ఉంది, ఇది డిమాండ్ నైపుణ్యాలపై శిక్షణను అందిస్తుంది. స్థానిక యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలకు దారి తీస్తుంది. పరిశ్రమ 4.0 మరియు తయారీ కోసం స్మార్ట్ టెక్నాలజీలను స్వీకరించడానికి ఆసక్తి ఉన్న పరిశ్రమల ఆటగాళ్లందరికీ ఇది తెలంగాణ రాష్ట్రాన్ని సంభావ్య పెట్టుబడి గమ్యస్థానంగా మారుస్తుంది. అని అన్నారు.

## ఓలా ఎస్1 పై రూ 25,000ల తగ్గింపు
# మార్చి 31 వరకు పొడిగింపు



ఓలా ఎలక్ట్రిక్ తన ఎస్1 స్కూటర్ పోర్ట్ఫోలియోపై మార్చి నెలలో రూ 25,000 వరకు ధర తగ్గింపును ప్రకటించింది. ఈ ప్రకటన భారతదేశం యొక్క వాహనరంగ విద్యుదీకరణ ప్రయత్నాలను వేగవంతం చేయడానికి మరియు ఈవి స్వీకరణకు ఉన్న అన్ని అడ్డంకులను అధిగమించడానికి కంపెనీ యొక్క అతిపెద్ద కర్తవ్యాన్ని కొనసాగించడం లక్ష్యంగా పెట్టుకుంది. అద్భుతమైన వెర్టికల్లి ఇంటిగ్రేటెడ్ అంతర్గత సాంకేతికత మరియు తయారీ సామర్థ్యాలు మరియు ఉత్పాదక ప్రోత్సాహకాలకు అర్హతతో పాటు కంపెనీ యొక్క బలమైన వ్యయ నిర్మాణం కారణంగా ఓలా తమ వాహనాలను అత్యంత సరసమైన ధరలో అందించగలుగుతుంది. ఫేమ్ 2 (ఫాస్టర్ అడాప్షన్ ఎలక్ట్రిక్ వెహికల్స్ తయారీ) పథకం 2024 మార్చి 31న ముగిసే అవకాశం ఉన్నందున, ఈవి ల ధరల్లో మార్పులు ఉండవచ్చు. కావున, ఓలా ఎస్1ని కొనుగోలు చేయడానికి ఇదే ఉత్తమ సమయం. దృఢమైన, అత్యంత సరసమైన ధర కలిగిన పోర్ట్ఫోలియోతో, ఓలా 1 స్కూటర్లు ఏ సాంప్రదాయ ఐసీఈ వాహనాలతో పోల్చిన అద్భుతమైన ఎంపికగా నిలుస్తుంది మరియు సంవత్సరానికి రూ 30,000 వరకు పొదుపుకు అవకాశాన్ని ఇస్తుంది. ఇటీవల, ఓలా ఎలక్ట్రిక్ ఆటోమొబైల్ మరియు ఆటో కాంపోనెంట్ పరిశ్రమ కోసం ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ పథకం కింద డోమెస్టిక్ వాల్యూ అడిషన్ సర్టిఫికేట్ను పొందిన మొదటి భారతీయ 2 వాట్ల కంపెనీగా అవతరించింది. పీఎల్ఐ ధృవీకరణ అనేది సంస్థ యొక్క నిలువైన సమీకృత ఉత్పాదక సామర్థ్యాలకు నిదర్శనం. దీనికితోడు, కంపెనీ యొక్క పటిష్టమైన లోకల్ సప్లై చైన్ వ్యవస్థ మరియు ప్రభుత్వ రాయితీలు కంపెనీ తమ వ్యయాలకు రీ-స్ట్రక్చర్ చేసుకోవద్దని దోహదపడ్డాయి

# రూ.67,000 దాటిన పసిడి



అమెరికాలో వడ్డీ రేట్లు తగ్గిస్తారన్న ఆశలు అంతకంతకూ పెరుగుతుండడంతో, అంతర్జాతీయ మార్కెట్లో పసిడి రేటు చుక్కలతో పోటీ పడుతోంది. ప్రస్తుతం, ఔన్స్ (28.35 గ్రాములు) బంగారం ధర 2,165 డాలర్ల వద్ద ఉంది. ఈ రోజు, మన దేశంలో 10 గ్రాముల ఆర్నమెంట్ బంగారం (22 కేరెట్లు) ధర 500 రూపాయలు, స్వచ్ఛమైన పసిడి (24 కేరెట్లు) ధర 540 రూపాయలు, 18 కేరెట్ల గోల్డ్ రేటు 410 రూపాయల చొప్పున పెరిగాయి. కిలో వెండి రేటురూ 200 పెరిగింది.

**బంగారం, వెండి ధరలు** :హైదరాబాద్ మార్కెట్లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధరరూ 60,750 వద్దకు; 24 క్యారెట్ల బంగారం ధరరూఫ 66,270 వద్దకు; 18 క్యారెట్ల బంగారం ధర రూ 49,700 వద్దకు చేరింది. కిలో వెండి ధర హైదరాబాద్ మార్కెట్లో రూ 79,100 గా ఉంది. ఏపీ, తెలంగాణవ్యాప్తంగా ఇదే ధర అమల్లో ఉంది. విజయవాడలో 10 గ్రాముల 22 క్యారెట్ల ఆర్నమెంటు బంగారం ధర రూ 60,750 వద్దకు; 24 క్యారెట్ల బంగారం ధర రూ 66,270 వద్దకు; 18 క్యారెట్ల బంగారం ధర రూ49,700 వద్దకు చేరింది. ఇక్కడ కిలో వెండి ధర రూ 79,100 గా ఉంది. విశాఖపట్నం మార్కెట్లో బంగారం, వెండికి విజయవాడ రేటే అమలవుతోంది.

# బెంగళూరులో సామ్‌సంగ్ రెండో ప్రీమియం ఎక్స్ పీరియన్స్ స్టోర్

బెంగళూరు, - దేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ కంపెనీ సామ్ సంగ్, బెంగళూరులోని మాల్ ఆఫ్ ఆసియాలో మరో కొత్త ప్రీమియం ఎక్స్ పీరియన్స్ స్టోర్ను ప్రారంభించింది. విక్రయాలు, సేవల కోసం వన్-స్టాప్ షాప్గా రూపొందించబడిన ఈ స్టోర్ వినియోగదారులకు ఆకర్షణీయమైన అనుభవాలను అందిస్తుంది. దీనితో అనుసంధానించబడిన కనెక్టెడ్ డివైజ్ ఎకోసిస్టమ్ సామ్సంగ్ స్మార్ట్ థింగ్స్ ఆయా ఉత్పాదనల ప్రదర్శనతో పాటు వివిధ రకాల ఆకర్షణీయమైన కార్యకలాపాలను కూడా అందిస్తుంది. ఈ స్టోర్లో, సామ్సంగ్ టెక్-అవగాహన ఉన్న వినియోగదారుల కోసం, ముఖ్యంగా జెన్ జెడ్, మిలీనియల్స్ కోసం రూపొందించిన 'లెర్న్ సామ్సంగ్' ప్రోగ్రామ్లో భాగంగా వివిధ రకాల గెలాక్సీ వర్క్ షాప్ లను హోస్ట్ చే స్తుంది. ఇది వినియోగదారుల అభిరుచి అంశాలపై దృష్టి



సారించే ఏఐ ఎడ్యుకేషన్ పై వర్క్ షాప్లను కలిగి ఉంటుంది.

శాంసంగ్ ఇండియా డీ2సీ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ సుమిత్ వాలియా మాట్లాడుతూ నగరంలో మా ఫ్లాగ్షిప్ ఎక్స్ పీరియన్స్ సెంటర్ సామ్సంగ్ ఒపెరా హౌస్కి ఆరేళ్ల అద్భుతమైన స్పందనను అనుసరించి, బెంగళూరులోని మాల్ ఆఫ్ ఆసియాలో మరో ప్రీమియం ఎక్స్ పీరియన్స్ స్టోర్ను పరిచయం చేయడం పట్ల మేం సంతోషిస్తున్నాం. లీనమయ్యే, ప్రత్యేకంగా రూపొందించిన ప్రీమియం ఉత్పత్తి అనుభవా లతో స్థానిక దుకాణదారులను ఆకర్షించడం మా లక్ష్యం. మా సరికొత్త స్టోర్ ఉత్పాదకత మాస్టర్క్లాస్, పోర్ట్రెయిట్ ఫో టోగ్రఫీ, నైట్గ్రఫీ మరియు ఫోటో ఎడిటింగ్ సెషన్లతో సహా వివిధ అభిరుచి గల అంశాలను అందించే 'లెర్న్ సామ్సంగ్' వర్క్ షాప్లను హోస్ట్ చేయడం ద్వారా బెంగళూరులోని విభిన్న వినియోగదారులను నిమగ్నం చే యడానికి ప్రత్యేకించబడింది. నగరంలోని డైనమిక్ రిటైల్ మార్కెట్ మా వినియోగదారులతో కనెక్ట్ అవ్వడానికి, చిరస్మరణీయమైన ఎంగేజ్మెంట్లను సృష్టించడానికి మాకు ఆదర్శవంతమైన నేపథ్యాన్ని అందిస్తుంది అన్నారు.

# ఆహాలో మిక్స్ అప్ ట్రైలర్




హైదరాబాద్: అక్షర గౌడ్ నటించిన ఆహా ఒరిజినల్ మిక్స్ అప్ మార్చి 15న అందరి ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఈ ఒరిజినల్ ట్రైలర్ను ఆహా విడుదల చేసింది. సాంప్రదాయక భావాలను సవాలు చేసేలా ఆధునిక సంబంధాల్లోని సానిహిత్యం, ప్రేమ వంటి అంశాలతో రూపొంది, అందరినీ ఆలోచింపచేసేలా ఒరిజినల్ తెరకెక్కిందని ట్రైలర్ను చూస్తుంటే అర్థమవుతుంది. ఇందులో నిక్కీ అనే పాత్రలో అక్షర గౌడ నటించింది. ఆమెకు అభితో ఉన్న అనుబంధం.. ఆమె లైంగిక జీవితంలోని సంక్లిష్టతలను ఎలా ఉండబోతున్నాయి.. ప్రేమపై కామం గెలుస్తుందా అని ధైర్యంగా ప్రశ్నించేలా కథనం ఉంటుందని ప్రేక్షకులకు అర్థమవుతుంది. కామం ప్రేమను గెలుస్తుందా అనేది దీని ట్యాగ్ లైన్. కామం, ప్రేమ, ఇద్దరి వ్యక్తుల మధ్య ఉండే అనుబంధం వంటి అంశాలను ఇది తెలియజేసేలా ఉంది. కమల్ కామరాజు, అక్షర గౌడ్ నటన ఎంతో ఆకట్టుకుంటోంది. ట్రైలర్లోని సన్నివేశాలు తెలియని ఉద్విగ్నతను కలిగిస్తున్నాయి. అక్షర గౌడ తనదైన అందంతో ఆకట్టుకోగా, కమల్ కామరాజు చక్కటి నటనతో మెప్పించారని స్పష్టమవుతుంది. ప్రధాన కథాంశంతో పాటు, 'మిక్స్-అప్ద అందులోని ఇతర పాత్రల జీవితాలను కూడా తెలియజేస్తోంది. ఆదర్శ్ బాలకృష్ణ పోషించిన సాహో పాత్ర, అలాగే పూజా ఝువేరి చేసిన మైథిలి పాత్రల మధ్య ఉండే సాన్నిహిత్యం, సంబంధాలలను తెలియజేస్తూనే వారికి ఎదురైన సవాళ్లను వారెలా ఎదుర్కొన్నారనేది ఇందులోని విషయంగా అవగతమవుతుంది. వివిధ పాత్రల మధ్య ఉండే బావోద్వేగాలు ఎలా ఉండబోతున్నాయనే ఆసక్తి ప్రేక్షకుల్లో కలుగుతుంది. నేటి ప్రపంచంలోని మానవ సంబంధాలకు సంబంధించి ఇదొక సరికొత్త అనుభవాన్నిస్తుందని అర్థమవుతుంది.

## నాలుగు దేశాలతో భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం



దిల్లీ: ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడులు, ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు ఐరోపాలోని నాలుగు దేశాలతో భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుంది. ఒప్పందపత్రంపై సదరు దేశాలు సంతకాలు చేయనున్నాయని సంబంధిత అధికారులు తెలిపారు. ఎఫ్టీఏ ఒప్పందానికి మార్చి 7న కేంద్ర మంత్రివర్గం నుంచి ఆమోదం లభించిందని వెల్లడించారు. ఐరోపా స్వేచ్ఛా వాణిజ్య సంఘం )లో ఐలాండ్, లైక్టన్స్టైన్, నార్వే, స్విట్జర్లాండ్ సభ్య దేశాలుగా ఉన్నాయి. ఆర్థిక సంబంధాలను పెంపొందించడానికి 2008 జనవరి నుంచి భారత్, ఈఎఫ్టీఏ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుపుతున్నాయి. ఈ ఒప్పందంలో సరకు వాణిజ్యం, మేధో సంపత్తి హక్కులు (), సేవలు, పెట్టుబడి ప్రోత్సాహం, సహకారం, ప్రభుత్వ సేకరణ, సాంకేతిక అడ్డంకులను తొలగించుకోవడం.. వంటి 14 అంశాలు ఉన్నాయి. ఈ ఒప్పందాల ప్రకారం.. ఇరు వ్యాపార భాగస్వాములు పెట్టుబడుల్ని ప్రోత్సహించడానికి నిబంధనల్ని సడలించాల్సి ఉంటుంది. దాంతో పాటు వస్తువులపై కస్టమ్స్ సుంకాలను గణనీయంగా తగ్గించడం లేదా తొలగించాలి. కెనడా, చిలీ, చైనా, మెక్సికో, కొరియా వంటి 40 భాగస్వామ్య దేశాలతో ఈఎఫ్టీఏ ఇప్పటివరకు 29 స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు చేసుకుంది. ఈఎఫ్టీఏ దేశాలు.. ఐరోపా సమాఖ్యలో భాగం కాదు. స్వేచ్ఛా వాణిజ్యాన్ని ప్రోత్సహించేందుకు ఏర్పాటైన సమాఖ్య. ఈఎఫ్టీఏ దేశాలకు భారత్ ఎగుమతులు 2021-22లో 1.74 బిలియన్ డాలర్లుగా ఉండేవి. 2022-23 నాటికి అవి 1.92 బిలియన్ డాలర్లకు చేరాయి. ఇక ఆ దేశాల నుంచి దిగుమతులు 25.5 బిలియన్ డాలర్ల నుంచి 16.74 బిలియన్ డాలర్లకు తగ్గాయి.

# పాలిక్యాబ్ మాక్సిమా + గ్రీన్ వైర్ కోసం కొత్త టివిసి

ప్రముఖ ఎలక్ట్రికల్ గూడ్స్ కంపెనీ పాలిక్యాబ్ ఇండియా, దక్షిణాది మార్కెట్ కోసం రూపొందించిన పాలిక్యాబ్మాక్సిమా+ గ్రీన్ వైర్ను ప్రదర్శించేందుకు ఎక్స్ట్రా సేఫ్ పాలిక్యాబ్మాక్సిమా+ కోసం తమ సరికొత్త టివిసిని విడుదల చేసినట్లు సగర్వంగా ప్రకటించింది. ఈ ప్రచారం ద్వారా, పాలిక్యాబ్ ఆవిష్కరణ మరియు కస్టమర్ భద్రత పట్ల తమ అంకితభావాన్ని పునరుద్ఘాటిస్తుంది, వినియోగదారులను వారి గృహాల శ్రేయస్సు కోసం ప్రాధాన్యతనివ్వడానికి మరియు సమాచార నిర్ణయాలు తీసుకునేలా ప్రోత్సహిస్తుంది. ఈ టివిసి గృహ నిర్మాణంలో భద్రత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది, ఒకరి కలల ఇంటికి సరైన వైరింగ్ను ఎంచుకోవడం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పడానికి ఆధునిక భద్రతా చర్యలతో సాంప్రదాయ ఆచారాలను మిళితం చేస్తుంది.

ఈ టివిసి తమ కలల ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించే ఒక కుటుంబం యొక్క ప్రయాణాన్ని అనుసరిస్తుంది, భూమి పూజ వంటి సంప్రదాయ ఆచారాలను శ్రద్ధగా నిర్వహించే కుటుంబం, దిష్టి బొమ్మ వంటి రక్షణ మంత్రాలను ఉంచడం మరియు చెడు కళ్ళ చూపు తప్పించుకోవటానికి తెల్ల గుమ్మడికాయను కొట్టడం చూపుతుంది . అయితే , వారు విస్మరించిన భద్రతకు సంబంధించిన కీలకమైన అంశం - ఎలక్ట్రికల్ వైరింగ్ గురించి వాయిస్ ఆఫ్ గాడ్ కుటుంబాన్ని ప్రశ్నించినప్పుడు కథనం ఆలోచింపజేసే మలుపు తీసుకుంటుంది. ఈ కీలకమైన క్షణం పాలిక్యాబ్ సందేశాన్ని హైలైట్ చేస్తుంది: ఒకరి కలల ఇంటి భద్రతకు వైరింగ్ ఎంపికతో సహా సూక్ష్మ అంశాల పై శ్రద్ధ అవసరం. పాలిక్యాబ్ మాక్సిమా + 5-ఇన్-1 గ్రీన్ షీల్డ్ టెక్నాలజీతో కూడిన గ్రీన్ వైర్ అదనపు భద్రత మరియు మనశ్శాంతిని అందిస్తూ ఒక చక్కటి పరిష్కారంగా

POLYCAB
IDEAS. CONNECTED.

ఉద్భవించింది. ఈ ప్రచారం గురించి ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ మరియు చీఫ్ బిజినెస్ ఆఫీసర్పా లిక్యాబ్ ఇండియా ఇష్విందర్ సింగ్ ఖురానా మాట్లాడుతూ : ఎలక్ట్రికల్ సొల్యూషన్స్లో అగ్రగామిగా, పాలిక్యాబ్ ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి మరియు వినియోగదారుల భద్రత మరియు శ్రేయస్సును నిర్ధారించడానికి కట్టుబడి ఉంది. మా తాజా ప్రచారంతో, పాలిక్యాబ్ మాక్సిమా + గ్రీన్ వైర్ కోసం మేము వినియోగదారులను వారి ఇళ్లకు తగిన సమాచారం తో మెరుగైన ఉత్పత్తులు ఎంపిక చేసుకునేలా అధికారం కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. మా పాలిక్యాబ్ మాక్సిమా + గ్రీన్ వైర్ నాణ్యత మరియు భద్రత పట్ల మా అంకితభావానికి నిదర్శనం. ఈ ప్రచారం ద్వారా, మేము సురక్షితమైన వైరింగ్ యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పడమే కాకుండా, గృహయజమానుల యొక్క అభివృద్ధి చెందుతున్న అవసరాలను ప్రతిబింబిస్తూ సంప్రదాయాన్ని సమకాలీనానికి మిళితం చేస్తాము. పాలీక్యాబ్లో, ప్రతి ఇల్లు అత్యున్నత స్థాయి రక్షణకు అర్హత కలిగి ఉంటుందని మేము విశ్వసిస్తున్నాము మరియు రాబోయే తరాలకు కలలను కాపాడే పరిష్కారాలను అందించడానికి మేము గర్విస్తున్నాము... అని అన్నారు.

## ఎలక్ట్రిక్ వాహనాలపై టాటా మోటర్స్ డిస్కౌంట్లు



టాటా మోటర్స్ దిగ్గజ వాహనాల తయారీ సంస్థ. భారత్ ఎలక్ట్రిక్ వాహనాలసెగ్మెంట్లో రారాజుగా కొనసాగుతుంది. టాటా ఆటో మొబైల్ సంస్థకు ఈవీ వెహికల్స్లో విపరీతమైన క్రేజ్ ఉంది. చాలా మంది భారతీయులు టాటా ఈవీలను కొనాలని చూస్తున్నారు. అయితే టాటా పలు ఈవీ మోడల్స్పై గరిష్ఠంగా రూ. 3.5లక్షల వరకు డిస్కౌంట్ ఇస్తున్నట్లు ప్రకటించింది. వాటి వివరాలు ఏంటో తెలుసుకోండి. ఇన్వెంటరీ క్లియరెన్స్లో భాగంగా ఈవీలపై భారీ డిస్కౌంట్లను ఇస్తోంది టాటా మోటార్స్. కానీ ఇవి 2023 మోడల్కి మాత్రమే అందుబాటులో ఉంచింది. వీటితో పాటు 2024 ఈవీ మోడల్స్ నెక్సాన్, టియాగోపై ఆఫర్స్ ఉంచింది.

**నెక్సాన్ ఈవీ ప్రైమ్ :** బెస్ట్ సెల్లింగ్ టాటా నెక్సాన్ ఈవీ ప్రైమ్ వేరియంట్పై రూ. 2.3లక్షల వరకు క్యాష్ డిస్కౌంట్ లభిస్తోంది. అంతేకాకుండా ఎక్స్ఛేంజ్ బోనస్ కింద 50వేలు తగ్గింపు ఇస్తుంది.

**టాటా నెక్సాన్:**టాటా నెక్సాన్ ఎలక్ట్రిక్ వెహికిల్ మ్యాక్స్ వర్షన్పై రూ. 2.65లక్షల క్యాష్ డిస్కౌంట్ ఇస్తుంది. ఎక్స్ఛేంజ్ భోనస్ కింద 50 వేలు అదనంగా లభిస్తుంది. అంతేకాకుండా.. 2023 నెక్సాన్ ఈవీ అన్ని మోడల్లపై గ్రీన్ బోనస్ ఇస్తోంది. ఈ ఆఫర్ కింద రూ. 50వేలు తగ్గుతోంది. 2024 మోడల్లో గ్రీన్ బోనస్ రూ. 20వేలు లభిస్తోంది.

**టాటా టిగోర్ :** టాటా టిగోర్ ఈవీ కాంపాక్ట్ సెడాన్ 2023 మోడల్పై రూ. 1.05లక్షల డిస్కౌంట్ ఇస్తోంది. ఇందులో రూ. 75వేల క్యాష్ డిస్కౌంట్, రూ. 30వేల ఎక్స్ఛేంజ్ బోనస్ వంటి ఆకర్షణీయ ఆఫర్లు ఉన్నాయి.

**టియాగో** : టియాగో ఈవీ 2023 మోడల్పై 65 వేల బెనిఫిట్స్ లభిస్తున్నాయి. ఇందులో గ్రీన్ బోనస్ కింద రూ. 50వేలు. ఎక్స్ఛేంజ్ ఆఫర్ కింద రూ.15 వరకు ఇస్తోంది టాటా. టియాగో ఈవీ 2024 మోడల్పై ఎక్స్ఛేంజ్ బోనస్ రూ.25 వేలు లభిస్తోంది.

**టాటా ఈవీ వెహికిల్స్ రేంజ్**

టాటా నెక్సాన్ ఈవీ ప్రైమ్ వేరియంట్ రేంజ్ 312 కి.మీలుగా,మ్యాక్స్ వేరియంట్ రేంజ్ 437కి.మీలుగా ఉంది.

టిగోర్ ఈవీలో ఉండే 26కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ని ఒక్కసారి ఛార్జ్ చేస్తే గరిష్ఠంగా 315 కి.మీల వరకు ప్రయాణించవచ్చు.

# క్లియర్‌ట్రిప్ వేసవి ప్రయాణ మహోత్సవం

వేసవి సమీపిస్తున్న తరుణంలో, ఫ్లిప్కార్ట్ కంపెనీ అయిన క్లియర్ట్రిప్, అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న తమ భారీ ట్రావెల్ సేల్ నేషన్ ఆన్ వెకేషన్ రెండవ ఎడిషన్ను ప్రకటించింది. ఈ 9-రోజుల ప్రయాణ మహోత్సవం 14 మార్చి 2024న ప్రారంభమవుతుంది. హోటల్లు, విమానాలు, బస్సులు మరియు ప్యాకేజీలపై




ఆకర్షణీయమైన డీల్స్ ను అందించడం ద్వారా ప్రయాణ అనుభవాన్ని విప్లవాత్మకంగా మార్చడానికి సిద్ధంగా ఉంది. అధిక డిమాండ్ మధ్య, వేసవి సీజన్ కోసం విమాన ఛార్జీలు పెరిగే అవకాశం ఉంది. నేషన్ ఆన్ వెకేషన్ తో, క్లియర్ట్రిప్ మరియు ఫ్లిప్కార్ట్ ట్రావెల్ తమ కస్టమర్లు తమ ప్లాట్ఫారమ్లపై అత్యుత్తమ ఆఫర్లను పొందేందుకు మరియు తమ కలల సెలవులను బుక్ చేసుకునే అవకాశాన్ని కల్పిస్తున్నాయి. తమ కస్టమర్-సెంట్రిక్ విలువలకు అనుగుణంగా, 'క్లియర్చాయిస్' గొడుగు కింద, దాని వినియోగదారులకు ఎక్కువ సౌలభ్యాన్ని క్లియర్ట్రిప్ అందిస్తోంది. క్లియర్చాయిస్ ప్లస్ మరియు క్లియర్చాయిస్ మాక్స్ తో, ప్రయాణికులు తమ బుకింగ్లను రద్దు చేయవచ్చు లేదా సవరించవచ్చు మరియు రూ. 2500 నుండి వసూలు చేసే ప్రామాణిక ఎయిర్లైన్ చార్జీలకు విరుద్ధంగా పూర్తి సొమ్ము వాపసు పొందవచ్చు. మింత్రా మరియు ఫ్లిప్కార్ట్ లాయల్టీ కస్టమర్లు క్లియర్ట్రిప్ మరియు ఫ్లిప్కార్ట్ ట్రావెల్ ప్లాట్ఫారమ్లపై ప్రత్యేక ఆఫర్లు మరియు తగ్గింపుల కోసం ఎదురుచూడవచ్చు.

ఈ సందర్భంగా క్లియర్ట్రిప్ సీఈవో అయ్యప్పన్ రాజగోపాల్ మాట్లాడుతూ.. 'ప్రయాణికుల మదిలో ముందస్తుగా ప్రయాణ ప్రణాళికను రూపొందించాలనే ఆలోచనతో నేషన్ ఆన్ వెకేషన్ నిర్మించబడింది. గత సంవత్సరం నేషన్ ఆన్ వెకేషన్ కి వచ్చిన అపూర్వ స్పందనతో మేము థ్రిల్ అయ్యాము మరియు వేసవిని అందరికీ చిరస్మరణీయమైన సెలవుదినంగా మార్చే ఆఫర్లతో దానిని తిరిగి తీసుకురావడానికి మేము సంతోషిస్తున్నాము. ముందస్తుగా ప్రణాళిక చేయడం మరియు ఇప్పుడు బుకింగ్ చేయడంతో పోలిస్తే ఏప్రిల్ మరియు మే నెల తర్వాత చేసే బుకింగ్ల కోసం ఛార్జీలు 20-25% పెరుగుతాయని భావిస్తున్నారు. ప్రత్యేకంగా తీర్చిదిద్దిన మరియు కస్టమర్-సెంట్రిక్ డీల్లతో, మునుపెన్నడూ లేనంత సరసమైనదిగా చేయడం ద్వారా వేసవి ప్రయాణం పట్ల భారతదేశం యొక్క ప్రేమను వేడుక జరుపుకోవాలని మేము కోరుకుంటున్నాము. క్లియర్ చాయిస్ ద్వారా, ప్రయాణికులు చివరి నిమిషంలో ప్రణాళికకు సంబంధించిన ఆందోళనలను తొలగించి, డబ్బుకు గొప్ప విలువను అందించగలరు. ఉత్తమమైన డీల్లను పొందేందుకు, ఛార్జీలలో సంభావ్య పెరుగుదల కంటే ముందుగా మరియు అత్యుత్తమ ప్రయాణ అనుభవాన్ని ఆస్వాదించటటడానికి ఇప్పుడే బుక్ చేసుకోండి. అని తెలిపారు.

## ఫెర్టీ9 కరీంనగర్ ఫెర్టిలిటీ సెంటర్ పునఃప్రారంభం

కరీంనగర్: కరీంనగర్ లోని తమ ఫెర్టిలిటీ సెంటర్ ను ఫెర్టీ9 తిరిగి ప్రారంభించింది. దీనితో పాటుగా నగరంలో సమగ్ర సంతానోత్పత్తి పరిష్కారాల కోసం మొట్టమొదటిసారిగా అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేసింది. ఐయుఐ , ఐవిఎఫ్ , ఐసిఎస్ఐ , బ్లాస్టోసిస్ట్ కల్చర్ పిక్సీ , ఫెర్టిలిటీ ప్రిజర్వేషన్ మరియు జెనెటిక్ ప్రోగ్రామ్లతో సహా స్త్రీ, పురుష వంధ్యత్వానికి ప్రత్యేక చికిత్సలు ఇక్కడ అందుబాటులో ఉంటాయి. తమ సంతానోత్పత్తి ప్రయాణంలో రోగుల మానసిక క్షేమానికి తోడ్పడేందుకు అనుభవజ్ఞులైన కౌన్సెలర్ల బృందం సైతం ఇక్కడ అందుబాటులో ఉంది. ఐవిఎఫ్ కన్సల్టెంట్



డాక్టర్ నాయని ఇంజమూరి మాట్లాడుతూ శ్రేష్ఠత కోసం మా తిరుగులేని అన్వేషణలో, ప్రతి వ్యక్తి యొక్క మాతృత్వపు ప్రయాణానికి సహకరించడాన్ని గౌరవంగా భావిస్తున్నాము. కారుణ్య సంరక్షణను అందించడం మరియు విజయవంతమైన ఫలితాలను నిర్ధారించడం ద్వారా మేము కేవలం వైద్య నైపుణ్యానికి మాత్రమే కాకుండా భావోద్వేగ మద్దతుకు కూడా ప్రాధాన్యతనిస్తాము, వారికి సంతృప్తికరమైన అనుభవం ద్వారా మార్గనిర్దేశం చేస్తామన్నారు.

ఐవిఎఫ్ కన్సల్టెంట్, డాక్టర్ పూర్ణిమ జి మాట్లాడుతూ కరీంనగర్లో, మేము అత్యాధునిక సంరక్షణ యొక్క ప్రయాణాన్ని ప్రారంభించి నప్పుడు మా నిబద్ధత పునరుద్ధరించబడింది. సమగ్ర మద్దతు కోసం వినూత్న విధానాలను ఉపయోగించి, ఆశ మరియు అధునాతన సంతానోత్పత్తి పరిష్కారాలతో రోగులను శక్తివంతం చేయడానికి మేము ప్రయత్నిస్తున్నాము... అన్నారు.

మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సి జ్యోతి బుడి మాట్లాడుతూ పునరుత్పత్తి ఆరోగ్య సంరక్షణను అభివృద్ధి చేయడానికి అంకితమైన బృందానికి సహకరించడం పట్ల గర్విస్తున్నాము. మా అత్యాధునిక సదుపాయం ఖచ్చితత్వం, ఆవిష్కరణ మరియు కారుణ్య సంరక్షణ పట్ల తిరుగులేని నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఈ ప్రాంతంలో సంతానోత్పత్తి సేవలను పునర్నిర్వచించటానికి మాకు ఇది అవకాశం కల్పిస్తుంది, మన కమ్యూనిటీలోని కుటుంబాలకు తల్లిదండ్రులుగా మారాలనే కలను నెరవేరుస్తుంది... అని వివరించారు.

సూర్య
విజయవాడ
ఆదివారం
10 మార్చి 2024




## ఎల్ఆర్ఎస్‌పై సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ

- ఎలాంటి ఛార్జీలు లేకుండా ఎల్ఆర్ఎస్ అమలు చేయాలని లేఖ
- ఎల్ఆర్ఎస్ పేరుతో ప్రజలను ఎందుకు దోచుకుంటున్నారు? అని ప్రశ్న
- ఉచితంగా ఎల్ఆర్ఎస్ అమలు చేయాలి
- ఈ మేరకు మార్గదర్శకాలను విడుదల చేయాలన్న కేటీఆర్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. ఎలాంటి ఛార్జీలు లేకుండా ఎల్ఆర్ఎస్ అమలు చేయాలని అందులో పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ అంటే దోపిడీ అని గతంలో మీరే చెప్పారని... ఇప్పుడు ఛార్జీలు వసూలు చేయకూడదని రేవంత్ రెడ్డికి రాసిన లేఖలో పేర్కొన్నారు.

ఇప్పుడు ఎల్ఆర్ఎస్ పేరుతో మీరు ప్రజలను ఎందుకు దోచుకుంటున్నారు? అని ప్రశ్నించారు. ప్రజల కోరిక మేరకు ఉచితంగా ఎల్ఆర్ఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎల్ఆర్ఎస్పై గతంలో ఇచ్చిన మాటను తప్పినందుకు ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల డిమాండ్ను తమ నిరసన కార్యక్రమం, వినతి పత్రాల రూపంలో మీ ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు... డిమాండ్ మేరకు ఉచితంగా ఎల్ఆర్ఎస్ అమలు చేయాలని... ఈ మేరకు మార్గదర్శకాలను విడుదల చేయాలని ఆ లేఖలో పేర్కొన్నారు.

# ఎన్నికలప్పుడే రాజకీయాలు

- అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతాం
- పార్టీలకతీతంగా ప్రగతి పథంలో పయనిస్తాం
- స్థానిక సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉంది
- ఉప్పల్ నల్లచెరువు సీవేజీ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: జిహెచ్ఎంసి పరిధిలోని సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం కృాఎత నిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రాంత సమస్యలన్నింటిపై తనకు సంపూర్ణ అవగాహన ఉందన్నారు. ఉప్పల్ నల్లచెరువు సీవేజీ ట్రీట్మెంట్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు . ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... హైదరాబాద్ ను అంతర్జాతీయ స్థాయిలో అభివృాఎద్ధి చేసేందుకు ముందడుగు పడింది కాంగ్రెస్ హయాంలోనే అని గుర్తు చేశారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు,ఆ తరువాత అభివృాఎద్ధిపైనే మా దృాఎష్టి అని వ్యాఖ్యానించారు. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృాఎద్ధి చేయడమే లక్ష్యం అన్నారు.వచ్చే 25 ఏళ్లలో హైదరాబాద్ నగరాన్ని అభివృాఎద్ధిలో మరింత ముందుకు తీసుకెళ్లనున్నాం.వేగంగా సమస్యలు పరిష్కరించుకుంటూ అభివృాఎద్ధిలో ముందుకు సాగుతున్నాం.చెరువులు, ప్రభుత్వ స్థలాల కబ్జా విషయంలో ఎవరినీ ఉపేక్షించేది లేదు.దీనిపై సీరియస్ గా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిస్తున్నా.ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుంది అని ముఖ్యమంత్రి చెప్పారు. పార్టీలకతీతంగా అభివృాఎద్ధి పనులు చేపడతామని, బేషజాలకు వెళ్లే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అభివృాఎద్ధి చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అందరూ తమతో కలిసి రావాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, మాజీ మంత్రి మహేందర్ రెడ్డి హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి , ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రితో ఎంపీ అభ్యర్థుల భేటీ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఎంపీ అభ్యర్థులుగా ఎన్నికైన వంశీ చంద్ రెడ్డి( మహబూబ్నగర్), సురేష్ శేత్కర్ (జహీరాబాద్ ),బలరాం నాయక్ (మహబూబ్ బాద్ ) లు భేటీ అయ్యారు. తమకు అధిష్టాన వర్గం ఎంపీగా పోటీ చేసేందుకు టికెట్ ఇచ్చిన నేపథ్యంలో వారు సీఎంకు కృాఎతజ్ఞతలు తెలియజేశారు. వారి విజయాన్ని రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

### రెండు పార్లమెంటు స్థానాలు
## మాదిగలకు కేటాయించాలి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు రెండు పార్లమెంటు స్థానాలు కేటాయించాలని ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ గజ్జల కాంతం డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ రాష్ట్ర పార్లమెంటు స్థాయి మాదిగల సమ్మేళనం కరపత్రం విడుదల కార్యక్రమానికి హాజరైన గజ్జలకాంతం మాట్లాడుతూ రిజర్వెడ్ స్థానాల్లో రెండు పార్లమెంటు స్థానాలు మాదిగ సామాజిక వర్గానికి కేటాయించాలని , ఒకటి జనరల్ స్థానంలో మాదిగలకు కేటాయించాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో మాదిగలకు తీరని అన్యాయం జరిగిందని, ఈ ప్రభుత్వంలో మాదిగలకు సముచిత స్థానం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 17 పార్లమెంటు నియోజకవర్గం స్థాయి మాదిగ సమ్మేళనం ఈనెల 10వ తారీకు నుంచి ప్రారంభమవుతుందని మొదటగా జహీరాబాద్ పార్లమెంటు స్థాయి మాదిగ సమ్మేళనం ఉంటుందని. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12% రిజర్వేషన్ కల్పించాలని, తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్లో మాదిగలకు సముచిత స్థానం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త

- ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్ ఇస్తాం
- జూన్ 1వ తేదీ నుంచి కొత్త ఫిట్‌మెంట్ అమలవుతుంది
- కొత్త పీఆర్సీతో ఆర్టీసీపై ఏడాదికి రూ.418 కోట్లకు పైగా అదనపు భారం
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటోంది. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో రెండు గ్యారంటీ స్కీమ్స్ అమలు చేసిన సర్కార్.. ఇటీవల పేదలకు ఎంతగానో ఉపయోగపడే రూ.500 కే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అమలు చేసింది. ఇప్పుడు తాజాగా టీఎస్ఆర్టీసీ ఉద్యోగుల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. టీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త అందించింది. ఆర్టీసీ ఉద్యోగులకు పీఆర్సీ ప్రకటించింది. ఆర్టీసీ ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆర్టీసీ ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించామని.. జూన్ 1 నుంచి కొత్త ఫిట్‌మెంట్ అమలులోకి వస్తుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కొత్త ఫిట్‌మెంట్‌తో ఆర్టీసీకి నెలకు రూ.35 కోట్ల భారం పడనుందని చెప్పారు. 53,071 మంది ఆర్టీసీ ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని మంత్రి వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇచ్చామన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు మహాలక్ష్మి పథకం అమలుకు సిద్ధమయ్యారని... విజయవంతం చేశారని కొనియాడారు. 3 నెలల్లో 25కోట్ల మహిళలు ఇప్పటి వరకు ప్రయాణం చేశారన్నారు. అందుకు ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులకు కృాఎతజ్ఞతలు తెలిపారు. ఆర్టీసీ సంస్థ ఉద్యోగులు, కార్మికుల సంక్షేమం కోసం కొన్ని నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు.

గతంలో ప్రావిడెంట్ ఫండ్‌ను వాడుకున్నారని.. బాండ్స్ విషయంలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ఇప్పుడు 2017 పీఆర్సీని పూర్తి స్థాయిలో ఇవ్వాలని అనుకుంటున్నట్లు చెప్పారు. ఆర్టీసీ నష్టాల నుంచి ప్రాఫిట్ ఒరిఎంటేషన్ వైపుగా వెళ్తున్నామన్నారు. ఫైట్మెంట్ 21శాతం ఇవ్వాలని నిర్ణయించామని... దీనివల్ల ఏడాదికి భారం పడుతుంది.. అయినా కూడా ఇవ్వాలని ఆర్టీసీ ఉద్యోగులు కార్మికులకు సంక్షేమమే లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి చెప్పుకొచ్చారు. పేద ప్రజలకు ప్రయాణం సాధనం ఆర్టీసీ అన్నారు. ఆర్డినరీ బస్సులకు ఎక్స్‌ప్రెస్ బస్సుల కలర్స్ వేసి నడవుతున్నాం అనటం వాస్తవం కాదన్నారు.

ఆటో కార్మికులకు కొంత అన్యాయం జరిగిందని.. వారిని ఆదుకుంటామని భరోసా ఇచ్చారను. శవాల మీద పేలాలు ఏరుకునే విధంగా మాజీ మంత్రులు ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. గతంలో ఉన్న మాజీ మంత్రులు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు.. కానీ మమ్మల్ని ఆటో కార్మికులకు 15000 ఇవ్వాలని కోరుతున్నారు అంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలు చేశారు.

### కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు చూసి
## బిఆర్ఎస్ ఓర్వలేక పోతుంది

**సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి తీసుకుంటున్న ప్రజా సంక్షేమ పథకాలు చూసి బిఆర్ఎస్ నాయకులు తట్టుకోలేకపోతున్నారని సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి విమర్శించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు కూకట్ పల్లి నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ ను ప్రజలు ఆదరించారని ఈ సందర్భంగా తెలిపారు.

ఎంతోమంది బలిదానాల ఫలితంగా ఏర్పడ్డ రాష్ట్రంలో రెండు సార్లు అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ అవినీతిని మూటకట్టుకుని కుటుంబ పాలన కొనసాగించిందని ఆరోపించారు. మాజీ ఆర్థిక మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇచ్చే విషయంలో అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని అన్నారు. అధికారం కోల్పోయిన ఆవేదనలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏమి మాట్లాడుతున్నారో వాళ్లకు తెలియడం లేదని అన్నారు. రెండుసార్లు అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి అధికారం కోల్పోయి మూడు నెలలు గడవకముందే పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కరవడం ఆ రాజకీయ పార్టీ దివాలుకోరు తనానికి నిదర్శనం అన్నారు. మల్కాజ్ గిరి పార్లమెంటు రాబోయే పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ గెలుపొందడం ఖాయమన్నారు. ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్లు 14 పార్లమెంట్ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు.

## అఖండ జ్యోతి యాత్ర అపూర్వ స్వాగతం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మహాశివరాత్రి పురస్కరించుకొని శ్రీ లక్ష్మీనరసింహస్వామి 30వ అఖండ జ్యోతి యాత్ర శుక్రవారం ఉదయం 10 గంటలకు బర్కత్పురా చౌరస్తాలోని యాదగిరి భవన్ నుండి అఖండ జ్యోతి పాదయాత్ర బయలుదేరిన అఖండ జ్యోతి యాత్రకు భక్తుల నుండి అపూర్వ స్వాగతం లభిస్తోంది. అడుగడుగున నీరాజనాలు పడుతూ అఖండ జ్యోతిని దర్శనం చేసుకుంటున్నారు. ఆదివారం ఉదయం ఏడు గంటల ఘట్కేసర్ లో బయలుదేరి బీబీనగర్ రైల్వే క్రాసింగ్ పగిడిపల్లికి చేరుకుంటుంది శ్రీ రామాలయం వద్ద స్థానిక యువకుల భజన బృాఎందం వారి సాంస్కృాఎతి కార్యక్రమాలు భజన అనంతరం నల్గొండ క్రాస్ రోడ్డు వద్దకు భువనగిరి భక్త బృాఎందం వారి స్వాగతాన్ని స్వీకరిస్తారు. పురవీధుల్లో ఊరేగింపు సాగిన అనంతరం వివేరా హోటల్ వద్ద విడిది చేస్తుంది సోమవారం ఉదయం ఏడు గంటలకు కార్యక్రమంలో అఖండ జ్యోతి యాత్ర కమిటీ చైర్మన్ గా సద్ది వెంకటరెడ్డి, గౌరవ అధ్యక్షులుగా ఎంపల్లి బుచ్చిరెడ్డి, అధ్యక్షులుగా మక్కపాటి చంద్రశేఖర రావు, ఉపాధ్యక్షులుగా దుగ్యాల పవన్ కుమార్, గౌరవ సలహాదారులుగా దిడ్డి బాలాజీ, ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ లు గా కాసుల సత్యనారాయణ గౌడ్, మారం లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గుండు ముత్తయ్య గౌడ్, సహాయ కార్యదర్శిగా బీ రాకేష్ కుమార్, కోశాధికారిగా గణపతి ఆర్గనైజింగ్ సెక్రటరీగా పడాల శ్రీకాంత్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాలు అనివార్యం

- గత పదేళ్లలో ఎంతో నష్టపోయాం
- మేడ్చల్ ప్రజా దీవెన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సఖ్యత లేకపోవడంతో... గత పదేళ్లలో ఈ ప్రాంత అభివృాఎద్ధి ఆగిపోయిందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే సమస్యలను వేగంగా పరిష్కరించి.. అభివృాఎద్ధి పనులను ప్రారంభిస్తున్నాం అన్నారు. శనివారం మేడ్చల్ లో జరిగిన ప్రజాదీవెన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... ఆరు నెలల్లో ప్రభుత్వం కూలుతదని కొందరు మాట్లాడుతున్నరన్నారు. మేం అల్లాటప్పాగా అధికారంలోకి వచ్చిన వాళ్లం కాదు అని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వాన్ని కూల్చేంత మొనగాడు ఎవడైనా ఉన్నాడా? మన ప్రభుత్వాన్ని పడగొట్టాలని చూస్తే.. ఫామ్ హౌస్ గోడలే కాదు.. ఇటుకలు కూడా మిగలవు. రైతు బిడ్డ ముఖ్యమంత్రిగా ఉంటే మీ కడుపు కాలుతుందా... కళ్లు మండుతున్నాయా? ఆడబిడ్డలకు ఉద్యోగాలు ఇస్తలేరని కవిత మాట్లాడుతుంది. మేం భర్తీ చేసిన 30వేల ఉద్యోగాల్లో 43శాతం ఆడబిడ్డలకు ఉద్యోగాలు ఇచ్చాం. లెక్కలతో సహా.. పేర్లతో సహా చెప్పేందుకు మేం సిద్ధంగా ఉన్నాం.

చేతనైతే మీ అయ్యను అసెంబ్లీకి పంపించు.. లెక్కలు చెబుతాం. ధర్నా చౌక్ వద్దన్న వాళ్లు ఇవాళ సిగ్గులేకుండా వెళ్లి ధర్నా చౌక్ లో ధర్నా చేస్తుండ్రు. మంత్రివర్గంలో ఒక్క మహిళకు కూడా అవకాశం ఇవ్వకపోతే అయ్యను అడగని వాళ్లు కూడా ఇప్పుడు మహిళల గురించి మాట్లాడుతున్నారు.. లక్ష కోట్లతో కట్టిన ప్రాజెక్టు మూడేళ్లకే కూలిపోయింది. హరీష్ రావు మేడిగడ్డకు రమ్మంటే రాడు.. అసెంబ్లీలో మైక్ ఇస్తే మాట్లాడడు. పదేళ్లలో జవహర్ నగర్ డంపింగ్ యార్డు సమస్యను కూడా తీర్చలేకపోయారు. మేడ్చల్ ప్రాంతానికి ఐటీ పరిశ్రమలు రావాలి.. భూములవిలువలు పెరగాలి..ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత మీ అన్నగా నేను తీసుకుంటా.. 400 సీట్లు వస్తాయంటున్న మోదీ రాష్ట్రాల్లో పార్టీలతో ఎందుకు పొత్తులు పెట్టుకుంటుండు? ఎన్డీయేను అతుకుల బొంతగా ఎందుకు మారుస్తుండు. మోదీ పాలనకు ఇక కాలం చెల్లింది.. దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుంది. ఎన్నడు ఈ ప్రాంతానికి రాని ఈటెల ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతారు? ఈటెలను హుజూరాబాద్ లో ప్రజలు ఓడిస్తే.. ఇక్కడికి వచ్చి ఎలా గెలుస్తాననుకుంటున్నాడు? మెట్రో మేడ్చల్ కు రావాలన్నా.. ఐటీ పరిశ్రమలు రావాలన్నా... మల్కాజిగిరి పార్లమెంటులో కాంగ్రెస్ గెలవాలి. కాంగ్రెస్ గెలువుతోనే మల్కాజిగిరి పార్లమెంట్ అభివృాఎద్ధి చెందుతుందిఅని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

### మాజీ ఆర్థిక శాఖ మంత్రి మాటలను
## ఖండించిన టిపిటిఎఫ్

- మాజీ మంత్రి హరీష్ మాటలు దురదృష్టకరం
- టిపిటిఎఫ్ అధ్యక్షుడు వై అశోక్ కుమార్ ప్రధాన కార్యదర్శి పి నాగిరెడ్డి





తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఉద్యోగులకు నెల మొదటి తేదీన వేతనాలు చెల్లించడం ప్రభుత్వాల బాధ్యతని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై.అశోక్ కుమార్, పి.నాగిరెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం ఆ బాధ్యతను విస్మరించినదని ప్రస్తుతం పని చేసిన ప్రభుత్వంపై విమర్శలు చేయడం తగదని అన్నారు. నెలలో ఈ రోజున ఏ జిల్లా వారికి, ఏ ట్రెజరీ పరిధిలో వారికి జీతాలు వస్తాయో తెలియని పరిస్తితి లోకి నెట్టి వేసింది. జీతాలు సకాలంలో అందక బ్యాంక్ అప్పులకు అదనపు వడ్డీలు చెల్లించేలా చేసింది. అంతే కాకుండా ఉద్యోగులు వాళ్ళ అవసరాల కోసం వేతనాల నుండి మినహాయించి దాచుకున్న జి.పి.ఎఫ్.నిధులను, ఇన్సూరెన్స్ నిధులను వాడుకున్నదని స్పష్టం చేశారు. అనేక ఇతర బిల్లులను సప్లిమెంటరీ బిల్లులుగా మార్చి నెలల తరబడి పెండింగ్ లో ఉంచింది. మూడు డి.ఏ లను పెండింగ్ లో ఉంచి కనీసం ఎన్నికల ముందు కూడా విడుదల చేయలేదన్నారు.

ఇలాంటి పరిస్థితిలో ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు, ప్రభుత్వం ఉద్యోగులకు ఒకటో తేదీన వేతనాలు చెల్లించడాన్ని తప్పు బడుతు మాజీ ఆర్థిక శాఖా మంత్రి మాట్లాడటాన్ని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఖండిస్తోందన్నారు. ఉద్యోగ ఫ్రెండ్లీ ప్రభుత్వం అని ప్రకటించిన వారు ప్రభుత్వంలో ఉన్నప్పుడు సకాలంలో చెల్లించక పోగా, ఇచ్చిన ప్రభుత్వాన్ని తప్పుబట్టడం సరియైనది కాదని, రైతులకు చెల్లించాలని డిమాండ్ చేయడంలో తప్పులేదు.కానీ ఉద్యోగుల వేతనాలు నిలిపి వేసి చెల్లించాలని డిమాండ్ సరియైనది కాదు. ఇప్పటికైనా ఉద్యోగుల పట్ల సానుకూల వైఖరిని ప్రదర్శించాలని పత్రిక ముఖంగా వారిని కోరనైనది. ఈ ప్రభుత్వం ఏర్పడ్డప్పటి నుండి నెలలో ఐదవ తేదీ వరకు వేతనాలు చెల్లిస్తున్ననందుకు ప్రభుత్వానికి కృాఎతజ్ఞతలు తెలిపారు. అలాగే పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందే ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న బిల్లులను 4 డి ఎ లను కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో ప్రకటించిన విధంగా తక్షణమే విడుదల చేస్తు ఉత్తర్వులు జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# కాంగ్రెస్‌కు సవాలే

- 17 ఎంపీ సీట్లలో బీసీలకు ఎన్ని..?
- ఇప్పటికే నాలుగు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన అధిష్టానం
- 3 జనరల్ సీట్లలో రెడ్డిలకు 2, బీసీలకు ఒక్కటే
- 20వ తేదీ తర్వాత జరిగే సమావేశంలోనే మిగతా అభ్యర్థుల ఖరారు
- బీజేపీ ప్రకటించిన 9 స్థానాల్లో బీసీలకు 4 సీట్లు
- బీఆర్ఎస్ జాబితా త్వరలో విడుదల చేస్తామంటున్న గులాబీ బాస్
- 10 సీట్లు కేటాయించాలని బీసీల డిమాండ్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీకి త్వరలో జరుగనున్న లోక్‌సభ ఎన్నికలు సవాల్‌గా మారాయి. రాష్ట్రంలోని 17లోక్‌సభ స్థానాలు ఉండగా.. కాంగ్రెస్ అధిష్టానం ఇప్పటికే 4 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. 3 జనరల్ కాగా..ఒకటి రిజర్వ్‌డ్ సీటు. కాంగ్రెస్ ప్రకటించిన 3 జనరల్ సీట్లలో ఒక్క బీసీకి మాత్రమే అవకాశం కల్పించారు. తెలంగాణలో బీఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడిన కాంగ్రెస్ అదేఊపును కొనసాగించాలని చూస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఆశలు నెరవేరాలంటే..రాష్ట్రంలో 56శాతం గల బీసీల మద్దతు కూడగట్టాల్సిందే. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సామాజిక వర్గానికే పెద్దపీట వేస్తున్న విషయం విధితమే. గత 3 నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచిన 64 మంది ఎమ్మెల్యేలలో బీసీలు 22 మంది. రేవంత్ మంత్రి వర్గంలో కూడా కేవలం ఇద్దరు బీసీలే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇప్పటికే బీసీలను రాజకీయంగా ఎదుగనీయకుండా అణచివేస్తున్నారని బీసీ సంఘాలు ఆరోపిస్తున్నాయి. బీసీలకు 50శాతం సీట్లు కేటాయించాలని బీసీలు డిమాండ్ చేస్తున్నారు. మరో నెలలో జరుగనున్న లోక్‌సభ ఎన్నికలకు అన్ని పార్టీలు తమ అభ్యర్థుల ఎంపిక ఖసరత్తును చేపట్టాయి. బీజేపీ ప్రకటించిన తొలిజాబితాలో తెలంగాణ నుంచి 9మంది అభ్యర్థులను ఖరారు చేసింది. అందులో బీసీలకు 4 స్థానాలను కేటాయించింది.

అలాగే బీఆర్ఎస్ తమ అభ్యర్థుల జాబితాను త్వరలో ప్రకటించనున్నట్లు ఆ పార్టీ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. ఇప్పటికే నాలుగు లోక్‌సభ స్థానాలకు మాత్రమే అభ్యర్థులను ప్రకటించిన ఏఐసీసీ, తెలంగాణలోని మిగిలిన స్థానాలకు ఈ నెల 20వ తేదీ తర్వాతే లైన్‌క్లియర్ చేయనున్నట్టు తెలుస్తోంది. ఈనెల 11 లేదా 14, 15 తేదీల్లో మరోమారు కేంద్ర ఎన్నికల కమిటీ (సీఈసీ) భేటీ జరిగే అవకాశమున్నా ఆ భేటీలో తెలంగాణ అభ్యర్థులపై చర్చ ఉండకపోవచ్చని సమాచారం. తదుపరి భేటీలో తెలంగాణలోని మిగిలిన అభ్యర్థిత్వాలపై చర్చించి నిర్ణయం తీసుకుంటారని, ఈ భేటీ ఈ నెల 20 తర్వాత జరిగే అవకాశముందని గాంధీభవన్ వర్గాలంటున్నాయి. ఇటీవల జరిగిన సీఈసీ భేటీ ఎజెండాలో రాష్ట్రం నుంచి 9 పార్లమెంటు స్థానాలపై నిర్ణయం తీసుకునే అంశం ఉన్నప్పటికీ, కేవలం ఐదింటిపైనే చర్చించారని తెలిసింది. కానీ అనూహ్యంగా నాలుగింటిని మాత్రమే ఏఐసీసీ ప్రకటించింది. చేవెళ్ల నుంచి సునీతా మహేందర్‌రెడ్డి అభ్యర్థిత్వం కూడా ఖరారైందని, మలి జాబితాలో ఆమె పేరు ప్రకటిస్తారని తెలుస్తోంది. తాజాగా ప్రకటించిన నాలుగు స్థానాల్లో ఒకటి రిజర్వ్‌డ్ కాగా, మూడు జనరల్ స్థానాలు. ఇందులో మహబూబాబాద్ (ఎస్టీ) నుంచి పాతకాపు పోరిక బలరాం నాయక్‌కే మరోమారు అవకాశమిచ్చారు. ఇక్కడ టికెట్ కోసం విజయాబాయి, బెల్లయ్య నాయక్‌లు శతవిధాలా ప్రయత్నించినా హైకమాండ్ బలరాం నాయక్‌వైపే మొగ్గుచూపింది. ఇక మహబూబ్‌నగర్‌లో అందరూ ఊహించినట్టుగానే వంశీచంద్‌రెడ్డి పేరు ఖరారయింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కుదిరిన ఒప్పందం మేరకు జహీరాబాద్ స్థానాన్ని బీసీ నేత సురేశ్ షెట్కార్‌కు కేటాయించారు. మరోవైపు నల్లగొండలో సీనియర్ నేత జానారెడ్డి మరోమారు తన పట్టు నిలువుకున్నారు. ఈ స్థానం విషయంలో చాలా ఊహాగానాలు వచ్చినప్పటికీ తన కుమారుడు రఘువీర్‌కు టికెట్ ఇప్పించుకోవడంలో జానా సఫలీకృతులు కావడం గమనార్హం. ఇక, నాలుగు ప్రకటిత స్థానాల్లో రెండు రెడ్డి సామాజిక వర్గానికి, ఒకటి బీసీకి, మరొకటి ఎస్టీకి కేటాయించారు. కాంగ్రెస్ పార్టీ మలి విడత జాబితాలో బీసీలకు సరియైన ప్రాతినిధ్యం కల్పించని యెడల ఆ పార్టీకి చుక్కలు చూపిస్తామని బీసీ సంఘాలు హెచ్చరిస్తున్నాయి.



## సీఎం సీఎం అని అరిచిన ఓ కాపులారా...
## అంటూ మంత్రి అంబటి ఆసక్తికర వ్యాఖ్యలు

ఏపీ మంత్రి అంబటి రాంబాబు టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కల్యాణ్ లపై విమర్శనాస్త్రాలు సంధించారు. సీఎం సీఎం అని అరిచిన ఓ కాపులారా... అంటూ అంబటి ఆసక్తికర ట్వీట్ చేశారు. సీఎం అంటే చీఫ్ మినిస్టరా? సీఎం అంటే సెంట్రల్ మినిస్టరా? సీఎం అంటే చంద్రబాబు మనిషా? సీఎం అంటే చీటింగ్ మనిషా? అంటూ అంబటి కాపు వర్గాన్ని ప్రశ్నించారు. అంతేకాదు, గత ఎన్నికల సమయంలో చంద్రబాబు ఓ సభలో చేసిన వ్యాఖ్యల వీడియోను కూడా మంత్రి అంబటి రాంబాబు పోస్టు చేశారు. మోదీ వస్తే ముస్లింల మీద, క్రైస్తవుల మీదా దాడులు జరుగుతాయని చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో వ్యాఖ్యలు చేసినట్టు ఆరోపించారు.

## ఆలోచించాల్సిన సమయం కాదిది..
## నాయకుడి ఆదేశాలని ఆచరణలో పెట్టాల్సిన సమయమిది

అమరావతి: ఆలోచించాల్సిన సమయం కాదిది.. నాయకుడి ఆదేశాలని ఆచరణలో పెట్టాల్సిన సమయమని జనసేన శ్రేణులకు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు సూచించారు. ఈ మేరకు శనివారం ఆయన ట్వీట్ చేశారు. సందిగ్ధాల సమయం కాదిది.. సమరానికి సిద్ధం కావాల్సిన సమయం. విమర్శ, విభేదాలకు సమయం కాదిది.. విజ్ఞతతో విజయ దుందుభి మోగించాల్సిన సమయం. శత్రువు మాయలో పడి నాలుగేళ్ల దగా మర్చిపోతున్నావ్.. తీర్చుకోవాల్సిన పగా మర్చిపోతున్నావ్. నిర్లక్ష్యం వీడు.. నిజాన్ని చూడు. నమ్మి నాయకుడి నిర్ణయాలతో నిలబడు. సేనా.. సిద్ధం సిద్ధం అన్నోళ్లకి ఈసారి ఇద్దాం మర్చిపోలేని యుద్ధం అని పేర్కొన్నారు.

# భారత ప్రజలారా క్షమించండి

- భారత హెలికాప్టర్, సిబ్బందిపై పూర్తి నియంత్రణ మాదే
- భారత్‌తో వివాదం తమపై ఎంతో ప్రభావం చూపింది
- మరీ ముఖ్యంగా పర్యాటక రంగాన్ని దెబ్బతీసింది
- దౌత్య వివాదంపై మాజీ అధ్యక్షుడు మహమ్మద్ నషీద్



దిల్లీ: భారత్‌తో దౌత్యవివాదం వల్ల చోటుచేసుకుంటున్న పరిణామాలపై మాల్దీవుల మాజీ అధ్యక్షుడు మహమ్మద్ నషీద్ ఆందోళన వ్యక్తం చేశారు. తమ దేశ ప్రజల తరఫున భారత్‌కు క్షమాపణలు తెలియజేశారు. మనదేశంలో పర్యటించిన సందర్భంగా ఆయన ఈ విధంగా స్పందించారు. ఈ దౌత్యవివాదం, బాయ్‌కాట్ పిలుపు వల్ల మాల్దీవులపై తీవ్ర ప్రభావం పడింది. ఈ పరిణామాలతో ఆందోళన చెందాను. దీనిపై మాల్దీవుల ప్రజల తరఫున క్షమాపణలు చెప్తున్నాను. ఈ సెలవులకు భారతీయులు మా దేశం రావాలని కోరుకుంటున్నాం. ఎప్పటిలాగే మా ఆతిథ్యం ఉంటుంది. దానిలో ఎలాంటి మార్పు ఉండదు అని నషీద్ మీడియా వేదికగా క్షమాపణలు చెప్పారు. భారత దళాలు మా దేశం విడిచివెళ్లాలని అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు కోరినప్పుడు.. భారత్ బాధ్యతాయుతంగా వ్యవహరించింది. తన బలాన్ని ప్రదర్శించాలని అనుకోలేదు. సరే, చర్చిద్దాం అంటూ సంయమనం పాటించింది అని కొనియాడారు. అలాగే ఇటీవల మాల్దీవులు-చైనా మధ్య జరిగిన సైనిక సహకార ఒప్పందం గురించి మాట్లాడారు. రబ్బర్ బుల్లెట్లు, టియర్ గ్యాస్ వంటి కొన్ని పరికరాలను ముయిజ్జు కొనుగోలు చేయాలనుకుంటున్నారని భావిస్తున్నాను. అవి అవసరమని ప్రభుత్వం భావించడం దురదృష్టకరం అని వ్యాఖ్యానించారు.

ప్రధాని మోదీ కొద్దినెలల క్రితం లక్షద్వీప్‌లో పర్యటించడంపై మాల్దీవుల నేతలు చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. దాంతో భారత్ నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. బాయ్‌కాట్ మాల్దీవులు హ్యాష్‌ట్యాగ్‌తో నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత వివాదం నడుస్తున్నా.. చైనా అనుకూలనేతగా పేరున్న కొత్త అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు డ్రాగన్ దగ్గరవుతున్నారు. కొద్దిరోజుల క్రితం ఈ రెండు దేశాల మధ్య సైనిక సహకారంపై ఒప్పందం జరిగింది. మాల్దీవులకు ఉచితంగా సైనిక పరికరాలను అందించేందుకు చైనా ముందుకొచ్చింది. ఇక,మే 10 తర్వాత భారత్‌కు చెందిన ఒక్క మిలిటరీ సిబ్బంది కూడా తమ భూభాగంలో ఉండకూదని అన్నారు. కనీసం సివిల్ డ్రెస్సుల్లో కూడా ఇక్కడ సంచరించొద్దంటూ నోరుపారేసుకున్నారు. ఆయన తీరును విపక్ష నేతలు తీవ్రంగా ఖండిస్తున్నారు. భారత ప్రజలతో తమ బంధం రాజకీయాలకు అతీతమని అక్కడి పర్యటక సంఘాలు స్పందించిన సంగతి తెలిసిందే.

## నేత్రపర్వంగా శ్రీశైల మల్లన్న రథోత్సవం



శ్రీశైలం,మేజర్ న్యూస్: శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీశైలంలో మల్లన్న, భ్రమరాంబదేవి పెళ్లి వేడుకలు శనివారం తెల్ల వారుజామున కనులపండువగా జరిగాయి. సాయంత్రం రథోత్సవం వైభవంగా నిర్వహించారు. రథశాల వద్ద అర్చకులు రథాంగ దేవతాపూజ,రథాంగ దేవతా హోమం,బలిసమర్పణ క్రతువులు నిర్వహించారు. అనంతరం ఉభయ దేవాలయ ప్రాంగణంలో విశేష పూజలు, అర్చనలు, హారతులు అందుకున్న ఉత్సవమూర్తులను వెండి పల్లకిలో తోడ్కొని భాజాభజంత్రీలు, మంగళవాయిద్యాల నడుమ రథం వద్దకు చేర్చారు.రథంపై ఆదిష్ఠింపజేసి సాత్వికబలిగా కొబ్బరి,గుమ్మడికాయలను సమర్పించారు. అనంతరం ఓంకార ధ్వనుల మధ్య భక్తులు రథాన్ని ముందుకు లాగారు.రథం ముందు నందికోలలు ఆడించారు. ఢమరుకలు మోగించారు. రథోత్సవం ముందు నిర్వహించిన పలు కార్యక్రమాలు అలరించాయి. రథోత్సవం అనంతరం ఆలయం వెలుపల ఈశాన్య భాగంలో ఉన్న పుష్కరిణిలో ఉత్సవమూర్తులకు తెప్పోత్సవం నిర్వహించారు. ఉత్సవమూర్తులను మంగళవాయిద్యాల నడుమ పుష్కరిణి వద్దకు తోడ్కొని వచ్చారు.అనంతరం స్వామి, అమ్మవార్లకు పూజాదికాలు జరిపి తెప్పోత్సవం నిర్వహించారు.ఈ రథోత్సవంలో దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ రెడ్డివారి చక్రపాణి రెడ్డి,ఈవో పెద్దిరాజు,పలువురు ట్రస్ట్ బోర్డు సభ్యులు,ఆర్డిఓ దాస్, దేవస్థానం అధికారులు,అర్చక స్వాములు, వేద పండితులు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సీట్ల సర్దుబాటుపై స్పష్టత వచ్చింది

- మా మధ్య ఎలాంటి గందరగోళం లేదు
- 30 అసెంబ్లీ, 8 పార్లమెంట్ స్థానాలు ఇస్తున్నాం
- ఆర్థిక విధ్వంసం నుంచి కోలుకోవడానికి కేంద్రంతో కలిసి నడుస్తాం
- 17న చిలకలూరిపేటలో 3 పార్టీల ఉమ్మడి భారీ బహిరంగ సభ
- ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు
- తెదేపా అధినేత చంద్రబాబు ప్రకటన



దిల్లీ: భాజపా, జనసేన పొత్తుతో ఎన్నికలకు వెళ్తున్నామని తెదేపా అధినేత చంద్రబాబు స్పష్టం చేశారు. పార్టీ ముఖ్యనేతలతో శనివారం దిల్లీ నుంచి ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఐదేళ్లలో జగన్ రాష్ట్రాన్ని దివాలా తీయించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రానికి కేంద్ర సహకారం అవసరం. ఆర్థిక విధ్వంసం నుంచి కోలుకోవడానికి కేంద్రంతో కలిసి ఉండాలి. రాష్ట్ర ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకునే పొత్తు పెట్టుకున్నాం. పొత్తులో భాగంగా ఎవరికైనా సీటు రాకుంటే నిరుత్సాహపడొద్దు. సీనియర్లు బాధ్యత తీసుకుని పొత్తు అవసరాన్ని నేతలకు వివరించాలి. సీట్ల సర్దుబాటుపై చర్చలు జరిగాయి.. స్పష్టత వచ్చింది. పోటీ చేసే స్థానాలపై మరో సమావేశం తర్వాత నిర్ణయం ఉంటుంది. మా మధ్య ఎలాంటి గందరగోళం లేదు అని తెలిపారు.

***ఉమ్మడి బహిరంగ సభకు ప్రధాని మోదీ..***

ఈనెల 17న చిలకలూరిపేటలో నిర్వహించే 3 పార్టీల ఉమ్మడి బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొంటారని చెప్పారు. ప్రధాని షెడ్యూల్‌లో మార్పులు ఉంటే 18న సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని నేతలకు సూచించినట్టు తెలుస్తోంది. పొత్తులో భాగంగా భాజపా, జనసేనకు 30 అసెంబ్లీ, 8 పార్లమెంట్ స్థానాలు ఇస్తున్నామని, ఏ పార్టీ ఏ స్థానంలో పోటీ చేస్తుందో రెండజుల్లో వెల్లడిస్తామని చంద్రబాబు చెప్పినట్టు సమాచారం.

## అమిత్ షా కోసం ఢిల్లీలో
## చంద్రబాబు పడిగాపులు కాశారు : కేశినేని నాని



టీడీపీ అధినేత చంద్రబాబుపై వైసీపీ నేత, ఎంపీ కేశినేని నాని మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. చంద్రబాబు పచ్చి మోసగాడని అన్నారు. మూడు రోజుల నుంచి కేంద్ర హోంమంత్రి అమిత్ షా కోసం ఢిల్లీలో చంద్రబాబు పడిగాపులు కాశారని ఎద్దేవా చేశారు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టారని మండిపడ్డారు. టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల పొత్తుతో ఒరిగేది ఏమీ లేదని కేశినేని నాని అన్నారు. ఎంత మంది కలిసొచ్చినా ముఖ్యమంత్రి జగన్ ను ఓడించడం కల అని చెప్పారు. వైసీపీ 175కి 175 స్థానాలను గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. జగన్ దెబ్బకు చంద్రబాబు మైండ్ బ్లాక్ అయిందని అన్నారు. జనసైనికుల ఆత్మాభిమానాన్ని నారా లోకేశ్ వద్ద పవన్ కల్యాణ్ తాకట్టు పెట్టారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో వార్ వన్ సైడేనని అన్నారు. టీడీపీ, జనసేనలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని చెప్పారు. జగన్ అందించిన సంక్షేమమే వైసీపీకి ఘన విజయాన్ని అందిస్తుందని నాని అన్నారు.

## చంద్రబాబు, పవన్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా



దిల్లీ: ఎన్డీఏలో చేరాలన్న తెదేపా, జనసేన పార్టీల నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఎక్స్(ట్విటర్) వేదికగా వెల్లడించారు. తెదేపా అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. దేశాభివృద్ధికి మూడు పార్టీలు కట్టుబడి ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, ప్రజల మేలు కోసం కలిసి పనిచేస్తాం అని తెలిపారు. పొత్తులపై తెలుగుదేశం, భాజపా, జనసేన పార్టీలు ఉమ్మడి ప్రకటన విడుదల చేశాయి. మోదీ నాయకత్వంలో మూడు పార్టీలు కలిసి పనిచేస్తాయి. దేశ ప్రగతికి, ఏపీ ప్రజల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నాయి. దేశాభివృద్ధికి మోదీ పదేళ్లుగా అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారు. మా పొత్తు.. ఏపీ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు దోహదపడుతుంది. భాజపా, తెదేపా మధ్య స్నేహం ఈనాటిది కాదు. 1996లోనే తెదేపా ఎన్డీఏలో చేరింది. వాజ్‌పేయీ, మోదీ ప్రభుత్వంలో కలిసి విజయవంతంగా పనిచేసింది. 2014 ఎన్నికల్లో తెదేపా, భాజపా కలిసి పోటీ చేశాయి. ఆ ఎన్నికల్లో జనసేన తనవం తు మద్దతు ఇచ్చింది అని ప్రకటనలో పేర్కొన్నారు.

# నేడు ఉమ్మడి అనంతపురం జిల్లాలో నారా లోకేశ్ 'శంఖారావం'

- రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో నారా లోకేశ్ శంఖారావం
- యువగళం పాదయాత్రలో కవర్ చేయని ప్రాంతాల్లో శంఖారావం యాత్ర
- పార్టీ శ్రేణులతో సమావేశాలు, ముఖాముఖి కార్యక్రమాలు
- ఇది రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయే పొత్తు
- టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య పొత్తు ఖరారు
- ఉమ్మడి ప్రకటన చేసిన మూడు పార్టీల అధినేతలు
- రాష్ట్ర చరిత్రలో ఈ పొత్తు మేలి మలుపు అన్న నారా లోకేశ్



టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర నిర్వహించిన సంగతి తెలిసిందే. ఆ పాదయాత్రలో వెళ్లని కొన్ని ప్రాంతాల్లో లోకేశ్ శంఖారావం పేరిట పర్యటనలు చేపట్టారు. ఇందులో భాగంగా రేపు (మార్చి 10) ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉరవకొండ, రాయదుర్గం, కల్యాణదుర్గం నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. పార్టీ శ్రేణులతో సమావేశాలు, కార్యకర్తలతో ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు రేపటి శంఖారావం షెడ్యూల్ విడుదలైంది.

***ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గం***
***(భారత్ పెట్రోలియం, లత్తవరం, ఉరవకొండ మండలం)***

ఉదయం

10.00 అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గం టీడీపీ అధ్యక్షుడు కాలవ శ్రీనివాసులు ప్రసంగం.
10.05 ఉమ్మడి అనంతపురం జిల్లా జనసేన అధ్యక్షుడు టీసీ వరుణ్ ప్రసంగం.
10-15 బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ, మన టీడీపీ యాప్ లో ప్రతిభ కనబర్చిన వారికి లోకేశ్ అభినందన.
10.32 ఉరవకొండ నియోజకవర్గ జనసేన సమన్వయకర్త గౌతమ్ ప్రసంగం.
10.34 ఉరవకొండ నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ పయ్యావుల కేశవ్ ప్రసంగం.
10.36 ఉరవకొండ నియోజకవర్గ శంఖారావం సభలో లోకేశ్ ప్రసంగం.
10.56 పార్టీ కేడర్ తో లోకేశ్ ముఖాముఖి.
11.26 పార్టీ కేడర్ కు లోకేశ్ చేతుల మీదుగా సూపర్-6 కిట్ల అందజేత.
11.28 పార్టీ కేడర్ తో ప్రతిజ్ఞ చేయించనున్న లోకేశ్.
11.29 పార్టీ కేడర్ తో లోకేశ్ గ్రూప్ సెల్ఫీ.
12.50 లోకేశ్ రాయదుర్గం చేరిక.
1.00 రాయదుర్గం నియోజకవర్గంలో భోజన విరామం.

***రాయదుర్గం నియోజకవర్గం***
***(రాయల్ డిగ్రీ కాలేజ్, కనేకల్ రోడ్, రాయదుర్గం)***

మధ్యాహ్నం

2.30 అనంతపూర్ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు కాలవ శ్రీనివాసులు ప్రసంగం. 2.35 ఉమ్మడి అనంతపురం జిల్లా జనసేన అధ్యక్షుడు టీసీ వరుణ్ ప్రసంగం.
2-45 బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ, మన టీడీపీ యాప్ లో ప్రతిభ కనబర్చిన వారికి లోకేశ్ అభినందన.
3.02 రాయదుర్గం నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కే.మంజనాథ్ గౌడ ప్రసంగం.
3.04 రాయదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ కాలవ శ్రీనివాసులు ప్రసంగం.
3.06 రాయదుర్గం నియోజకవర్గ శంఖారావం సభలో లోకేశ్ ప్రసంగం.
3.26 పార్టీ కేడర్ తో లోకేశ్ ముఖాముఖి.
3.54 పార్టీ కేడర్ కు లోకేశ్ చేతులమీదుగా సూపర్-6 కిట్ల అందజేత.
3.58 పార్టీ కేడర్ తో ప్రతిజ్ఞ చేయించనున్న లోకేశ్.
3.59 పార్టీకేడర్ తో లోకేశ్ సెల్ఫీ.
5.00 లోకేశ్ కల్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గానికి చేరిక.

***కల్యాణదుర్గం నియోజకవర్గం***
***(గరుడవురం రోడ్, కల్యాణదుర్గం)***

సాయంత్రం

5.00 అనంతవురం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు కాలవ శ్రీనివాసులు ప్రసంగం.
5.05 ఉమ్మడి అనంతవురం జిల్లా జనసేన అధ్యక్షుడు టీసీ వరుణ్ ప్రసంగం.
5-15 బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ, మన టీడీపీ యాప్ లో ప్రతిభ కనబర్చిన వారికి లోకేశ్ అభినందన.
5.32 కల్యాణదుర్గం నియోజకవర్గ జనసేన సమన్వయకర్త బాల్యం రాజేశ్ ప్రసంగం.
5.34 కల్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇన్ చార్జ ఏ.సురేంద్ర బాబు ప్రసంగం.
5.36 కల్యాణదుర్గం నియోజకవర్గ శంఖారావంలో లోకేశ్ ప్రసంగం.
5.56 పార్టీ కార్యకర్తలతో లోకేశ్ ముఖాముఖి.
6.26 పార్టీ కేడర్ కు సూపర్ సిక్స్ కిట్ల అందజేత.
6.28 టీడీపీ కార్యకర్తలతో లోకేశ్ ప్రతిజ్ఞ.
6.29 పార్టీ కేడర్ తో లోకేశ్ గ్రూప్ సెల్ఫీ.
6.30 రోడ్డుమార్గం ద్వారా అనంతపూర్ అర్బన్ నియోజకవర్గానికి ప్రయాణం
7.45 అనంతవురం శివార్లలోని రుద్రంపేట చేరుకుని, అక్కడ బస చేస్తారు.

టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కల్యాణ్ ఢిల్లీలో పర్యటించి ఎట్టకేలకు బీజేపీతో పొత్తును సాధించారు. పొత్తుపై బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలు ఉమ్మడి ప్రకటన చేశాయి. పొత్తు కుదిరిన నేపథ్యంలో, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ స్పందించారు. ఆంధ్రప్రదేశ్ ను మళ్లీ అభివృద్ధి పథంలోకి నడిపించేందుకు టీడీపీ, జనసేన, బీజేపీ అనే మూడు శక్తులు ఏకమయ్యాయని పేర్కొన్నారు. చరిత్రలో ఎన్నడూ లేనంతగా గత ఐదేళ్లుగా చీకటిలో మగ్గిపోయిన రాష్ట్రానికి ఈ పొత్తు ఒక ముఖ్యమైన ఘట్టం అని అభివర్ణించారు. ఈ పొత్తు చరిత్రలో నిలిచిపోతుందని నారా లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవితకు, ప్రజల జీవితాలకు ఇదొక సానుకూల మేలి మలువు అని వివరించారు.

## దస్తగిరి కుటుంబ సభ్యులపై దాడి హేయమైన చర్య



వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వులివెందుల నుంచి పోటీ చేస్తానని ప్రకటించిన దస్తగిరి కుటుంబ సభ్యులపై దాడిని 'జై భీమ్ భారత్' పార్టీ చీఫ్ జడ శ్రావణ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. ఇది వైఎస్ జగన్మోహన్ రెడ్డి, అవినాష్ రెడ్డి కిరాతక చర్యలకు మరో సాక్ష్యం అని వ్యాఖ్యానించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... వులివెందుల నుంచి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై పోటీ చేసే మొనగాడా అంటూ దస్తగిరి తండ్రిపై విచక్షణారహితంగా దాడి చేసి చంపటానికి వైసీపీ గుండాలు ప్రయత్నించారని అన్నారు. దస్తగిరి పోటీలో నుంచి విరమించుకోకపోతే కుటుంబం మొత్తాన్ని హతమారుస్తామంటూ హెచ్చరించారని తెలిపారు.శుక్రవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో వులివెందుల మండలం నమాలగుండు గ్రామంలో మాటు వేసి మరీ వైఎస్ అవినాశ్ రెడ్డి గుండాలు దాడి చేశాయని ఆయన ఆరోపించారు. జగన్పై వులివెందుల నుంచి పోటీ చేస్తానని ఇప్పటికే దస్తగిరి ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అనంతరం గత వారం జై భీమ్ రావ్ భారత్ పార్టీలో దస్తగిరి చేరారన్నారు. దస్తగిరి అభ్యర్థిత్వంపై ఏమీ చేయలేని వైఎస్ అవినాశ్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి.. దస్తగిరి కుటుంబ సభ్యులపై దాడి చేయడం అనేది హేయమైన చర్యగా అభివర్ణించారు. తక్షణమే దస్తగిరి కుటుంబ సభ్యులందరికీ భద్రత కల్పించాలని శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. అలాగే దస్తగిరి కుటుంబంపై జరిగిన దాడిపై ఈ 12న సీబీఐ కోర్టులో పిటిషన్ వేస్తామన్నారు. అవినాశ్ రెడ్డి బెయిల్ క్యాన్సిల్ చేయవలసిందిగా న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు. తాజాగా జరిగిన ఘటనలో జగన్మోహన్ రెడ్డి, వైఎస్ భారతి హస్తం ఉందని ఆరోపించారు.

## కేంద్ర ఎన్నికల కమిషనర్
## అరుణ్ గోయల్ రాజీనామా
### ఆమోదం తెలిపిన రాష్ట్రపతి

న్యూఢిల్లీ: భారత ఎన్నికల కమిషనర్ లలో ఒకరైన అరుణ్ గోయల్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయల్ తన పదవికి రాజీనామా చేశారు. దేశంలో కీలకమైన సార్వత్రిక ఎన్నికలు 2024కు కొన్ని రోజుల ముందు ఆయన బాధ్యతల నుంచి తప్పుకోవడం హాట్ టాపిక్ గా మారింది. అరుణ్ గోయల్ రాజీనామాకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. దాంతో తక్షణమే ఇది అమలులోకి వస్తుందని కేంద్ర న్యాయశాఖ మంత్రి ఓ ప్రకటనలో పేర్కొంది. 2027 వరకు పదవీకాలం ఉన్నప్పటికీ, లోక్ సభ ఎన్నికలకు కొన్ని రోజుల ముందు ఆయన రాజీనామా చేయడం దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. అరుణ్ గోయల్ రాజీనామాతో ఇప్పుడు కేవలం ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ మాత్రమే బాధ్యతలు నిర్వర్తించనున్నారు.

# చంద్రబాబు ఢిల్లీలో మోకరిల్లారు

విశాఖపట్నం: ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఎదుర్కొనలేక ప్రతిపక్ష పార్టీలు ఏకమై ఎన్నికల బరిలోకి దిగుతున్నాయని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్అన్నారు. వైసీపీ ఉమ్మడి విశాఖ జిల్లాల డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్ గుడివాడ అమర్నాథ్ శనివారం మీడియాతో మాట్లాడారు. ఈ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తే ఓడిపోవడం ఖాయమని చంద్రబాబు )కు తెలుసునని, అందుకే పొత్తుల కోసం వెంపర్లాడుతున్నాడని విమర్శించారు. చంద్రబాబు 2019 మినహా మిగతా అన్ని ఎన్నికల్లోను వివిధ పార్టీలతో పొత్తు పెట్టుకున్నారని, ఆయనకు పొత్తులు కొత్త కాదన్నారు.దేశమంతా ఎన్నికలకు సిద్ధం, పొత్తుల కోసం చంద్రబాబు సిద్ధం ఎన్నికల సంగ్రామానికి రాష్ట్రాలు, దేశం సిద్ధమవుతుంటే.. చంద్రబాబు మాత్రం పొత్తుల కోసం ఎక్కే గడప దిగే గడప అన్న చందంగా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. త్వరలో జరగనున్న ఎన్నికలకు మేము సిద్ధం అని సీఎం జగన్ ధైర్యంగా చెబుతుంటే, చంద్రబాబు మాత్రం కేంద్ర మంత్రి అమిత్ షా ఇంటిదగ్గర తాను సిద్ధం అని చెప్పుకుంటు న్నాడని మంత్రి అమర్నాథ్ వ్యాఖ్యానించారు. జగన్‌కు ఓటేస్తే బీజేపీకి ఓటు వేసినట్టే అని గతంలో విమర్శించిన చంద్రబాబు ఇప్పుడు వారితో పెట్టుకున్న పొత్తుపై ప్రజలకు ఏం సమాధానం చెబుతాడని ప్రశ్నించారు. బీజేపీకి, వైసిపికి మధ్య అక్రమ సంబంధాలు ఉన్నాయ ంటూ బాబు నిరంతరం తప్పుపడుతూ వచ్చారు. బీజేపీ, వైసీపీకి ప్రభుత్వాల మధ్య ఉన్న సంబంధాలే ఉన్నాయి తప్ప, వ్యక్తిగత సంబంధాలు లేవని జగన్ ప్రజల సాక్షిగా, ప్రధాని మోదీకి చెప్పిన విష యం చంద్రబాబుకు గుర్తులేదా?. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశాన్ని తమ మీద నెట్టే యాలని చంద్ర బాబు చూశాడని, ఈ విషయంలో ఇప్పుడు చంద్రబాబు ఏం చెప్తారు. విభజన అంశాల మీద చంద్ర బాబు ప్రజలకు ఇప్పుడు సమాధానం చెప్ప గలరా?. కాంగ్రెస్ పార్టీతో సంబంధం పెట్టుకున్న చంద్రబాబు, ఇప్పుడు బిజెపితోను, ప్రాంతీయ పార్టీలతోనూ పొత్తు పెట్టుకోవడాన్ని చూస్తే ఆయనలో ఓటమి భయం స్పష్టమవు తుందని మంత్రి అమర్నాథ్ అన్నారు. తెలుగు వారి ఆత్మగౌరవం కోసం ఎన్టీఆర్ ఆనాడు ఢిల్లీ పెద్దలను ఎదిరిస్తే, నేడు చంద్ర బాబు వాళ్ళ ముందు మోకరిల్లడం ప్రజలు హర్షించరని అమర్నాథ్ అన్నారు.

## అయ్యా చెల్లుబోయిన గారు... మీ మాటలు రూరల్‌లో చెల్లు బాటు కావు



టీడీపీ సీనియర్ నేత, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణపై ధ్వజమెత్తారు. చెత్త మంత్రి గారూ... శిలాఫలకాలైతే వేశారు కానీ పనులు ఎప్పుడు చేస్తారు? అని నిలదీశారు. పనికిమాలిన శిలాఫలకాలు ఎందుకు మంత్రి గారూ? ఎన్నికల ముందు డ్రామాలు ఆడతారా? అని మండిపడ్డారు. నెల రోజులుగా ధవళేశ్వరం చుట్టూ తిరుగుతున్నావు... వాగ్దానాల మీద వాగ్దానాలు చేస్తున్నావు... ఒక్కటైనా అమలైందా? కనీసం చెత్త కూడా తీయించలేని నువ్వు చెత్త మంత్రిగా మిగిలిపోతావు అంటూ ఘాటుగా విమర్శించారు. అయ్యా చెల్లుబోయిన గారూ... మీ మాటలు రూరల్ లో చెల్లుబాటు కావు... మీకు ప్రజలు చెల్లు చీటి ఇస్తారు. స్వచ్ఛత పరిశుభ్రత మన బాధ్యత అని చెప్పే మీకు ధవళేశ్వరంలో పేరుకుపోయిన చెత్త కనిపించడంలేదా? ఎన్నికల ముందు ప్రజలను మభ్యపెట్టడానికి కల్లబొల్లి కబుర్లు చెబుతూ శిలాఫలకాలు వేయడం హాస్యాస్పదంగా ఉంది అని గోరంట్ల బుచ్చయ్య చౌదరి వ్యాఖ్యానించారు. ఈసారి ఎన్నికల్లో అభ్యర్థులను మార్చుతున్న వైసీపీ అగ్రనాయకత్వం... మంత్రి చెల్లుబోయినను రాజమండ్రి రూరల్ ఇన్చార్జిగా బదిలీ చేయడం తెలిసిందే. మంత్రి చెల్లుబోయిన గత ఎన్నికల్లో కోనసీమ జిల్లా రామచంద్రపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు.



## భారతదేశపు మొట్టమొదటి

# అండర్ వాటర్ మెట్రో

### సరికొత్త అనుభూతులు పంచుతూ ప్రజల ముంగిటకు

**మెట్రో వచ్చాక.. కాస్మోపాలిటిన్ సిటీస్‌ల లుక్కే మారింది. నగరవాసులకు జర్నీ వెరీ ఈజీగా మారింది. అల్లంత ఎత్తులో దూసుకెళ్తోన్న మెట్రో రైల్‌ను చూశాం. కానీ బెంగాల్‌లో కథ మరో లెవల్. ఒళ్లంతా థ్రిల్లంత అయ్యేలా కోలకతాలో ఇవ్వాళ్టి నుంచి అండర్ వాటర్ మెట్రో సేవలు అందుబాటులోక వచ్చేస్తున్నాయి. హుగ్లీ నదిలో నిర్మించిన టన్నల్‌లో మెట్రో రైలు బుల్లెట్ వేగంతో పరుగులు తీస్తోంది. . దాదాపు 5 కిలో మీటర్లు మెట్రో రైలు హుగ్లీ నది కింది నుంచి దూసుకెళ్తోంది. కోలకతా మెట్రో ఈ ప్రతిష్టాత్మకరమైన ప్రాజెక్ట్‌ను రన్ చేస్తోంది. నీటి ఉపరితలానికి 16 మీటర్ల లోతున మెట్రో రైళ్లు ప్రయాణిస్తాయి. 120 కోట్ల వ్యయంతో నిర్మించిన అండర్ వాటర్ మెట్రో రైల్ సర్వీసులను ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం ప్రారంభించిన ఈ రైలు గురించి వివరాలలోకి వెళితే...**

దేశంలో మొట్టమొదటిసారిగా నీటి అడుగున పరిగెత్తే మెట్రో రైలు సేవలు అందుబాటులోకి వచ్చాయి. అధునాత అండర్ వాటర్ మెట్రో రైల్ సర్వీస్‌ను కోల్‌కతాలో ప్రధాని మోదీ బుధవారం ప్రారంభించారు. కోల్‌కతా ఈస్ట్-వెస్ట్ మెట్రో కారిడార్ కింద దాదాపు 120 కోట్లతో దీనిని నిర్మించారు. ఈ సొరంగ రైలు మార్గం హుగ్లీ నది కింద ఉంది. కోల్‌కతా ఈస్ట్-వెస్ట్ మెట్రో మార్గం పొడవు మొత్తం 16.6 కిలోమీటర్లు కాగా 10.8 కిలోమీటర్లు భూ భాగంలో ఉంటుంది. ఇందులో హౌరా మైదాన్ నుంచి ఎస్‌ప్లెనెడ్ స్టేషన్ల మధ్య 4.8 కిలోమీటర్ల మేర ఈ లైన్ ఉంది. ఇందులో భాగంగా 520 మీటర్ల పొడవైన అండర్‌వాటర్ మెట్రో టన్నెల్ నిర్మించారు. ఈ టన్నెల్‌ను మెట్రో రైలు 45 సెకన్లలో దాటేస్తుంది.



లండన్-ప్యారిస్ కారిడార్‌లోని యూరోస్టార్ సర్వీస్ మాదిరిగా ఈ సొరంగ మార్గాన్ని రూపొందించారు. ఈ వినూత్న ప్రాజెక్టుతో రైలు రవాణా రంగంలో విప్లవాత్మక మార్పు రావడంతో పాటు నగరంలో ట్రాఫిక్ రద్దీ తగ్గుతుంది. వాయు కాలుష్యాన్ని నియంత్రిస్తుంది. దేశంలోనే తొలి అండర్ వాటర్ మెట్రో రైలు లైన్‌ను పశ్చిమబెంగాల్ రాజధాని కలకత్తాలో బుధవారం ప్రధాని మోదీ ప్రారంభించారు. అనంతరం మెట్రో రైలులో మోదీ ప్రయాణించారు. ప్రయాణంలో భాగంగా విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. రైలు బయట స్టేషన్లలో వేచిచూస్తున్న వారికి కిటికీల్లో నుంచి అభివాదం చేశారు అండర్ వాటర్ మెట్రోతో పాటు పాటు మొత్తం రూ.15 వేల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. కలకత్తాలోని హౌరామైదాన్-ఎస్ప్లాండే సెక్షన్‌లోని 4.8కిలోమీటర్ల మెట్రో ఈస్ట్ వెస్ట్ కారిడార్‌లో హూగ్లీ నదిపై అండర్‌వాటర్ మెట్రోను నిర్మించారు.

### ప్రయాణీకులకు అందుబాటులోకి

ల సహాయంతో సొరంగం నిర్మించే పనిని కోల్ కత్తా మెట్రో రైల్వే కార్పొరేషన్ చేపట్టింది. ప్రస్తుతం సొరంగం లోపల పనులు జరుగు తున్నాయి. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయినట్లయితే, సుమారు లక్షలాది మంది ప్రయాణికులకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే ఇది చాలా బిజీగా ఉండే ప్రాంతాలైన హౌరా, సీల్దా రైల్వే స్టేషన్లతో పాటు ఎస్ప్లానడే వద్ద కోల్ కత్తా మెట్రోకి చెందిన నార్త్ సౌత్ మార్గాన్ని కలుపుతుతూ కోల్ కత్తా మెట్రో 1984 సంవ ్సరంలో ప్రారంభమైంది. ఇదే దేశంలో మొదటి మెట్రో సర్వీసు. ప్రస్తుతం కోల్ కత్తా మెట్రో మొత్తం నగరంతో పాటు, నగర శివార్లకు కూడా విస్తరిస్తుంది. సొరంగం నిర్మించడానికి కిలో మీటరుకు సుమారు రూ. 120 కోట్లు ఖర్చు అవుతుండగా, హుగ్లీ నదిలో లోతుగా ఉన్న సొరంగం నిర్మాణం కోసం కిలో మీటరుకు సుమారు రూ. 157 కోట్లు ఖర్చు అవుతుందని ఓ అంచనా... ఈ ఈ ప్రాజెక్ట్ పశ్చిమ బెంగాల్ రాజధాని అయిన కోల్ కత్తాలో ఉ ంది. వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి ఈస్ట్ వెస్ట్ మెట్రో కారిడార్ ప్రాజెక్ట్ పూర్తి అవుతుందని కోల్ కత్తా మెట్రో రైల్ కార్పొరేషన్ (కేఎంఆర్సీ) శుక్రవారం తెలిపింది. ప్రస్తుతం అండర్ వాటర్ టన్నెల్ ప్రాజెక్టుకి సంబంధించిన పనులు చాలా వేగంగా కొనసాగుతున్నా ఇది డిసెంబర్, 2023 నాటికి పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువచ్చారు. ప్రస్తుతం మేము కష్టమైన పనిని సులభతరం చేయడానికి జర్మనీ నుంచి అత్యాధునిక యంత్రాలను తెప్పించుకుని వాటిని ఉపయోగిస్తున్నామని కేఎంఆర్సీ అధికారులు తెలిపారు.



### 45 సెకన్లలోనే గమ్యం చేరుకోవచ్చు

ల్యాండ్‌మార్క్ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం కోల్‌కతా మెట్రో ప్రారంభమైన ఒక సంవత్సరం లోపే, 2023 ఏప్రిల్‌లో ట్రయల్స్‌లో భాగంగా నీటి అడుగున సొరంగం ద్వారా రైలును నడపడం ద్వారా చరిత్ర సృష్టించింది, ఇది భారతదేశంలోనే మొదటిది. ఈ ప్రారంభోత్సవంతో చిరకాల స్వప్నం సాకారం అయ్యింది. ముఖ్యంగా, 520 మీటర్ల పొడవు కలిగిన ఈ టన్నెల్ నుంచి 45 సెకన్లలో మెట్రో రైలు దూసుకుపోనుంది. కోల్‌కతాకు వెళ్లే ప్రయాణికులకు నది కింది నుంచి ప్రయాణం అత్యంత ఆహ్లాదకరంగా ఉండనుంది. హౌరా మైదాన్ నుంచి ఎస్ప్లానేడ్‌ను కలుపుతుంది. తూర్పు-పశ్చిమ మెట్రో మొత్తం 16.6 కిలోమీటర్లలో, 10.8 కిలోమీటర్లు భూగర్భ కారిడార్‌ను కలిగి ఉ ంది. ఇందులో హూగ్లీ నది దిగువన గ్రౌండ్‌బ్రేకింగ్ సొరంగం కూడా ఉంది. ప్రయాణీకుల సేవలు తరువాత తేదీలో ప్రారంభమవుతాయి" అని నిర్వాహకులు తెలిపారు.

### ప్రత్యేక ప్రయాణ అనుభూతి..

కోల్ కతా నీటి అడుగున నిర్మించిన ఈ మెట్రో రైలులో ప్రతిరోజూ సుమారు 7 లక్షల మంది ప్రయాణిస్తారని మెట్రో అధికారులు అంచనా వేస్తున్నారు. హావ్‌డా మైదాన్ నుంచి ఎస్‌ప్లెనెడ్ స్టేషన్ల మధ్య 4.8 కి.మీ. మేర ఉన్న లైన్‌లో భాగంగా 520 మీటర్ల పొడవు గల అండర్‌వాటర్ మెట్రో టన్నెల్ నిర్మించారు. నదిలోని ఈ దూరాన్ని మెట్రోరైలు 45 సెకన్లలోనే పూర్తి చేస్తుంది. ఈ సొరంగాన్ని నదీ గర్భానికి 16 మీటర్ల లోతులో, భూమి లోపలికి 32 మీటర్ల లోతులో నిర్మించారు.

### అండర్ వాటర్ మెట్రో ప్రత్యేకతలు..



- దేశంలో ఒక నదికి కింద నిర్మించిన మొదటి సొరంగం,, కోల్‌కతా మెట్రో హౌరా మైదాన్-ఎస్ప్లానేడ్ మెట్రో టన్నెల్ కావడం గమనార్హం.
- హౌరా మెట్రో స్టేషన్ భారతదేశంలోనే అత్యంత లోతైనదిగా రైల్వేశాఖ చెబుతోంది.
- ఈ మెట్రో హౌరా మైదాన్- ఎస్ప్లానేడ్ మధ్య నడుస్తుంది.
- అండర్ వాటర్ మెట్రో టన్నెల్ హుగ్లీ నది నీటి స్థాయికి 32 మీటర్ల దిగువన నడుస్తుంది.
- ఈ వినూత్న ప్రాజెక్ట్ కొత్త రవాణా విధానాన్ని అందించడమే కాకుండా, నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గిస్తుంది. వాయు కాలుష్యాన్ని తగ్గిస్తుంది.
- నీటి అడుగున నిర్మించిన ఈ మెట్రో సర్వీస్.. హౌరా-కోల్‌కతాలను కలుపుతుంది.
- అండర్ వాటర్ మెట్రో టన్నెల్ తప్పుకుండా ఒక గొప్ప ఇంజనీరింగ్ ఫీట్ అవుతుందని రైల్వే వర్గాలు చెబుతున్నాయి.

### ఆరు స్టేషన్లు..

ఈ సొరంగం అంతర్గత వ్యాసం 5.5 మీటర్లుగా.. బాహ్య వ్యాసం 6.1 మీటర్లుగా ఉంది. హావ్‌డా నుంచి సీల్దాకు రోడ్డు మార్గంలో వెళ్లడానికి ప్రస్తుతం 90 నిమిషాల సమయం పడుతోంది. అండర్‌వాటర్ మెట్రో మార్గం ఏర్పాటుతో ఈ ప్రయాణ సమయం 40 నిమిషాలకు తగ్గనుంది. ఈ అండర్ వాటర్ మెట్రో రైలు నడిచే మార్గంలో మొత్తం ఆరు స్టేషన్లు ఉండగా.. అందులో మూడు భూగర్భంలోనే ఉన్నాయి. ఈ అండర్ వాటర్ మెట్రో రైలు ప్రయాణ దూరాన్ని తగ్గించడంతోపాటు కోల్‌కతా వాసులకు కొత్త అనుభూతిని ఇవ్వనుంది.

### నీటి అడుగున మెట్రో పరుగులు..

హౌరా మైదాన్-ఎస్ప్లానేడ్ మెట్రో మార్గం, కవి సుభాస్-హమంత ముఖోపాధ్యాయ మెట్రో మార్గం, తరటాలా-మజెర్‌హట్ మెట్రో మార్గం, రూబీ హాల్ క్లినిక్- రాంవాడి మెట్రో మార్గంలో ఈ మెట్రో రైల్ సర్వీసులు నడుస్తాయి. ఇప్పుడు ఈ అద్భుతమైన అండర్ వాటర్ మెట్రో రైల్ కూడా కోల్‌కతా ఖాతాలోనే చేరడం విశేషం. కోలకతా- హౌరా మధ్య ఈ అండర్ వాటర్ మెట్రో పరుగులు తీస్తుంది. 2009లో ఈ ప్రాజెక్ట్ ను ప్రతిపాదించారు. 2017లో టన్నెల్ నిర్మాణం పూర్తయింది. హౌరాలో భారతదేశంలోని లోతైన మెట్రో స్టేషన్‌ను కలిగి ఉంది.. భూమి స్థాయికి 30 మీటర్ల దిగువన. ఐటీ హబ్ సాల్ట్ లేక్ సెక్టార్ వి వంటి కీలక ప్రాంతాలను అనుసంధానించడానికి ఈ కారిడార్ సహాయం చేస్తుంది.



### భూమి దిగువన రైల్వే స్టేషన్

భూమికి 30 మీటర్ల దిగువన మెట్రో రైల్ స్టేషన్ ఉంటుంది. ఈ కారిడార్ నగరంలోని ముఖ్యమైన ప్రాంతాలను ఐటీ హబ్ సాల్ట్ లేక్ సెక్టార్‌తో అనుసంధానిస్తుంది. బుధవారం ఈ కారిడార్‌ను ప్రధాని అధికారికంగా ప్రారంభించినప్పటికీ ప్రయాణికులకు కొద్దిరోజుల తర్వాత అండర్ వాటర్ ప్రయాణం అందుబాటులోకి రానుంది. కొన్ని సార్లు సాంకేతిక కారణాల వల్ల మెట్రో సేవలకు అంతరాయం ఏర్పడుతూ ఉంటుంది. అలాంటి అత్యవసర సమయాల్లో ప్రయాణికులు భయాందోళనలకు గురవకుండా.. పక్కనే నిర్మించిన నడక మార్గాన్ని కూడా వినియోగించుకోవచ్చు. సాంకేతిక సమస్యల నుంచి సులువుగా బయటపడేలా ముందుజాగ్రత చర్యలు తీసుకున్నామన్నారు అధికారులు.



# చరిత్ర సృష్టించిన రవిచంద్రన్ అశ్విన్

● తొలి భారత బౌలర్‌గా రికార్డ్! ● అత్యధికసార్లు (36) ఐదు వికెట్లు పడగొట్టిన అశ్విన్ ● న్యూజిలాండ్ క్రికెటర్ రిచర్డ్ హడ్లీ రికార్డు సమం ● ఇదే మ్యాచ్‌లో డకౌటయిన అశ్విన్ పేరిట మరో చెత్త రికార్డు

ధర్మశాలలో జరిగిన ఐదో టెస్టు భారత స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్కు 100వ టెస్టు మ్యాచ్ అనే విషయం తెలిసిందే. ఈ ప్రత్యేకమైన మ్యాచ్లో అశ్విన్ చరిత్ర సృూఎష్టించాడు. రెండో ఇన్నింగ్స్లో ఐదు వికెట్లు తీయడం ద్వారా అత్యధికసార్లు (36) ఈ ఫీట్ సాధించిన భారత బౌలర్గా నిలిచాడు. ఇప్పటివరకు ఈ రికార్డు భారత మరో స్పిన్ దిగ్గజం అనిల్ కుంబ్లే పేరిట ఉండేది. కుంబ్లే 5 వికెట్ల మార్కును 35సార్లు సాధించాడు. ఈ మ్యాచ్లో అశ్విన్ 36వ సారి ఐదు వికెట్లు తీసి, అనిల్ కుంబ్లేను దాటేశాడు. అలాగే మొత్తం '5 వికెట్ల' జాబితాలోనూ మూడో స్థానంలో ఉన్న న్యూజిలాండ్ క్రికెటర్ రిచర్డ్ హడ్లీని సమం చేశాడు. ఇక ఈ మ్యాచ్లో రెండు ఇన్నింగ్సులో కలిపి 9 వికెట్లు పడగొట్టిన అశ్విన్ మరో వికెట్ తీసి ఉంటే.. తన వందో టెస్టు మ్యాచ్లో 10 వికెట్లు తీసిన తొలి బౌలర్ మరో అద్భుతమైన రికార్డును తన ఖాతాలో వేసుకునేవాడు. కాగా, ఇదే మ్యాచ్లో రవిచంద్రన్ అశ్విన్ మరో చెత్త రికార్డును తన పేరున లిఖించుకున్నాడు. అదే.. 100వ టెస్టులో డకౌట్ కావడం.. ఇలా మైల్స్టోన్ మ్యాచ్లో డకౌట్ అయిన మూడో భారత క్రికెటర్ కూడా అశ్వినే. అతనికి కంటే ముందు దిలీప్ వెంగ్సర్కార్, ఛటేశ్వర్ పుజారా ఇలా వందో టెస్టులో పరుగుల ఖాతా తెరవకుండానే పెవిలియన్ బాటపట్టారు. ఓవరాల్గా చూసుకుంటే 100వ టెస్టులో డకౌటైన క్రికెటర్లలో అశ్విన్ది 9వ స్థానం.

## ఐపీఎల్ ఆరంభానికి ముందు
# విరాట్ ఆసక్తికర వ్యాఖ్యలు

● ఐపీఎల్‌ను కచ్చితంగా ఇష్టపడతానని అభిమానాన్ని చాటుకున్న కోహ్లీ
● ఆటగాళ్లు, అభిమానులను అనుసంధానం చేసే లీగ్ ఇదని వ్యాఖ్య
● ఇతర జట్ల ఆటగాళ్లతో ఎక్కువగా మాట్లాడే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డ స్టార్ బ్యాటర్



క్రికెట్ ఫ్యాన్స్ ఆత్రుతగా ఎదురుచూస్తున్న ఐపీఎల్ రానేవచ్చింది. మార్చి 22న ఐపీఎల్-17వ ఎడిషన్ తొలి మ్యాచ్ జరగ నుంది. ఇప్పటికే పలువురు ఆటగాళ్లు తమతమ జట్లతో కలిసి ప్రాక్టీస్ మొదలు పెట్టారు. ఒక్కొక్కటిగా వస్తున్న ఐపీఎల్ అప్డేట్స్ ఫ్యాన్స్లో జోష్ నింపుతున్నాయి. ఈ నేపథ్యంలో స్టార్ బ్యాట్స్మెన్, రన్ మెషిన్ విరాట్ కోహ్లీ ఐపీఎల్ అంటే తనకు ఎంత ఇష్టమో తెలియజేశాడు. ఆటగాళ్లు, అభిమానులను ఐపీఎల్ అనుసంధానిస్తుందని విరాట్ వ్యాఖ్యానించాడు. ప్రపంచంలో అత్యంత ఆదరణ పొందిన లీగ్లలో ఒకటైన ఐపీఎల్ను ఫాలో కావడానికి ఇదే కారణమని చెప్పాడు. నేను కచ్చితంగా ఐపీఎల్ను అభిమానిస్తున్నాను.

ఆటగాళ్ల మధ్య స్నేహభావం, చాలా మంది కొత్త ఆటగాళ్లతో ఆడడం, చాలా మంది విదేశీ ఆటగాళ్లు కూడా ఉండడం కారణాలుగా చెప్పచ్చు. ప్రతి ఒక్కరూ ఐపీఎల్ను ఇష్టపడటానికి ఒక కారణం ఉంది. ఆటగాళ్లు, అభిమానుల మధ్య కనెక్షన్ ఇందుకు కారణం అని స్టార్ స్పోర్ట్స్తో మాట్లాడుతూ కోహ్లీ అన్నాడు. ఇక ఐపీఎల్కి, ఐసీసీ టోర్నమెంట్ మధ్య వ్యత్యాసం ఏంటని ప్రశ్నించగా.. ప్రతి మ్యాచ్ తర్వాత ప్రత్యర్థి ఆటగాళ్లతో సంభాషించడం ఐపీఎల్లో భిన్నంగా అనిపిస్తుందని వ్యాఖ్యానించాడు. ఐసీసీ టోర్మమెంట్లు అప్పుడప్పుడు వస్తాయి. ఈ టోర్నీలలో ఇతర జట్ల ఆటగాళ్లతో పెద్దగా మాట్లాడరు. ఇతర జట్టును తరచుగా చూడడం కూడా జరగదు. కానీ ఐపీఎల్లో ప్రతి మూడు రోజులకు ఒక జట్టు చొప్పున అన్ని జట్లను కలుస్తూనే ఉంటాం. అదే ఐపీఎల్ ప్రత్యేకత. వేర్వేరు జట్లతో వేర్వేరు నగరాల్లో విభిన్న పరిస్థితుల్లో మ్యాచ్లు జరుగుతుంటాయి. టోర్నమెంట్లోని వివిధ దశలలో ప్రతి ఒక్కరికి ఒక్కో రకమైన సంకల్పం ఉంటుంది. ఆటలో అద్భుతాలు ఆవిష్కృాఎతమవుతుంటాయి అని కోహ్లీ వ్యాఖ్యానించాడు. కాగా విరాట్ కోహ్లీ ప్రస్తుతం వ్యక్తిగత కారణాల వల్ల అంతర్జాతీయ క్రికెట్కు దూరంగా ఉన్నాడు. స్వదేశంలో ఇంగ్లండ్తో జరుగుతున్న టెస్ట్ సిరీస్ నుంచి వైదొలగిన విషయం తెలిసిందే. కాగా మార్చి 22న చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య తొలి మ్యాచ్ జరగనున్న విషయం తెలిసిందే. ఈ మ్యాచ్లో కోహ్లీ తిరిగి మైదానంలో అడుగుపెడతాడని భావిస్తున్నారు. కాగా ఆర్సీబీకి కీలక ఆటగాడిగా ఉన్న విరాట్ కోహ్లీ ఐపీఎల్ హిస్టరీలో మొత్తం 7,263 పరుగులు బాది అగ్రస్థానంలో ఉన్నాడు. ఇందులో 7 సెంచరీలు ఉన్నాయి.




# ఇంగ్లండ్‌పై ఇండియా విన్

## భారత ఆటగాళ్లకు బీసీసీఐ బంపరాఫర్!

ఇంగ్లండ్తో టెస్ట్ సిరీస్ గెలిచిన సంతోషంలో ఉన్న భారత ఆటగాళ్లకు భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) బంపరాఫర్ ప్రకటించింది. టెస్ట్ క్రికెట్ ఆడే ఆటగాళ్లకు ప్రోత్సహకాలు ఇవ్వనున్నట్లు తెలిపింది. ఈ మేరకు బీసీసీఐ సెక్రటరీ జై షా.. ఆటగాళ్ల ఇన్సెంటీవ్ వివరాలను సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. ఆయన ప్రకటన ప్రకారం.. ఏడాది కాలంలో ఓ ఆటగాడు సగం కంటే ఎక్కువ టెస్టు ఆడితే ప్రతీ మ్యాచ్కు రూ. 30 లక్షల చొప్పున ఇన్సెంటీవ్ అందుకోనున్నాడు. 75 శాతం కంటే ఎక్కువ టెస్టు ఆడితే ప్రతీ మ్యాచ్కు రూ. 45 లక్షల చొప్పున అధిక వేతనాన్ని తీసుకోనున్నాడు. తుది జట్టులో ఆడని ఆటగాళ్లు 50 శాతం ఎక్కువ మ్యాచ్లో జట్టుతో ఉంటే ఒక్కో టెస్టు రూ. 15 లక్షలు.. 75 శాతం కంటే ఎక్కువ మ్యాచ్లో బెంచ్కు పరిమితమైతే రూ. 22.5 లక్షలు అందుకోనున్నారు. సగం కంటే తక్కువ మ్యాచ్లు ఆడితే మాత్రం ఈ ఇన్సెంటీవ్ రాదు. టెస్ట్ క్రికెట్కు కుర్రాళ్లు ప్రాధాన్యం ఇచ్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు జై షా తన పోస్ట్లో పేర్కొన్నారు. 'భారత మెన్స్ క్రికెటర్ల కోసం టెస్ట్ క్రికెట్ ఇన్సెంటీవ్ స్కీమ్ ప్రారంభించామని చెప్పేందుకు సంతోషిస్తున్నాను. ఇది భారత ఆటగాళ్ల అర్థిక వృాఎద్ధి, నిలకడను ఉద్దేశించి తీసుకున్న నిర్ణయం.

2022-23 సీజన్ నుంచే ఈ స్కీమ్ను అమలు చేయాలను కుంటున్నాం. ఈ స్కీమ్లో భాగంగా ప్రస్తుతం ఉన్న మ్యాచ్ ఫీజులకు అదనంగా క్యాష్ రివార్డ్స్ అందజేస్తాం. కనీస ఇన్సెంటీవ్గా రూ. 15 లక్షలను నిర్ణయించాం.'అని జై షా పేర్కొన్నాడు. జై షా పోస్ట్ ప్రకారం ఓ సీజన్లో భారత్ 9 టెస్ట్లోఆడితే.. అందులో 5 లేదా 6 మ్యాచ్లు ఆడిన ఆటగాళ్లకు ప్రతీ మ్యాచ్కు రూ. 30 లక్షల చొప్పున, 7 లేదా అంతకంటే ఎక్కువ మ్యాచ్లు ఆడిన ఆటగాళ్లకు రూ. 45 లక్షల చొప్పున ఇన్సెంటీవ్ రూపంలో లభిస్తోంది. 4 మ్యాచ్లు ఆడినా.. ఈ ఇన్సెంటీవ్ లభించదు. ధర్మశాల వేదికగా శనివారం ముగిసిన ఆఖరి టెస్ట్లో టీమిండియా ఇన్నింగ్స్ 64 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో సిరీస్ను 4-1తో కైవసం చేసుకుంది. 259 పరుగుల భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్.. రవిచంద్రన్ అశ్విన్(5/77) ధాటికి 195 పరుగులకే కుప్పకూలింది. జో రూట్(128 బంతుల్లో 12 ఫోర్లతో 84) ఒక్కడే ఒంటరి పోరాటం చేయగా.. జానీ బెయిర్ స్టో(31 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సలతో 39) పర్వాలేదనిపించాడు. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. అశ్విన్కు అండగా.. జస్ప్రీత్ బుమ్రా(2/38), కుల్దీప్ యాదవ్(2/40) రెండేసి వికెట్లు పడగొట్టారు. రవీంద్ర జడేజాకు ఓ వికెట్ దక్కింది. అంతకుముందు 473/8 ఓవర్నైట్ స్కోర్తో మూడో రోజు ఆటను కొనసాగించిన భారత్.. 4 పరుగుల వ్యవధిలో చివరి రెండు వికెట్లు కోల్పోయి 477 పరుగులకు ఆలౌటైంది. రోహిత్(103), శుభ్మన్ గిల్(110) సెంచరీలతో రాణించగా.. దేవదత్ పడిక్కల్(65), సర్ఫరాజ్ ఖాన్(56), యశస్వి జైస్వాల్(57) హాఫ్ సెంచరీలతో రాణించారు. షోయబ్ బషీర్(5/173) ఐదు వికెట్లతో సత్తా చాటాడు.

# టెస్టు క్రికెట్ చరిత్రలో ఓకే ఒక్కడు

■ 187 టెస్టుల్లో 700 వికెట్లు తీసిన జేమ్స్ అండర్సన్
■ టెస్టు క్రికెట్ చరిత్రలోనే ఈ ఫీట్ సాధించిన తొలి పేస్ బౌలర్
■ అత్యధిక వికెట్లలో మురళీ ధరన్, షేన్ వార్న్ తర్వాత మూడో బౌలర్




ధర్మశాల వేదికగా జరుగుతున్న చివరి టెస్టులో ఇంగ్లండ్ సీనియర్ పేసర్ జేమ్స్ అండర్సన్ చరిత్ర సృూఎష్టించారు. 147 ఏళ్ల టెస్టు క్రికెట్ చరిత్రలో 700 వికెట్లు పడగొట్టిన తొలి పేస్ బౌలర్గా నిలిచాడు. 187 టెస్టుల్లో అండర్సన్ ఈ మైలురాయిని చేరుకున్నాడు. కుల్దీప్ యాదవ్ వికెట్ తీయడంతో ఈ రికార్డు నమోదైంది. 41 ఏళ్ల అండర్సన్ టెస్ట్ చరిత్రలో అతిపెద్ద వయస్కుడైన ఆటగాడు. 2002లో జింబాబ్వేపై తన టెస్ట్ కెరీర్ను ప్రారంభించాడు. తన 22 ఏళ్ల సుదీర్ఘ టెస్టు క్రికెట్ కెరీర్ ఇప్పుడు ఇలా 700 వికెట్ల మార్కో మరే మీడియం పేసర్కు దక్కని ఘనతను సాధించాడు. టెస్టుల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో అండర్సన్ మూడో స్థానంలో ఉన్నాడు. అతని కంటే ముందు శ్రీలంక దిగ్గజ స్పిన్నర్ ముత్తయ్య మురళీ ధరన్ (800), షేన్ వార్న్ (708), తొలి రెండు స్థానాల్లో ఉన్నారు. భారత్ నుంచి అనిల్ కుంబ్లే 619 వికెట్లతో నాలుగో స్థానంలో ఉన్నాడు.

**100 నుంచి 700వ వికెట్ వరకు అండర్సన్ ఔట్ చేసిన క్రికెటర్లు వీరే:** జాక్వెస్ కలిస్, దక్షిణాఫ్రికా (2008) - 100వ వికెట్, పీటర్ సిడిల్, ఆస్ట్రేలియా (2010) - 200వ వికెట్, పీటర్ ఫుల్టన్, న్యూజిలాండ్ (2013) - 300వ వికెట్, మార్టిన్ గప్టిల్, న్యూజిలాండ్ (2015) - 400వ వికెట్, క్రైగ్ బ్రైత్వైట్, వెస్టిండీస్ (2017) - 500వ వికెట్, అజర్ అలీ, పాకిస్థాన్ (2020) - 600వ వికెట్, కుల్దీప్ యాదవ్, భారత్ (2024)- 700వ వికెట్. ఇక ధర్మశాల టెస్టులో భారత్ పట్టుబిగించిందనే చెప్పాలి. తొలి ఇన్నింగ్స్లో టీమిండియా ఏకంగా 259 పరుగుల ఆధిక్యం సాధించింది.

ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్లో 218 పరుగులు చేయగా.. టీమిండియా 477 పరుగులకు ఆలౌట్ అయింది. ఇంకా మూడు రోజుల ఆట మిగిలి ఉంది. కనుక ఏదైనా అద్భుతం జరిగితే తప్ప ఈ మ్యాచ్లో రోహిత్ సేన విజ యం లాంఛనమే అని చెప్పొచ్చు. ఎందు కంటే పిచ్ స్పిన్నర్లకు బాగా అనుకూలిస్తుంది. ఈ పిచ్పై రాబోయే రోజుల్లో బ్యాటింగ్ అంత సులువు కాకపోవచ్చు.

# అతనే ఇంగ్లండ్ కొంపముంచాడు




ఇంగ్లండ్ బజ్బాల్ అప్రోచ్పై వీరేంద్ర సెహ్వాగ్ విమర్శలు గుప్పించాడు. వారి అప్రోచ్ పద్దతి ప్రకారం లేదని అభిప్రాయపడ్డాడు. ముఖ్యంగా ఆ జట్టు కెప్టెన్ బెన్ స్టోక్స్ పేలవ ప్రదర్శన వారి ఘోర పరాజయానికి కారణమైందని చెప్పాడు. భారత్తో ఐదు టెస్ట్ల సిరీస్లో ఇంగ్లండ్ 4-1తో చిత్తయిన విషయం తెలిసిందే. ర్మశాల వేదికగా జరిగిన ఆఖరి మ్యాచ్లో సమష్టిగా విఫలమైన ఇంగ్లండ్.. ఇన్నింగ్స్ 64 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్ అనంతరం సోషల్ మీడియా వేదికగా భారత జట్టును అభినందించిన సెహ్వాగ్.. ఇంగ్లండ్ ఆటతీరుపై విమర్శలు గుప్పించాడు. ఓ పద్దతి లేకుండా ఆడి మూల్యం చెల్లించుకున్నారని తెలిపాడు. 'బజ్బాల్ పవర్ ఆగిపోయింది. వారి పిచ్చికి కూడా ఓ పద్దతి ఉండాలి. అసలు ఇంగ్లండ్ దగ్గర సరైన గేమ్ ప్లాన్ లేదు. ముఖ్యంగా రెండో టెస్ట్ తర్వాత వారు క్లూలెస్గా కనిపించారు. కెప్టెన్ ఘోరంగా విఫలమవడం వారి కష్టాలను రెట్టింపు చేసింది. ఈ సిరీస్లో ఇంగ్లండ్ ఆటగాళ్లంతా ఓ భ్రమలో జీవిస్తున్నట్లు కనిపించారు. ఈ బజ్బాల్ విధానం సక్సెస్ కావాలంటే ఓ ప్రణాళిక కావాలి. ఇంగ్లండ్ జట్టు దగ్గర అది కొరవడింది.'అని సెహ్వాగ్ ఎక్స్ వేదికగా పేర్కొన్నాడు. 259 పరుగుల భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్.. రవిచంద్రన్ అశ్విన్(5/77) ధాటికి 195 పరుగులకే కుప్పకూలింది. జో రూట్(128 బంతుల్లో 12 ఫోర్లతో 84) ఒక్కడే ఒంటరి పోరాటం చేయగా.. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. అశ్విన్కు అండగా.. జస్ప్రీత్ బుమ్రా(2/38), కుల్దీప్ యాదవ్(2/40) రెండేసి వికెట్లు పడగొట్టారు. రవీంద్ర జడేజాకు ఓ వికెట్ దక్కింది. అంతకుముందు భారత్ తొలి ఇన్నింగ్స్లో 477 పరుగులకు ఆలౌటైంది. రోహిత్(103), శుభ్మన్ గిల్(110) సెంచరీలతో రాణించగా.. దేవదత్ పడిక్కల్(65), సర్ఫరాజ్ ఖాన్(56), యశస్వి జైస్వాల్(57) హాఫ్ సెంచరీలతో రాణించారు. షోయబ్ బషీర్(5/173) ఐదు వికెట్లతో సత్తా చాటాడు.

# కెప్టెన్‌గా చరిత్ర సృష్టించిన రోహిత్




టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ చరిత్ర సృూఎష్టించాడు. ఇంగ్లండ్తో ఐదు టెస్ట్ల సిరీస్ను 4-1తో భారత్ కైవసం చేసుకోవడంతో కెప్టెన్గా రోహిత్ శర్మ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. 112 ఏళ్ల తర్వాత ఐదు టెస్ట్ల సిరీస్లో తొలి మ్యాచ్లో ఓడి 4-1తో సిరీస్ కైవసం చేసుకున్న కెప్టెన్గా చరిత్రకెక్కాడు. ధర్మశాల వేదికగా శనివారం ముగిసిన ఆఖరి టెస్ట్లో టీమిండియా ఇన్నింగ్స్ 64 పరుగుల తేడాతో ఇంగ్లండ్ను చిత్తు చేసింది. ఈ గెలుపుతో సిరీస్ను 4-1తో కైవసం చేసుకుంది. హైదరాబాద్ వేదికగా జరిగిన ఈ సిరీస్ తొలి మ్యాచ్లో టీమిండియా ఓటమిపాలైంది. తొలి ఇన్నింగ్స్లో ఆధిక్యం అందుకున్న తర్వాత కూడా ఆ మ్యాచ్లో రోహిత్ సేన విజయాన్ని అందుకోలేకపోయింది. ఆ తర్వాత వరుసగా నాలుగు మ్యాచ్లు గెలిచి సొంతగడ్డపై తమకు తిరుగులేదని మరోసారి స్పష్టం చేసింది. ముఖ్యంగా ఇంగ్లండ్ బజ్బాల్ అప్రోచ్పై కోలుకోలేని దెబ్బకొట్టింది. ఇంగ్లండ్ బజ్బాల్ గేమ్ అప్రోచ్కు ధీటుగా బదులిచ్చి సిరీస్ కైవసం చేసుకున్న తొలి సారథిగా కూడా రోహిత్ శర్మ రికార్డు అందుకున్నాడు.

ఇంగ్లండ్ కెప్టెన్గా బెన్ స్టోక్స్, హెడ్ కోచ్గా మెక్ కల్లమ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆ జట్టు ఓడిపోయిన తొలి సిరీస్ ఇదే. బజ్బాల్ గేమ్తో టెస్ట్లకు సరికొత్త ఊపును తీసుకొచ్చిన ఈ ఇంగ్లండ్ ద్వయం.. ఇప్పటి వరకు ఒక్క సిరీస్ కూడా కోల్పో లేదు. కానీ టీమిండియా ధాటికి ఘోర పరాజయాన్ని చవి చూసింది. ఇక సొంతగడ్డపై భారత్కు ఇది 400వ విజయం కావడం మరో విశేషం. 259 పరుగుల భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్.. రవిచంద్రన్ అశ్విన్(5/77) ధాటికి 195 పరుగులకే కుప్పకూలింది. జో రూట్(128 బంతుల్లో 12 ఫోర్లతో 84) ఒక్కడే ఒంటరి పోరాటం చేయగా.. జానీ బెయిర్ స్టో(31 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సలతో 39) కాసేపు క్రీజులో నిలుచున్నాడు. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. అశ్విన్కు అండగా.. జస్ప్రీత్ బుమ్రా(2/38), కుల్దీప్ యాదవ్(2/40) రెండేసి వికెట్లు పడగొట్టారు. రవీంద్ర జడేజాకు ఓ వికెట్ దక్కింది.

అంతకుముందు 473/8 ఓవర్నైట్ స్కోర్తో మూడో రోజు ఆటను కొనసాగించిన భారత్.. 4 పరుగుల వ్యవధిలో చివరి రెండు వికెట్లు కోల్పోయి 477 పరుగులకు ఆలౌటైంది. రోహిత్(103), శుభ్మన్ గిల్(110) సెంచరీలతో రాణించగా.. దేవదత్ పడిక్కల్(65), సర్ఫరాజ్ ఖాన్(56), యశస్వి జైస్వాల్(57) హాఫ్ సెంచరీలతో రాణించారు.

## ముంబై ఇండియన్స్‌కు బిగ్ షాక్
### రోహిత్ శర్మ సంచలన నిర్ణయం!

ఐపీఎల్ 2024 సీజన్ ప్రారంభానికి ముందు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. టీ20 ప్రపంచకప్ 2024 కోసం ఐపీఎల్ 2024 సీజన్ ఫస్టాఫ్ మ్యాచ్లకు దూరంగా ఉండాలని రోహిత్ శర్మ భావిస్తున్నట్లు సమాచారం. మెగా టోర్నీకి మరింత ఫిట్గా ఉండేందుకే రోహిత్ ఈ బ్రేక్ తీసుకునేందుకు సిద్దమయ్యాడని అతని సన్నిహిత వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం రోహిత్ శర్మ వెన్ను నొప్పితో ఇబ్బందిపడుతున్నాడు. ఇంగ్లండ్తో ఐదో టెస్ట్ సందర్భంగా అతను మూడో రోజు ఆటలో ఫీల్డింగ్ కూడా చేయలేదు. రోహిత్ వెన్నునొప్పికి సంబంధించి బీసీసీఐ అధికారిక ప్రకటన కూడా చేసింది. వెన్ను నొప్పితో మూడో రోజు ఆటలో రోహిత్ శర్మ బరిలోకి దిగలేదని పేర్కొంది. అయితే అతని గాయం తీవ్రత గురించి మాత్రం వెల్లడించలేదు. ఐపీఎల్ 2024 సీజన్ ప్రారంభమవ్వడానికి ఇంకా రెండు వారాల సమయం ఉన్నా.. ఫస్టాఫ్ మ్యాచ్లకు దూరంగా ఉండాలని రోహిత్ డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. పూర్తి ఫిట్నెస్ సాధించిన తర్వాతనే బరిలోకి దిగాలని అతను నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ విషయమై ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీకి సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అతను ఆ జట్టులో సాధారణ ఆటగాడే కావడంతో రిస్క్ తీసుకోవడం ఎందుకని భావిస్తున్నట్లు సమాచారం.

# అందులో నా ప్రమేయం లేదు




దేశవాళీ ప్రతిష్టాత్మక క్రికెట్ టోర్నీ రంజీ ట్రోఫీకి దూరంగా ఉన్న శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్లపై బీసీసీఐ క్రమశిక్షణ చర్యలు తీసుకుంది. వార్షిక కాంట్రాక్ట్ చోటివ్వకుండా వేటు వేసింది. టీమిండియా హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ సూచనలతోనే బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకుందని అప్పట్లో జోరుగా ప్రచారం జరిగింది. తాజాగా ఇదే విషయాన్ని రాహుల్ ద్రవిడ్ ముందు ప్రస్తావించగా... తనకేం తెలియదని సమాధాన మిచ్చాడు. భారత ఆటగాళ్ల కాంట్రాక్ట విషయంలో తన ప్రమేయం లేదని స్పష్టం చేశాడు. అసలు ఏ ప్రాతిపాదికన కాంట్రాక్టు ఇస్తారో కూడా తనకు తెలియదని చెప్పాడు. ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్లు మళ్లీ భారత జట్టులోకి తిరిగొస్తారని ఆశాభావం వ్యక్తం చేశాడు. 'భారత ఆటగాళ్ల వార్షిక కాంట్రాక్టను నేను డిసైడ్ చేయలేదు. అసలు ఏ ప్రాతిపాదికన కాంట్రాక్టు ఇస్తారో కూడా నాకు తెలియదు. శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్లు సూపర్ ఫిట్నెస్తో అద్భుతమైన ప్రదర్శన కనబర్చి జట్టులోకి ఎంపిక చేసేలా వుంజుకుంటారని ఆశిస్తున్నా. కాంట్రాక్ట్లో లేని ఆటగాళ్లు కూడా టీమిండియా రేసులో ఉంటారు.'అని రాహుల్ ద్రవిడ్ స్పష్టం చేశాడు. టెస్ట్ క్రికెట్ ఆడేందుకు బీసీసీఐ అందిస్తున్న ఇన్సెంటీవ్.. నగదు ప్రోత్సాహకం కాదని, ఓ గుర్తింపు అని రాహుల్ ద్రవిడ్ స్పష్టం చేశాడు. 100 టెస్ట్ల ఘనతను సెలెబ్రేట్ చేసినట్లు 100 టీ20ల రికార్డును జరుపుకోమని గుర్తు చేశాడు. 'టెస్ట్ క్రికెట్ ఆడేందుకు డబ్బు ప్రోత్సాహకం కాదని నేను భావిస్తున్నా. ఇది కఠినమైన ఫార్మాట్లో దక్కే గుర్తింపు మాత్రమే. 100 టెస్ట్ల రికార్డు మాదిరి 100 టీ20ల ఘనతను జరుపుకోం కదా..? బీసీసీఐ అందించేది ప్రోత్సాహకం కాదు. క్యాష్ రివార్డ్.'అని ద్రవిడ్ స్పష్టం చేశాడు.

# రోటి కపడా రొమాన్స్
## ఎమోషనల్ డోస్

హుషారు, సినిమా చూపిస్త మావ, మేం వయసుకు వచ్చాం, ప్రేమ ఇష్క్ కాదల్, పాగల్ వంటి యూత్ ఫుల్ చిత్రాలను నిర్మించిన ప్రముఖ నిర్మాత, లక్కీ మీడియా అధినేత బెక్కెం



వేణుగోపాల్.. సృజన్ కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించిన చిత్రం రోటి కపడా రొమాన్స్. హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి విక్రమ్ రెడ్డి దర్శకుడు. ఏప్రిల్ 12న చిత్రాన్ని విడుదల చేస్తున్నాం. ఈచిత్రానికి సంబంధించి ఇటీవల విడుదల చేసిన ప్రతి ప్రచార చిత్రానికి మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్రం ఎమోషనల్ డోస్ ప్రీట్రైలర్ను యంగ్ టాలెంటెడ్ హీరో శ్రీవిష్ణు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు ఈ బ్యానర్ ఎంతో లక్కీగా ఫీలవుతాను. ఈ సంస్థతో నాకున్న అనుబంధం గొప్పది. ఈటీమ్ను చూస్తుంటే నేను ఈ బ్యానర్లో చేసిన సినిమా రోజులు గుర్తుకు వస్తున్నాయి. ఈ చిత్రం టీజర్, ఈ ఎమోషనల్ టీజర్, పాట చూస్తుంటే యూత్కు బాగా కనెక్ట్ అయ్యే సినిమాలా అనిపిస్తుంది. ఈ సినిమా ఈ వేసవికి పెద్ద హిట్ అవుతుందని అనిపిస్తుంది. అందరూ ఏప్రిల్ 12న ఈ సినిమా ను చూసి ఈ సినిమాను ఆదరించాలి కోరుకుంటున్నాను. మళ్లీ సక్సెస్మీట్లో కలుద్దాం అన్నారు. నిర్మాత బెక్కెం వేణుగోపాల్ మాట్లాడుతూ అందరం కష్టపడి ఈ ధైర్యంగా ఈ సినిమా చేశాం. కంటెంట్ను నమ్మి చేసిన సినిమా ఇది. అన్నారు. మరో నిర్మాత సృజన్ కుమార్ బొజ్జం మాట్లాడుతూ కథను నమ్మి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా చేసిన సినిమా ఇది. అందరూ ఎంజాయ్ చేసే కంప్లీట్ ఎమోషనల్ విత్ ఫన్ రైడ్ సినిమా ఇది అన్నారు.

## మాస్ ఎంటర్టైనర్గా తెరకెక్కిన
# వెయ్ దరువెయ్




సాయిరామ్ శంకర్, యషా శివకుమార్, హెబ్బా పటేల్ హీరో హీరోయిన్లుగా లక్ష్మీనారాయణ పోతూరు సమర్పణలో సాయి తేజ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్పై నవీన్ రెడ్డి దర్శకత్వంలో దేవరాజ్ పోతూరు నిర్మించిన చిత్రం వెయ్ దరువెయ్. మార్చి 15న సినిమాను గ్రాండ్గా రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత దేవరాజ్ పోతూరు మీడియాతో మాట్లాడుతూ సినీ సంగతులను వివరించారు. మా సాయితేజ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్లో మేం చేసిన రెండో సినిమాయే వెయ్ దరువెయ్. నవీన్ రెడ్డిగారు చెప్పిన కథ వినగానే బాగా నచ్చింది. ఆ సమయంలో రెండు విషయాలపై క్లారిటీగా ఉండాలనుకున్నాను. అందులో మొదటిది 35 రోజుల్లో సినిమాను పూర్తి చేయాలనేది. రెండో విషయం.. అందరూ ఆన్ టైమ్ సెట్స్లో ఉండేలా ముందుగానే మాట్లాడుకోవాలని అనుకున్నాను. అనుకున్నట్లే ముందుగానే నటీనటులందరితోనూ మాట్లాడుకున్నాను. ఓ పద్ధతి ప్రకారం సినిమాను పూర్తి చేసుకుంటూ వచ్చాం. దీంతో సినిమాను 35 రోజుల్లోనే కంప్లీట్ చేసేశాం. దీని వల్ల ప్రొడక్షన్ ఖర్చు తగ్గింది. ఇలా ప్లానింగ్ చేసుకోవటం వల్ల సినిమాను అనుకున్న బడ్జెట్లో పదిశాతం అటు ఇటుగానే పూర్తి చేశాం. నవీన్ రెడ్డిగారు కథ చెప్పినప్పుడు అందులో కామెడీ, సెంటిమెంట్ బాగా నచ్చింది. మూవీలో 80 శాతం కామెడీ ఉంటుంది. దీంతో పాటు తండ్రి, సోదరి భావోద్వేగం కూడా మిక్స్ అయ్యి రన్ అవుతుంటుంది. హీరోగా అనుకున్నప్పుడు సాయిరామ్ శంకర్గారినే ఫిక్స్ అయ్యాం. ఆయన కూడా చాలా హార్డ్ వర్క్ చేశారు. సాయిరామ్గారు మాతో పాటు ట్రావెల్ అయ్యారు. వెయ్ దరువెయ్ అనేది మాస్ కామెడీ చిత్రం. మంచి ఎమోషన్స్ కూడా ఉంటాయి. మన సమాజంలో జరిగే అంశాలను తీసుకుని దాన్ని కమర్షియల్ యాంగిల్లో తీర్చిదిద్దాం. నిజ ఘటనలే ఆధారంగా తెరకెక్కించాం. కామారెడ్డిలో సినిమా స్టార్ట్ అవుతుంది. అక్కడి నుంచి హీరో హైదరాబాద్ వస్తాడు. అక్కడ కథ ఎలా ఉంటుందనేదే సినిమా. ఇప్పుడు కూడా మన తెలుగు రాష్ట్రాల్లో జరిగే కథాంశంతో సినిమా ఉంటుంది.

# చౌర్య పాఠం నుంచి పాట



ధమాకాతో మ్యాసీవ్ బ్లాక్బస్టర్ను అందించిన దర్శకుడు త్రినాధ రావు నక్కిన అప్ కమింగ్ క్రైమ్ కామెడీ డ్రామా 'చౌర్య పాఠం' తో నిర్మాతగా మారారు. నక్కిన నెరేటివ్స్ బ్యానర్పై నిఖిల్ గొల్లమారి దర్శకత్వంలో ఇంద్ర రామ్ హీరోగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎన్.వి.ఎస్.ఎస్. సురేష్ సహ నిర్మాత. ఇప్పటికే విడుదలైన సినిమా ఫస్ట్లుక్, టీజర్ కి అద్భుతమైన స్పందన వచ్చింది. తాజాగా చౌర్య పాఠం' ఫస్ట్ సింగిల్ తెలిసి తెలిసి పాటని విడుదల చేసి మ్యూజికల్ జర్నీని ప్రారంభించారు మేకర్స్. దేవ్ జాంద్ ఈ పాటని సోల్ ఫుల్ మెలోడీగా కంపోజ్ చేశారు. కళ్యాణచక్రవర్తి త్రిపురనేని మనసుని హత్తుకునే లిరిక్స్ అందించగా, శ్వేతా మోహన్, హరిచరణ్ తమ అద్భుతమైన వోకల్స్తో ఆకట్టుకున్నారు. ఈ పాటలో ఇంద్ర రామ్, పాయల్ రాధాకృష్ణ కెమిస్ట్రీ మెస్మరైజింగ్ గా వుంది. విజువల్స్ చాలా ప్లజెంట్ గా వున్నాయి. మళ్ళీ మళ్ళీ వినాలించేలా వున్న ఈ పాట ఇన్స్టంట్ చార్ట్ బస్టర్ గా నిలిచింది. స్టార్ సినిమాటోగ్రాఫర్ కార్తీక్ ఘట్టమనేని ఈ చిత్రానికి ఆసక్తికరమైన కథను అందించడంతో పాటు డీవోపీగా పని చేస్తున్నారు.

# రవికుల రఘురామ సాంగ్

పాజిటివ్ వైబ్ ప్రొడక్షన్ బ్యానర్ తెరకెక్కుతున్న లవ్ అండ్ రొమాంటిక్ ఎంటర్టైనర్ చిత్రం 'రవికుల రఘురామ'. సినిమా నిర్మాణం పట్ల ఎంతో నిబద్ధత ఉన్న శ్రీధర్ వర్మ సాగి నిర్మాణంలో..



ట్యాలెంటెడ్ డైరెక్టర్ చంద్రశేఖర్ కానూరి దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. యువ హీరో గౌతమ్ సాగి, అందాల భామ దీప్సిక జంటగా నటిస్తున్నారు. మంచి వినోదాన్ని అందించే చిత్రం కావాలని నిర్మాత, దర్శకుడు ఎంతో కష్టపడుతున్నారు. డైరెక్టర్ చంద్రశేఖర్ తన సృజనాత్మకత మొత్తం జోడించి ఈ కథకి ప్రాణం పోస్తున్నారు. అలాగే హీరో హీరోయిన్లు కూడా మంచి పెర్ఫామెన్స్ అందిస్తున్నారు. వీరందరితో పాటు ఈ చిత్రానికి సంగీత దర్శకుడిగా పనిచేస్తున్న సుకుమార్ పమ్మి అద్భుతమైన పాటలు అందిస్తున్నారు. తన సంగీతాన్ని ఈ చిత్రానికి ఒక సోల్ గా మార్చేస్తున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి 'చందమామే' అనే బ్యూటిఫుల్ మెలోడీ సాంగ్ ప్రాణాలేరిలీజ్ అయింది. ఈ లిరికల్ వీడియో సాంగ్ ను డైరెక్టర్ రాధాకృష్ణ విడుదల చేశారు. డైరెక్టర్ రాధాకృష్ణ ఈ సందర్భంగా చిత్ర యూనిట్ ని అభినందించారు. ప్రాణాలే సాంగ్ వింటుంటే చాలా ప్రామిసింగ్ గా అనిపిస్తోంది.

# భీమాని గొప్పగా ఆదరించిన ప్రేక్షకులందరికీ ధన్యవాదాలు



మాచో హీరో గోపీచంద్ యూనిక్ యాక్షన్ ఎంటర్టైనర్ 'భీమా'. ఎ హర్ష దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని శ్రీ సత్య సాయి ఆర్ట్స్ పతాకంపై కె కె రాధా మోహన్ లావిష్గా నిర్మించారు. ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్స్గా నటించారు. మహా శివరాత్రి సందర్భంగా మార్చి 8న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ గా విడుదలైన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి ఘన విజయాన్ని సాధించింది. ఈ నేపధ్యంలో చిత్ర యూనిట్ గ్రాండ్ ప్రెస్ మీట్ ని నిర్వహించింది. హీరో గోపీచంద్ మాట్లాడుతూ.. భీమా చిత్రాన్ని గొప్పగా ఆదరించి ఇంత మంచి విజయాన్ని ఇచ్చిన ప్రేక్షకులందరికీ ధన్యవాదాలు. ఇంత మంచి కథని నా దగ్గరకి తీసుకొచ్చి, సినిమాని అద్భుతంగా తీసి, ప్రేక్షకుల చేత ప్రశంశలు అందుకునేలా చేసిన దర్శకుడు హర్షకి ధన్యవాదాలు. సినిమాకి కావాల్సినదంత సమ కూర్చి ఎక్కడా రాజీపడకుండా సినిమా నిర్మించి ఇంత మంచి అవుట్ వుట్ తెచ్చిన నిర్మాతలు రాధమోహన్, శ్రీధర్గారికి ధన్యవాదాలు. నరేష్గారితో సినిమా చేసి చాలా కాలమైయింది. ఇందులో సెకండ్ హాఫ్లో ఆయన పాత్రకు అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. స్వామీ వండర్ ఫుల్ విజువల్స్ ఇచ్చారు. థియేటర్స్లో అదిరిపోయాయి. అజ్జు చాలా మంచి డైలాగ్స్ రాశారు. డైలాగ్స్కి థియేటర్స్ లో క్లాప్స్ పడుతున్నాయి. ఫైట్స్ ఎక్స్ ట్రార్డినరీగా వున్నాయి. ఇంటర్వెల్, ప్రీ క్లైమాక్స్, క్లైమాక్స్ లో ఎమోషన్ ని అద్భుతంగా ఎలివేట్ చేస్తూ ఫైట్స్ డిజైన్ చేశారు రామ్ లక్ష్మణ్ మాస్టర్స్. చివరి అరగంట థియేటర్స్ లో క్లాప్స్, విజిల్స్ పడుతూనే వున్నాయి. ఆర్ట్ డైరెక్టర్ అద్భుతంగా చేశారు. రవి బస్రూర్ ఎక్స్ ట్రార్డినరీగా మ్యూజిక్ చేశారు. తన మ్యూజిక్ ఈ సినిమాకి ఒక బ్యాక్ బోన్. ఈ సినిమాకి సపోర్ట్ చేసిన అందరికీ ధన్యవాదాలు. ఇంకా సినిమా చూడనివారు తప్పకుండా థియేటర్కి వెళ్లి సినిమా చూడండి.

# 12వ ఆల్ ఇండియా ఓపెన్ బ్రిడ్జ్ టోర్నమెంట్

ఎఫ్ ఎన్ సి సి నిర్వహించు 12 ఆల్ ఇండియా ఓపెన్ బ్రిడ్జ్ టోర్నమెంట్ ఓపెనింగ్ నేడు హీరో నిఖిల్ చేతుల




మీదుగా ఘనంగా జరిగింది. సౌత్ ఇండియా లోనే ఇది బిగ్గెస్ట్ టోర్నమెంట్. ఈ టోర్నమెంట్లో పాల్గొనేందుకు 69 టీములు సిద్ధంగా ఉన్నాయి. అదేవిధంగా చైనాలో జరిగిన టోర్నమెంట్స్ లో సిల్వర్ మెడల్స్ గెలిచిన పలువురిని ఎఫ్ ఎన్ సి సి ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హీరో నిఖిల్ గారు, ఎఫ్ ఎన్ సి సి వైస్ ప్రెసిడెంట్ శ్రీ తుమ్మల రంగారావు, సెక్రటరీ శ్రీ ముళ్ళపూడి మోహన్, జాయింట్ సెక్రెటరీ శ్రీ వి ఎస్ ఎస్ పెద్దిరాజు , శ్రీ ఏడిద సతీష్ (రాజా), ఫార్మర్ క్రికెటర్ మరియు ముంబై మాస్టర్స్, ఇండియన్ బ్యాడ్మింటన్ లీగ్ ఫ్రాంచెస్ కో ఓనర్ శ్రీ చాముండేశ్వరనాథ్ పాల్గొన్నారు. ఎఫ్ ఎన్ సి సి వైస్ ప్రెసిడెంట్ రంగారావు మాట్లాడుతూ : ఈ టోర్నమెంట్లో పాల్గొనే టీమ్స్ అందరికీ ఆల్ ద బెస్ట్. మన ముఖ్యఅతిథి హీరో నిఖిల్ గారిని టోర్నమెంట్ ఓపెన్ అనౌన్స్ చేయవలసిందిగా కోరుకుంటున్నాను అన్నారు. హీరో నిఖిల్ గారు మాటాడుతూ : ముందుగా నన్ను ఈవెంట్ కి పిలిచినందుకు శ్రీ ముళ్లపూడి మోహన్కి కతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. నేను ఒక యాక్టర్ని కానీ ఇలా ఈవెంట్కి వచ్చి స్పోర్ట్స్ మెన్ని కలవడం చాలా ఆనందంగా ఉంది. మాలాంటి యాక్టర్స్ని ఇలాంటి ఫంక్షన్స్ కి పిలిచి స్పోర్ట్స్ మెన్స్ తో కలిపి మాకు కూడా ఒక మైండ్ రిఫ్రెషింగ్ ఈవెంట్ లాగా చేయడం చాలా ఆనందంగా ఉంది. స్పోర్ట్స్ టోర్నమెంట్ లో ఇంటర్నేషనల్ వరకు వెళ్లి ఇండియా కోసం గోల్డ్ సిల్వర్ మెడల్స్ గెలిచిన ఆటగాళ్లని కలవడం వాళ్ళని సత్కరించడం ఆనందం గా ఉంది. ఇప్పుడు ఈ బ్రిడ్జి టోర్నమెంట్ ద్వారా ఆడుతున్న టీమ్స్ అందరికీ ఆల్ ద బెస్ట్.

# దేవ్ గిల్ ప్రొడక్షన్స్లో విక్రమార్క

బ్లాక్బస్టర్ 'మగధీర'తో సహా పలు దక్షిణ భారత చిత్రాలలో విభిన్న పాత్రలు, ఆకర్షణీయమైన నటనతో దేవ్ గిల్ అందరినీ ఆకట్టుకున్నారు. ప్రస్తుతం ఆయన నేతత్వంలో దేవ్ గిల్ ప్రొడక్షన్స్ నుంచి మొదటి ప్రాజెక్ట్ రాబోతోంది. ఈ ప్రాజెక్టు సంబంధించిన టైటిల్, ఫస్ట్లుక్ను విడుదల చేశారు. 'అహో! విక్రమార్క' అంటూ రాబోతోన్న ఈ మూవీ ఫస్ట్ లుక్ ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటోంది.'అహో! విక్రమార్క' టైటిల్, ఫస్ట్ లుక్ లాంచ్ ఈవెంట్ 2024 మార్చి 8న పుణెలోని పింప్రి చించావాడ్లోని డాంగే రోడ్లో ఎంతో ఘనంగా జరిగింది. భారీ తారాగణంతో రానున్న 'అహో! విక్రమార్క' దేశవ్యాప్తంగా ప్రేక్ష కులను ఆకట్టుకుంటుంది.నటుడిగా మారిన నిర్మాత, మగధీర ఫేమ్ దేవ్ గిల్ ఈ ప్రాజెక్ట్ గురించి చెబుతూ.. అహో! విక్రమార్కతో, మహారాష్ట్ర పోలీసుల ధైర్యాన్ని మరియు అంకితభావాన్ని ఆకర్షణీయంగా, ప్రభావం తంగా ప్రదర్శించడమే లక్ష్యంగా పెట్టుకున్నాము అని పేర్కొన్నారు. దర్శకుడు పేట త్రికోటి ఈ చిత్రం గురించి చెబుతూ..' అహో! విక్రమార్క' ద్వారా, భాష, సంస్కతులను, వీరత్వం, త్యాగం సారాంశాన్ని చిత్రీకరించడానికి మేము ప్రయత్ని స్తున్నాము అని అన్నారు.



# ఘనంగా ప్రారంభమైన విశాలాక్షి



కేతిక హన్మయశ్రీ సమర్పణలో యు.కె. ప్రొడక్షన్స్ పతాకంపై విజయ్ శంకర్, మహేష్ యడ్లపల్లి, ఆయూషి పటేల్, అనుశ్రీ లీడ్ రోల్స్లో పవన్ శంకర్ దర్శకత్వంలో పల్లవు ఉదయ్ కుమార్ నిర్మిస్తు చిత్రం విశాలాక్షి. హైదరాబాద్లోని ప్రసాద్ ల్యాబ్లో సినీ ప్రముఖుల చేతుల మీదుగా ఈ చిత్రం ప్రారంభ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన దర్శకుల సంఘం అధ్యక్షులు వీరశంకర్ ఫస్ట్ షాట్కు దర్శకత్వం వహించగా, ప్రముఖ నిర్మాత రాజ్ కందుకూరి క్లాప్ ఇచ్చారు. దర్శక, నిర్మాత ప్రతాని రామకృష్ణగౌడ్ కెమెరా స్విచ్ఛాన్ చేశారు. అనంతరం ఈ చిత్రానికి సంబంధించిన కాన్సెప్ట్ పోస్టర్ను వీరశంకర్, రాజ్కందుకూరి, ప్రతాని రామకృష్ణగౌడ్లు సంయుక్తంగా లాంచ్ చేశారు.

అనంతరం నిర్మాత పల్లవు ఉదయ్ కుమార్ మాట్లాడుతూ...నా మిత్రుడు, దర్శకుడు పవన్ శంకర్ చెప్పిన లైన్ బాగా నచ్చడంతో దాన్ని ఇద్దరం కలిసి డెవలప్ చేశాము. ఇది మా బ్యానర్లో ప్రొడక్షన్ నెం.1. భవిష్యత్తులో కూడా మంచి సినిమాలు నిర్మించాలనే కోరిక ఉంది. ఈ చిత్రంలో నటిస్తున్న హీరోలు, హీరోయిన్లు ఇప్పటికే కొన్ని ప్రాజెక్టతో బిజీగా ఉన్నారు. వారందరికీ నా కృతజ్ఞతలు. ఈ కథ ఇన్వెస్టిగేషన్, స్టింగ్ ఆపరేషన్, ఎమోషనల్ వంటి అన్ని అంశాలతో కూడుకున్నది. యూత్, ఫ్యామిలీ ఆడియెన్స్ను దృష్టిలో పెట్టుకుని కథను మలిచాము. టైటిల్ లోగో చాలా అద్భుతంగా ఇచ్చిన మనోజ్ గారికి థ్యాంక్స్ అన్నారు.

# మా అమ్మ ఎప్పటికీ నాతోనే వుండాలి


సమాజం పట్ల బాధ్యత, దేశం పట్ల ప్రేమ, మహిళల పట్ల గౌరవం వున్న కథానాయకుల్లో జాబితాలో ముందు వరుసలో వుంటారు హీరో సాయి దుర్గ తేజ్. ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించారు. తన సంపాదనలో కొంత ఛారిటీ కూడా చేస్తుంటారు. విజయవాడలోని వృద్ధాశ్రమం తో పాటు తెలంగాణలోని ఓ ఊళ్లో 100 మందికి పైగా ఉన్న స్కూల్ లోని పిల్లల బాధ్యత కూడా తీసుకున్నారు. ఈ సామాజిక కోణంలోనే ఆలోచించి మహిళల పట్ల తనకున్న



అమితమైన గౌరవం, సైనికుల పట్ల వున్న ప్రేమతో ఆయన ప్రధాన పాత్రలో నటించిన మ్యూజికల్ షాట్ ఫీచర్ సత్య. కలర్స్ స్వాతి ఆయనకు భార్యగా నటించిన ఈ మ్యూజికల్ షాట్ ఫీచర్ను దిల్ రాజు ప్రొడక్షన్స్ పతాకంతో కలిసి సాయి దుర్గతేజ్ సొంత సంస్థ విజయ దుర్గ ప్రొడక్షన్స్ సంస్థ ఈ షాట్ ఫీచర్ను నిర్మించింది. హర్షిత్ రెడ్డి, హన్షిత నిర్మాతలు. కాగా శుక్రవారం మహిళా దినోత్సం సందర్భంగా ఈ చిత్రం ప్రత్యేక షోను మీడియాకు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో చిత్రం గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రముఖ నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ గత సంవత్సరం ఈ సంస్థలో బలగం నిర్మించాం. మళ్లీ సత్య లాంటి ఓ మంచి షాట్ ఫీచర్ను నిర్మించాం. ఈ సొసైటీకి తన వంతుగా ఏమైనా చేయాలని నిత్యం తపన పడతాడు సాయిధరమ్ తేజ్. ఆయనతో పాటు ఈ సినిమా టీమ్ అంతా సమాజానికి తమ వంతు ఏమైనా చేయాలని చేసిన సినిమా ఇది. తప్పకుండా మా అందరి ప్రయత్నం మంచి ఫలి తాన్ని ఇస్తుందని నమ్ముతున్నాను అన్నారు. హీరో సాయిదుర్గతేజ్ మాట్లాడుతూ నా జీవితంలో ముగ్గురు గొప్ప మహిళలు వున్నారు. మా అమ్మమ్మ అంజనా దేవి గారు, మా అమ్మ విజయ దుర్గ , మా పిన్ని మాధవి. వీరే నా బిగ్గెస్ట్ హ్యాపీనెస్. ఇక ఈ సినిమా నా స్నేహితులు నవీన్, హర్షిత్ చేస్తున్నారని తెలియగానే, ఇంత గొప్ప సినిమాలో నేను భాగమవుతానని అడిగి జాయిన్ అయ్యాను. ఈ సినిమా ద్వారా నవీన్ నాలో కొత్త యాంగిల్ను తీసుకొచ్చాడు. ఇప్పటి వరకు దాదావు 25 ఫిలిం ఫెస్టివల్స్లో ఈ చిత్రం ప్రదర్శింపబడింది. చాలా అవార్డులు కూడా వచ్చాయి అన్నారు.

# 28న ది గోట్ లైఫ్

ఇటీవల కాలంలో సినీ ప్రియుల దృష్టిని బాగా ఆకర్షించిన సినిమా మలయాళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన ది గోట్ లైఫ్ (ఆడు జీవితం). ఈ సినిమా ఈ నెల 28న పాన్ ఇండియా స్థాయిలో మలయాళంతో పాటు హిందీ, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ది గోట్ లైఫ్ సినిమాను బెన్యామిన్ రాసిన గోట్ డేస్ నవల ఆధారంగా అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ బ్లెస్సీ రూపొందించారు. విజువల్ రొమాన్స్ బ్యానర్ ఈ సినిమాను మలయాళ చిత్ర పరిశ్రమలో ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ గా భారీ బడ్జెట్ తో నిర్మించింది. ఇవాళ ది గోట్ లైఫ్ సినిమా ట్రైలర్ విడుదల చేశారు. అసాధారణ మేకింగ్తో ది గోట్ లైఫ్ (ఆడు జీవితం) సినిమా ట్రైలర్ ఆకట్టుకుంటోంది. ది గోట్ లైఫ్ ప్రపంచంలోకి ప్రేక్షకుల్ని తీసుకెళ్లేలా ట్రైలర్ కట్ చేశారు. పృథ్వీరాజ్ సుకుమారన్ వివిధ గెటప్స్లో కనిపించిన తీరు, అద్భుతమైన విజువల్ క్యాప్చర్, విశాలమైన ఎడారి లొకేషన్స్, హీరో క్యారెక్టర్ అయిన నజీబ్ జీవితంలోని భావోద్వేగాలను హార్ట్ టచింగ్గా ట్రైలర్లో చూపించారు.



# బేబమ్మ షో స్టార్ట్



ఇండస్ట్రీలో హీరోయిన్స్ కమర్షియల్ గా సక్సెస్ అవ్వాలి, స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు దక్కించుకోవాలి అంటే కచ్చితంగా అందాల ఆరబోత చేయాల్సి ఉంటుంది. అలా అందాల ఆరబోత ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ చేస్తేనే మంచి ఆఫర్లు వస్తాయి.

ఉప్పెన సినిమాతో తెలుగు సినిమా ఇండస్ట్రీకి హీరోయిన్గా పరిచయం అయిన ముద్దుగుమ్మ కృతి శెట్టి. ఈ అమ్మడు కెరీర్ ఆరంభం నుంచి కూడా కాస్త అందాల ప్రదర్శన కి దూరంగా ఉంటూ వస్తోంది. ఆమెను ఒక పద్దతైన అమ్మాయిగా ప్రేక్షకులు చూశారు.. తాను కూడా అలాగే ఉండాలి అనుకుంది. వచ్చిన ఆఫర్లు నిరాశ పరచడంతో బేబమ్మ అలియాస్ కృతి శెట్టి రెగ్యులర్ కమర్షియల్ హీరోయిన్గా అందాల ప్రదర్శన చేయాలని నిర్ణయానికి వచ్చి నట్లు ఉంది. అందుకే ఈ మధ్య కాలంలో సోషల్ మీడి యాలో స్కిన్ షో ఫోటోలు షేర్ చేస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఓ రేంజ్ లో అందాల ప్రదర్శణ చేస్తున్న ఈ అమ్మడు ముందు ముందు మరింతగా స్కిన్ షో చేసేందుకు సిద్ధం అన్నట్లుగా సిగ్నల్ ఇస్తుంది. తాజాగా షేర్ చేసిన ఈ ఫోటోలు కృతి అందాల షో స్టార్ట్ అన్నట్లుగా హింట్ ఇస్తున్నాయి అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044